అపూర్వ యోగా సంగమం
యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 10+4 వెల: 6.50

అపూర్వ యోగా సంగమం
యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం


## అపూర్వ యోగా సంగమం



11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న
యోగా సమ్మేళనంలో పాల్గొనేందుకు విశాఖపట్నం విచ్చేస్తున్న...

గౌII భారత ప్రధాని
## శ్రీ నరేంద్ర మోదీ గారికి
స్వాగతం.. సుస్వాగతం...

మీకు దగ్గరలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025
కార్యక్రమంలో పాల్గొనండి

**ముఖ్య వేదిక**
RK బీచ్,
విశాఖపట్నం

యోగాంధ్ర

**తేదీ & సమయం**
21 జూన్, 2025
ఉదయం 5:30 గంటల నుండి

**యోగా డే కార్యక్రమాలు**

- ప్రధానితో పాటు విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగాసనాలు
- 50 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు
- రాష్ట్రవ్యాప్తంగా 1 లక్షకు పైగా ప్రాంతాల్లో 2 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారు
- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు మన ప్రభుత్వ లక్ష్యం

యోగా ఆచరణ.. ప్రశాంత జీవనానికి సూచన

యోగాతో జీవన విధానం - ఆరోగ్యకర ఆనందానికి సాధనం



ఇండోనేసియాలోని తబనాన్‌లోగల ఓ ఆలయంలో గురువారం స్థానికులు యోగా సాధన చేస్తున్న దృశ్యం

## ఎపి పిజిఎల్‌సెట్ 2025
# ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో న్యాయ విద్య కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించిన ఎపి లాసెట్-2025, ఎపి పిజిఎల్‌సెట్-2025 ఫలితాలు విడుదల అయ్యాయి. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ఫలితాలను అనే అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ ఎక్స్ పోస్టులో వివరాలను వెల్లడించారు. లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, ఎపి లాసెట్ ఫలితాలు2025 పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు.



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర క్రీడలమంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయిన మంత్రి లోకేష్

# జగన్ లక్ష్యం

>> రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు. ఇక్కడ సీఎంగా ఉంది. నక్సలైట్లను,సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి. జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు. ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఏం చెప్పాలనుకుంటున్నారు. ఎవర్ని నరుకుతారు..ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా, గంజాయి బ్యాచ్‌లోఉన్నవారిని పరామర్శకు వెళ్తారా. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించుకోకుండా వెళ్ళిపోయారు. ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్ళారు. జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా. సొంత బాబాయ్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు. తప్పులు చేసి అరెస్టైన మీ పార్టీ నేతలందరినీ అమాయకులంటూ జగన్ వెనకేసుకొస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా పరిధి దాటి వ్యవహరించడం లేదు. ప్రభుత్వం స్వేచ్ఛ ఇచ్చింది కాబట్టే రాష్ట్రంలో జగన్ స్వేచ్ఛగా తిరగగల్గుతున్నారు. తన పర్యటనల ద్వారా రాష్ట్రంలో అరాచకాన్ని విధ్వంసాన్ని సృష్టించడమే లక్ష్యంగా జగన్ పర్యటనలు సాగుతున్నాయి. జగన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. రాష్ట్రంలో అరాచకాన్ని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్గించేలా జగన్ ప్రయత్నిస్తున్నారు. లిక్కర్ కేసులో ఎన్నివేలకోట్లు దోపిడి జరిగిందో బయటకు వస్తే రాష్ట్రం నివ్వెరపోతుంది అన్నారు.

# ఇక భీకర సమరమే!

>> బ్రిగేడియర్ జనరల్ ఎఫీ డెఫ్రిన్ మాట్లాడుతూ ఇరాన్ సుమారు 450 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని, ఇజ్రాయెల్‌పై 1000కిపైగా డ్రోన్లుప్రయోగించిందని ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్‌కూడా తాము ఇరాన్‌లోని మూడొంతుల క్షిపణి లాంచర్లను ధ్వంసంచేసామని చెపుతోంది. ఆసుపత్రిపై దాడులుచేసి యుద్ధ నేరాలకు పాల్పడుతోందని, యుద్ధ నియమాలను ఉల్లంఘిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. అయితే ఇరాన్ ఐఆర్జీసీ మాత్రం తాము ఆసుపత్రిపై దాడులుచేయలేదని, ఆసుపత్రి సమీపంలో ఉన్న ఇజ్రాయెల్ గూఢచర్య కమాండ్ సెంటర్‌ను ధ్వంసంచేసామని వివరణ ఇచ్చింది. అలాగే ఇరాన్‌లోని ముషెహర్ అణు ఇంధన ప్లాంట్‌పై దాడిచేయడాన్ని రష్యా తీవ్రంగా పరిగణిస్తూ హెచ్చరికలుచేసింది. ఈ దాడి చెర్నోబిల్ అణుకేంద్రంపై దాడి తరహాలో ఉందని అక్కడ మా రష్యా సిబ్బంది అధికారులే పనిచేస్తున్నారని గుర్తుచేసింది. రష్యా విదేశాంగ ప్రతినిది మారియా జఖరోవా మాట్లాడుతూ బుషెహర్ అణు ఇంధన ప్లాంట్‌లో రష్యా స్పెషలిస్టుల రక్షణ మాబాధ్యత అని పేర్కొంది. ఈలోపు యూరోప్ దేశాలమద్ధతు కూడగట్టేందుకు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి జెనీవాలో భేటీ అవుతున్నారు. అరాక్ న్యూక్లియర్‌కేంద్రాన్ని కూడా ధ్వంసంచేసామని ఇజ్రాయెల్ తాజాగాప్రకటించుకుంది. మిలిటరీ ఇంటెలిజెన్స్ ప్రాంతాలకు చేరువగా ఉండవద్దని ఇరాన్ అటు తమ దేశ పౌరులతోపాటు ఇజ్రాయెల్ వాసులను కూడా హెచ్చరించింది.

దెబ్బతిన్న సరోకా మెడికల్ కేంద్రాన్ని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సందర్శించారు. ఇప్పటికే అమెరికా ఎంతో సాయం చేసిందని, ఇరాన్‌తో యుద్ధం మొదలయిన తర్వాత అమెరికా తనవంతుగా ముందుకువస్తోందని, గగనతలాన్ని పరిరక్షిస్తోందని అభినందించారు. అమెరికా ప్రత్యేకప్రతినిది స్టీవ్ విట్‌కాఫ్ ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చి లు అనేక పర్యాయాలు దౌత్యపరమైన చర్చలుజరిపినా ఫలితం కనిపించడంలేదు. సరికదా దాడులు మరింత తీవ్రం అయ్యాయి. ఇపుడు అమెరికా కూడా ఇజ్రాయెల్‌కు వత్తాసు పలుకుతూ ఇరాన్ మరింతగా ప్రత్యక్ష నరకం చవిచూస్తుందని హెచ్చరించారు. అలాగే ఇజ్రాయెల్ అయితే అయతొల్లాఖమైనీ అంతమే మా లక్ష్యం అంటూ త్వరవలోనే మాసైన్యం అపనిచేస్తుందని ప్రకటించుకుంది. 40 యుద్ధవిమానాలు, వంద బాంబులతో ఇజ్రాయెల్ ఏకకాలంలో ఇరాన్‌పై దాడులుచేసింది. కీలకమైన అణుస్థావరాలను కూడా లక్ష్యంగాచేసుకుని దాడులుచేసింది. అణుస్థావరాల్లో కీలకంగా ఉన్న అరాక్ హెవీ వాటర్ రియాక్టర్‌కూడా ఉంది. ఇజ్రాయెల్ మరో యుద్ధవిమానం నాతాంజ్ సమీపంలోని యురేనియం నిల్వలకేంద్రంపైగ ఆడిచేసినట్లుప్రకటించుకుంది. నాతాంజ్‌పై ఇదేమీ కొత్తగాచేసిన దాడి కానేకాదు. 2021 ఏప్రిల్‌లోకూడా ఇజ్రాయెల్ సైబర్ దాడులుచేసి ఇరాన్ యురేనియం మౌలికవనరులను లక్ష్యంగాచేసుకుంది. ఆపరేషన్ రైజింగ్ లయన్‌పేరిట నిర్వహిస్తున్న ఈ దాడరలు రెండుదేశాలమధ్య భీకర పోరుకు దారితీయడంతో ఇరాన్ వాసులే ఎక్కువగా దాడుల భయం ఉన్న ప్రాంతాలను వీడి వెళ్లిపోతున్నారు.

## జులై 1దాకా రిమాండ్

>> కేసు నమోదు చేశారని...ప్రభుత్వానికి పోలీసులకు ఈ విషయం తెలుసన్నారు. కోర్టులో చెవిరెడ్డి తన వాదనలను స్వయంగా వినిపించారు. బాలాజీ తన పిఎ కాదని,అతను ప్రభుత్వ ఉద్యోగని తెలిపారు. ఎన్నికల సమయంలో నామినేటెడ్ పోస్టులో ఉన్న వ్యక్తుల అధికారిక వాహనాలను ఎవరూ వినియోగించుకునే అవకాశం ఉండదని, ఈసీ స్వయంగా పర్యవేక్షిస్తుందన్నారు. తనకున్న ఎగుమతుల వ్యాపారం పనిమీద తరచూ కొలంబో వెళ్తుంటానని, మంగళవారం అలాగే వెళ్లబోగా బెంగుళూరు విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు ఆపారని, తనపై ఎల్‌ఓసి ఉన్నట్లు చెప్పారని అన్నారు. గన్‌మెన్ గిరిని ప్రలోభపెట్టి తమకు అనుకూలంగా పోలీసులు స్టేట్‌మెంట్ ఇప్పించుకున్నారని,మరో గన్‌మెన్ మదన్‌రెడ్డి.. అనుకూలంగా చెప్పనందున సిట్ అధికారులు దాడి చేశారని, దీంతో అతను చికిత్స పొందుతున్నాడని చెవిరెడ్డి వాదించారు. విజయవాడ ప్రభుత్వాసుపత్రికి వైద్యపరీక్షల కోసం తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి భాస్కరరెడ్డి పోలీసులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పోలీసు వ్యానులో ఆయనను బుధవారం సాయంత్రం నాలుగు గంటలు అసుపత్రి ప్రాంగణానికి తీసుకొచ్చారు. ఆ సమయంలో అస్పత్రి వద్ద ఉన్న వైకాపా శ్రేణులను చూసి...తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూఅరిచారు. 'తప్పుడుకేసులు ఎదుర్కోవడానికి సిద్దంగా ఉన్నాను. వాళ్ళు చెప్పిన చోట సంతకం పెట్టాలని ఒత్తిడిచేశారు. వాళ్ళు చెప్పినట్లు సంతకం చేయడానికి నేనున్నానా' అంటూ చెవిరెడ్డి హల్‌చల్ చేయడంతో పోలీసులు ఆయన్ను ఆస్పత్రి లోపలకు తీసుకెళ్లారు.

## పిఎస్సార్‌కు ఊరట

>> నేత కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై తప్పుడు కేసు నమోదు చేసి,అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసారంటూ జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసులు,ఐపీఎస్‌లు,ఇతర పోలీసు అధికారులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తనపై కేసును కొట్టేయాలని కోరుతూ పిఎస్సార్ దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. ఇదే కేసులో ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా,విశాల్ గున్నీ, ఎసిపి కె.హనుమంతరావు,సిఐ ఎం.సత్యన్నారాయణలపై తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ హైకోర్టు ఈ ఏడాది మేలో మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీకి సహకరించండి
## ఎపిని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు చేయూతనివ్వండి: కేంద్రమంత్రి మాండవీయను కోరిన మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్‌తో లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించడం, జాతీయ,అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడావిభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్పోర్ట్స్ హబ్ గా మార్చడానికి సహకారం అందించాలని కోరారు. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూనివర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్‌లో హాకీ, షూటింగ్‌లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేయాలని కోరారు. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఎపి ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదంతెలపాలన్నారు. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్ ను తిరుపతిలో నెలకొల్పాలన్నారు.ఎపిలో ఇఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ ఎపిని స్పోర్ట్స్‌హబ్‌గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు.

# టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

>> యేడాది జులైనెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఎపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) నడుమ 2024 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో 1). ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2). గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఎపి విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహా బోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌కు టిబిఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగా వర్సిటీకి కృషి

>> బీచ్ నుంచి భోగాపురం వరకు కార్యక్రమాలు ఉంటాయి. యోగా నిర్వహణకు యోగి 5 స్మార్ట్ మ్యాట్ యాప్ అందుబాటులోకి వచ్చింది. ఇది మ్యాట్ టీచర్‌కు అసిస్టెంట్‌గా, విద్యార్థికి గైడ్‌లా పనిచేస్తుంది. సిఎస్ఆర్ ద్వారా యోగాను జిల్లాల్లో ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటాము. భారత్‌లో యోగా వారసత్వంగా వచ్చింది. యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ నినాదంతో ఈ ఏడాది కార్యక్రమం చేపట్టాము. 2 గిన్నిస్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. పెద్ద సంఖ్యలో యోగాలో పాల్గొనడంలో రికార్డు. 3.50 లక్షల మందితో సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. రేపు 108 నిమిషాలపాటు సూర్య నమస్కారాల కార్యక్రమం ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల నుంచి 25000 మంది విద్యార్థులు వస్తారు. మొత్తం 22 వరల్డ్ బుక్ రికార్డుల కోసం కృషిచేస్తున్నాము. ఉ.6.30 నుంచి ఉ.8 వరకు కార్యక్రమం ఉంటుంది. ఉదయం 7 గం.కు యోగా ప్రారంభమవుతుంది. ఆర్కె బీచ్ నుంచి 3.75లక్షల మందికిపైగా యోగాలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం,ఇదే సందర్భంలో విశాఖలోనే కొన్ని ప్రత్యేక స్కెరుల్లో లక్షల సంఖ్యలో యోగా చేస్తారన్నారు. యోగా ఇకపై మన జీవన సరళిగా మారుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ యోగాసనాలు చేసేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒక యువకుడు ఆరోగ్యపరంగా ఉపయోడే ఒక విధానాన్ని వివరించారు. ఇక ఇదే కార్యక్రమంలో సిఎం మాట్లాడుతూ యోగ పరమైనది కాదన్నారు. ఇది భారతీయ సాంస్కృతిక జీవనమన్నారు,హిందువులు గతంలో శనివారం ఉపవాసం ఉండే వారు. క్రైస్తవులు ఉపవాసం చేసారు. ముస్లిములు ఉపవాసం చేసారు. వీటిని మతపరంగా భావించకూడదు. ఇవన్ని ఆరోగ్య సూత్రాలతో ముడిపడి ఉంటాయన్నారు. తాము బ్రహ్మోత్సవాల సమయంలో ఉపవాసం ఉండే వాళ్లమన్నారు. యోగా ఆరోగ్యానికి ఉపకరించే శారీరక వ్యాయమన్నారు.

# 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

>> వరం నుంచి సంవత్సరానికి వందరోజులు రోజుకు 3నుంచి నాలుగు టిఎంసిలు తీసుకొని రావొచ్చని దీనికి గాను పోలవరం కుడికాల్వకు మరో కాల్వకూడా సమాంతరంగా తవ్వి ఉపయోగించుకోవచ్చని వారు తెలిపారు. ఏలాంటి భూసేకరణ చేపట్టకుండా నాగార్జునసాగర్‌కు, శ్రీశైలంకు నీటిని ఎత్తిపోసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నాగర్జునసాగర్,శ్రీశైలంలో రివర్స్ టర్బన్స్ కూడా ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. 2019 నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో తెలంగాణ ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో గోదావరి జలాలు ఉభయరాష్ట్రాలు శ్రీశైలం వరకు తీసుకొచ్చి అన్ని బేసిన్‌లకు వాడుకొందామని అనేక సమావేశాలలో చర్చించారు. కృష్ణానదిలో తగ్గిపోతున్న వరదజలాలను పూడ్చుకోవడానికి నాలుగు సార్లు ఉభయరాష్ట్రాల ఇంజనీర్ల సమావేశం కూడా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసినజగన్ రెండు టిఎంసిలు పోలవరం నుంచి బనకచర్లద్వారా ఎత్తిపోసుకుంటామని రివర్స్‌పంపింగ్ ప్రతిపాదనకు సమ్మతి తెలుపకుండా తిరస్కరించారు. ప్రస్తుత సిఎం చంద్రబాబు కూడా అదే ప్రతిపాదనతో ముందుకు పోతున్నారు. ఈ పథకాన్ని హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఎఎం) అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించతలపెట్టారు. 3 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, కొత్తగా 9.14 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీరు, 80 లక్షల మందికి తాగునీరు, పారిశ్రామికావసరాలకు 20 టీఎంసీలు, 200 మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకోసం రోజుకు రెండు టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు 200 టీఎంసీల గోదావరి వరద జలాలను ఈ ప్రాజెక్టుకు తరలిస్తారు. . కరువు సీమ రాయలసీమతో పాటు పల్నాడునూ సస్యశ్యామలం అవుతుందని భావిస్తున్నారు.

పెన్నాబేసిన్‌కు నీటిని తరలించే బనకచర్ల పథకం మూడు దశల్లో చేపడుతారు. పోలవరం-బనకచర్ల మొదటి దశ కింద గోదావరి జలాలను పోలవరం డ్యాంనుంచి కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి మళ్లిస్తారు. ఇప్పటికే ఈ కుడి కాలువ ద్వారా పట్టిసీమ నుంచి 80 టీఎంసీలను కృష్ణా డెల్టాకు మళ్లిస్తున్నారు. ఈ కాలువ సామర్థ్యం రోజుకు 18,000 క్యూసెక్కుల నుంచి 35,000 క్యూసెక్కుల చొప్పున రెండు టీఎంసీల చొప్పున 100 రోజులు ఎత్తిపోస్తారు. ఇందుకు 290 మెగావాట్ల విద్యుత్ అవసరం. కుడికాలువ విస్తరణకు 9,000 ఎకరాల భూమి సేకరించాలి. అలాగే దీనికి సమాంతరంగా 40 కిలోమీటర్ల మేర కొత్త కాలువ నిర్మించాల్సి ఉంటుంది. ఈ దశకు రూ.13,800 కోట్లు వ్యయమవుతుందని అంచనావేశారు. బొల్లాపల్లి రిజర్వాయర్లోకి ఎత్తిపోయడంతో రెండోదశ మొదలవుతోంది. పోలవరంబనకచర్ల ప్రాజెక్టుకు వెన్నెముక బొల్లాపల్లి రిజర్వాయరు వ్యవహరిస్తుంది. దీని సామర్థ్యం 173 టీఎంసీలు. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ ఫోర్‌షోర్ నుంచి ఆరు దశల్లో ఈ రిజర్వాయరులోకి నీటిని ఎత్తిపోస్తారు. దీనికి మరో ప్రత్యామ్నాయం 1.2 కిలోమీటర్ల పొడవున టన్నెల్‌ను నిర్మించడం. అయితే మొదటి ప్రణాళికతోనే సాంకేతికంగా, ఆర్థికంగా లబ్ధి చేకూరుతుంది. దీని అమలుకు కేవలం 15 గ్రామాలకు సహాయ, పునరావాసం కల్పిస్తే సరిపోతుంది. పైగా జాతీయ స్థాయిలో నిర్మించే రిజర్వాయర్లకు ఒక టీఎంసీకి సగటున రూ.100 కోట్ల నుంచి 200 కోట్లు వ్యయమవుతుంటే, బొల్లాపల్లి రిజర్వాయరుకు టీఎంసీకి సగటున రూ.30 కోట్లు మాత్రమే ఖర్చవుతుంది. పైగా దీనిద్వారా 230మెగావాట్ల జలవిద్యుదుత్పత్తి కూడా జరుగు తుంది. ఈ రిజర్వాయరు నిర్మాణానికి రూ.35,760 కోట్ల వ్యయమవు తుందని అంచనా. మూడు ఎత్తిపోతలతో మూడో దశ ఉంటుంది.

మూడో దశలో బొల్లాపల్లినుంచి రోజుకు రెండు టీఎంసీలను బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు తరలించేందుకు 3 ఎత్తిపోతల పథకాలను నిర్మించాల్సి ఉంటుంది. ఆ రిజర్వాయరు నుంచి సిద్ధాపురం చెరువుకు నీటిని తీసుకెళ్లి.. అక్కడి నుంచి 11 కిలోమీటర్ల టన్నెల్ మార్గంగుండా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్ లోకి తరలించాలి. సిద్ధాపురం నుంచి నీటిని తోడిన తర్వాత.. కాలువ ద్వారా 200 మెగావాట్ల జల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుంది. అలాగే నల్లమల సాగర్ నుంచి వెలిగొండ ప్రాజెక్టుకు కూడా 0.5 టీఎంసీని తరలించాలి. మూడో దశ పూర్తి చేసేందుకు రూ.32,350 కోట్ల ఖర్చవుతుందని అంచనా. మొత్తంగా మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.81,900 కోట్లు వ్యయమవుతాయి. తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు ప్రతిపాదన కేవలం 25వేల కోట్లతోనే పూర్తవుతోంది అంతే కాదు ఉభయ రాష్ట్రాలలోని కోట్లాది మందికి తాగునీరు మూడు కోట్లఎకరాల సాగుభూమికి స్థిరీకరణ ఏర్పడే అవకాశం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈదిశగాఆలోచిస్తే తెలుగు రాష్ట్రాలమధ్య స్నేహబంధం పెరుగుతోంది. అలాకాదని మొండిగా ముందుకు పోతే పెన్నాబెసిన్‌కు 200 టిఎంసిలు ఎపి తరలిస్తున్నదని కృష్ణానదిలో తెలంగాణ అదనంగా 200 టిఎంసిలు నీటిని డిమాండ్ చేస్తుందని తెలంగాణ విశాంత ఇంజనీర్లు అప్పుడే గొంతు విప్పారు. ఒకవేళ తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల ప్రతిపాదన ఒప్పుకొంటే ఈ ప్రాజెక్టు నిర్మాణబాధ్యత కేంద్రప్రభుత్వం తీసుకొంటుంది. ఇరురాష్ట్రాలకు ఆర్థికభారం ఉండదు అంతేకాదు పాలమూరు రంగారెడ్డి, డిండి,కల్వకుర్తి, నెట్టెంపాడు ఎస్ఎల్‌బిసి,ఉదయసముద్రం ప్రాజెక్టులకు నికరనీటి జలాలు ఉపయోగించుకొనే అవకాశం గోదావరి జలాల ఎత్తిపోతలతో వస్తుంది.

## వారం - వర్జ్యం

తేది : 20-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
నవమి ఉ.9.47
రేవతి రా.9.42
వర్జ్యం సా.4.06-5.35
దు.8.13-9.04, 2) మ.12.36-1.28
శుభసమయం : ఉ.5.15-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభం:** సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయిటా ప్రోత్సాహం.

**మిథునం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం :** వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**సింహం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**తుల :** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**కుంభం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**మీనం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బనకచర్లను అడ్డుకోండి

>> విషయంలో గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఎపి చెబుతోందని, జిడబ్ల్యూడీటీ 1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఎపి పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు,కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్‌కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని, బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్‌శక్తి మంత్రితో సిఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్ల కుండా చూడాలని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్త పట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఎపి చేపట్టిందని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు తెలియజేశారు.

# అరాచకాలు సృష్టిస్తే తాటతీస్తాం
## అభివృద్ధికి అడ్డు తగిలితే అసలు సహించం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అరాచకాలు. అల్లర్లు సృష్టించాలనుకుంటే తాట తీస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. తమ ప్రభుత్వం ఎవ్వరిపైన కక్షసాధించదన్నారు. గత ప్రభుత్వంలో తప్పులు చేసిన పరిధిలో శిక్షలకు గురికాక తప్పదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఏ వ్యవస్థను తాము దుర్వినియోగం చేయమని స్పష్టం చేసారు. విశాఖలో యోగా కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన తరువాత గురువారం సచివాలయంలో సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. రాష్ట్రంలో అభివృద్ధికి అడుగడుగున అరాచకం సృష్టించాలనే ఓ దుర్మార్గపు ఆలోచన దోరణి కొనసాగుతుందన్నారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే పోలీసులు అనుమతిఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలావెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా? విశాఖకు, తిరుపతికి నేను వచ్చినప్పుడు మీరు ఎలా వ్యవహరించారు. అయినా సహించామన్నారు. మీరు ఎంత చేస్తున్నారు. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైకాంగ్రెస్ శ్రేణులు నిలదీస్తే తాటతీస్తాను .. ఇందులో సందేహం లేదు. నీ వాహనాలు ఢీ కొట్టి ఒకరు చనిపోతే ఎందుకు పరామర్శించవు. బెట్టింగ్ ప్రాణానికి ఉన్న విలువ నీ వాహనం ఢీకొట్టి చనిపోయిన వారి ప్రాణానికి లేదా. నన్ను, వైజాగ్, తిరుపతిలో ఆపితే నేను దౌర్జన్యం చేశానా. శాంతి భద్రతలు ప్రభుత్వానికి చాలా ముఖ్యం. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు రప్ఫా రప్ఫా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని సీఎం చంద్రబాబు నిలదీశారు. ఎపిలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఎపిలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి వారిని ఉపేక్షిస్తే చరిత్ర క్షమించదన్నారు.

# యుద్ధాన్ని నేను ఆపలేదు..

>> ట్రంప్ మాట్లాడుతూ చాలా తెలివైనిద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆపరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తికలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయన్నారు. అంతేకాకుండా భారత్ ఫాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు తెలిపారు. భారత్ పాకిస్థాన్‌మధ్య గతనెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని మోడీ తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండుదేశాల సైన్యం చర్చలుజరిపి తీసుకున్న నిర్ణయమని మధ్యవరినత ఎవరూ లేరన్నారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌కు ఫోన్‌లో చెప్పానని మోడీ అన్నారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించదని ఆయన స్పష్టంచేసారు. ఈ చర్చల తర్వాతకూడా ట్రంప్ మళ్లీ పాతపాటే పాడారు. మంచిది నేను యుద్ధాన్ని ఆపా. పాకిస్థాన్‌పై నాకు ప్రేమ ఉంది. మోడీ అత్యద్భుత వ్యక్తి అని భావిస్తున్నానని అన్నారు. ఆ తర్వాత 24 గంటలు గవవకముందే అమెరికా అధ్యక్షుడు యుద్ధాన్ని తాను ఆపలేదని ఇద్దరు మేధావులైన ప్రముఖులే పరిష్కరించుకున్నారన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 139 పేజీలు: 10+4 వెల: 6.50

**జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే: కమిటీ** 7లో

**అమెరికా స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ**

# సముద్రంలో కలిసే నీటిపై జగడమా?

- తెలంగాణవాదం వింతగా ఉంది..
- రెండు రాష్ట్రాలు ఆ నీటిని వాడుకోవచ్చు
- వివాదం సృష్టించడం ప్రజలను మభ్యపెట్టడానికే
- 'బనకచర్ల'ప్రాజెక్టుపై సిఎం చంద్రబాబు



**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు తెలంగాణా లేవనేత్తుందో అర్థంగాని అంశమని ఏపీ చంద్రబాబు వ్యాఖ్యానించారు. గురువారం మీడియాతో ఇష్టాగోష్టిలో బనకచర్లపై అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై ముఖ్యమంత్రి సముద్రంలోకలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "గోదావరిలో నీళ్లను ఇరురాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో కృష్ణా బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు. గవర్నర్‌వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించు కున్నాం. కృష్ణాలో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభంలేదు. ప్రాజెక్టుల వారీగాచేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటివాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు.

## బనకచర్లను అడ్డుకోండి

**కేంద్రాన్ని కోరిన తెలంగాణ సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్**



**ఆ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధం**

**జిడబ్ల్యుడిటి, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఎపి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్19:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఎపి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు >>2



గురువారం న్యూఢిల్లీలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ భేటీ

**రాష్ట్ర విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందంపై సమీక్ష**

**విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై చర్చలు**

**విజయవాడ, జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** బిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఎఐ టూల్స్ వినియోగంపై నైపుణ్య శిక్షణ అంశాలు గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీన్యూఢిల్లీ: బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేష్ సమావేశంలో చర్చించారు. గత >>2

## 23న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్డీయే పాలన ఏడాది పూర్తి చేసుకుంది. ఈ నెల 23న కూటమి ప్రభుత్వం మొదటి వార్షికోత్సవ సభ జరుపుకోనుంది. ఎపి సచివాలయం వెనక ప్రాంతంలో సాయంత్రం ఐదు గంటలకు సభ ప్రారంభం కానుంది. 'సుపరిపాలన తొలి అడుగు' పేరుతో దీనిని నిర్వహించనున్నారు. ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం ఏం సాధించింది? రాబోయే నాలు గేళ్లలో ఎలాంటి లక్ష్యాలను సాధించాలనుకుం టోంది? ఏ విజన్‌తో అడుగులు ముందుకు వేయనుందన్న అంశాలు ప్రజలకు వివరించేలా ఈ కార్యక్రమం రూపొందించారు. సుపరి పాలన, సమ్మిళితవృద్ధికి పునరంకితం అయ్యేలా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 12న కూటమి మొదటి వార్షికోత్సవ సభ జరగాల్సి ఉంది. కానీ ఆ రోజు అహ్మదాబాద్ విమాన ప్రమాదంతో అది కాస్తా వాయిదా పడింది. ఈ క్రమంలో ఈ నెల 23న దీనిని నిర్వహించనున్నారు.

## చెవిరెడ్డి, వెంకటేష్ జులై 1దాకా రిమాండ్

**రెండు రోజులు కస్టడీ కోరిన సిట్**

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత,మాజీ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్‌నాయుడులకు విజయవాడలోని ఎసిబి ప్రత్యేక కోర్టు రిమాండ్ విధించింది. వచ్చే నెల ఒకటవ తేదీ వరకు ఇద్దరికీ రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి భాస్కరరావు...బుధవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. వీరిని విజయవాడ లోని జిల్లా జైలుకు తరలించారు. చెవిరెడ్డిని బెంగుళూరు అరెస్ట్ చేసారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షల అనంతరం నిందితులను సాయంత్రం ఎసిబి కోర్టు న్యాయాధికారి ఎదుట సిట్ అధికారులు ప్రవేశపెట్టారు. ఇరువర్గాల వాదనల అనంతరం న్యాయాధికారి ఈమేరకు ఆదేశాలిచ్చారు. తనకు వెన్నునొప్పి ఉందని, ప్రత్యేక వసతులు కల్పించాలని న్యాయాధికారిని చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోరారు. దీనిని పరిగణనలోకి తీసుకుని.. మంచం,దిండు,దుప్పటి,దోమతెరకు అనుమతించారు. వైద్యపరీక్షల అనంతరం నిందితులను న్యాయాధికారి ఎదుట హాజరుపర్చేందుకు కోర్టు కాంప్లెక్స్‌కు పోలీసులు తీసుకొచ్చినపుడు చెవిరెడ్డి వారిపై మండిపడ్డారు. బస్సు దిగి, కోర్టులోకి వెళ్లే తనపై తప్పుడు >>2


## జెత్వానీ కేసు: పిఎస్సార్‌కు ఊరట

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జెత్వానీ కేసులో ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు హైకోర్టులో ఊరట లభించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో పిఎస్సార్‌పై తదుపరి చర్యలన్నింటినీ నిలుపుదల చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఇదేకేసులో ఇతర నిందితులు, ఐపిఎస్ అధికారులు కాంతిరాణా టాటా, విశాల్‌గున్నీ తదితరులు చేసిన వ్యాజ్యాలతో పిఎస్సార్ వ్యాజ్యాన్ని జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ బుధవారం ఈ మేరకు మధ్యం తర ఉత్తర్వులిచ్చారు. వైకాపా >>2



## పోలవరం నుంచి శ్రీశైలం 'రివర్స్ పంపింగ్' శ్రేయస్కరం

**రెండు తెలుగు రాష్ట్రాలకు లాభదాయకం**



**రూ. 25 వేల కోట్లతో సాగర్ నుంచి శ్రీశైలానికి గోదావరి జలాలు**

**భూసేకరణ వంటి ప్రతిబంధకాలు లేని ప్రాజెక్టు**

**తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల కొత్త ప్రతిపాదన**

**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:** జాతీయ నదుల అనుసంధానం లోనూ కీలక భూమిక వహించే పోలవరంబనకచర్ల అనుసంధాన పథకానికి రాయలసీమకు మాత్రమే గేట్‌వేగా పరిమితం చేయకుండా ఉభయ తెలుగురాష్ట్రాలకు వరప్రదాయినిగా ఉపయోగించుకొనే అవకాశం ఉంది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌ల మధ్య చిచ్చు రాజేసిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంకు రూ.81,900 కోట్ల వ్యయమవుతుందన్నది ప్రాథమిక అంచకట్టారు. పోలవరం నుంచి శ్రీశైలంకు రివర్స్ నీటిని తరలిస్తే ఉభయ రాష్ట్రాల మధ్య శాశ్వతంగా నీటి యుద్దాలకు ముగింపు పలకడమే కాకుండా పసిడి పంటలతో తులతూగే అవకాశం ఉంది. పోలవరం నుంచి శ్రీశైలంకు గోదావరి నీటిని రివర్స్‌పంపింగ్ ద్వారా ఎత్తిపోయడం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు మేలుజరుగుతుందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్ల సంఘం అధ్యక్షులు శ్యాంప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులు వెంకటేశం అభిప్రాయపడుతున్నారు. పోలవరం నుంచి గోదవరి వరదజలాలు రోజుకు 3నుంచి 4 టిఎంసిలు పులిచింతల, నాగార్జున సాగర్ టేయిల్‌పాండ్,ఎన్ఎస్‌పి జలాశయాలను ఉపయోగించుకొని శ్రీశైలం వరకు రివర్స్‌పంపింగ్ ద్వారా తరలించి ఉభయ తెలుగురాష్ట్రాల నీటి అవసరాలను తీర్చుకోవచ్చని వారు తెలిపారు.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కర్నాటక రాష్ట్రం లాల్‌బహద్దూర్ డ్యామ్ 5మీటర్ల ఎఫ్‌ఆర్ఎల్ ఎత్తును పెంచుకోవడాని 125 టిఎంసిలు అదనంగా నిల్వచేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని తెలంగాణ విశ్రాంత ఇంజనీర్లు గుర్తుచేశారు. శ్రీశైలంకు తగ్గే కృష్ణానది వరద జలాలను ప్రత్యామ్నయంగా గోదావరి జలాలు సప్లమెంటరీ ఫీడింగ్‌గా ఉపయోగించుకోవడానికి వీలవుతోందని వారు పేర్కొన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో లోటు ఏర్పడేజలాలు గోదావరి జలాలతో పూడ్చుకొనే అవకాశం ఉందని వారు వివరించారు. పోల >>2



## భారత్-పాక్ యుద్ధాన్ని నేను ఆపలేదు.. వారిద్దరే పరిష్కరించారు

**మాటమార్చిన ట్రంప్**

**వాషింగ్టన్,జూన్ 19:** భారత్ పాక్ యుద్ధాన్ని ఆపింది తాను కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఎట్టకేలకు నిజం అంగీకరించారు. భారత్ ఫాక్‌కు చెందిన ఇద్దరు మేధావులైన నేతలు ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలను పరిష్కరించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌అన్నారు. ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయం ఏమీ లేదని అన్నారు. ఈ యుద్ధం విరమింపచేయడంలో తన జోక్యం ఏమీ లేదని భారత్‌పాక్ దేశాలే ఉద్రిక్తతలు పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీచీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవర్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా >>2



ఇరాన్ క్షిపణి దాడిలో ధ్వంసమైన ఇరాక్‌లోని సొరొకా హాస్పిటల్ భవనం

## ఇక భీకర సమరమే!

**ఇరాన్ యురేనియం నిల్వలే ఇజ్రాయెల్ టార్గెట్**

**ఖమేనీ అంతమే తమ లక్ష్యమన్న నెతన్యాహు**

**ఇజ్రాయెల్ హెచ్చరికలకు ట్రంప్ వత్తాసు**

**దూసుకువస్తున్న క్షిపణులతో రణరంగంలా మారిన పశ్చిమాసియా**


**టెహ్రాన్,జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయల్‌లమధ్య దాడులు తీవ్రం అయ్యాయి. యుద్ధం తీవ్రతరం చేసినట్లుగా ఇపుడున్న సైనిక ఘర్షణలు చెపుతున్నాయి. ఇరాన్‌లోని అణుస్థావరాలు, అణు శాస్త్రవేత్తలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులుచేస్తే ఇరాన్ కూడా తామేమీ తక్కువ కాదంటూ ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచర్య సంస్థ మొస్సాద్ కేంద్రకార్యాలయంపై దాడులుచేసామని ప్రకటించింది. అంతేకాకుండా కొత్తతరహా క్షిపణి,డ్రోన్లతో ఏకకాలంలో దాడులు ప్రారంభించామని హైఫా, టెల్ అవీవ్‌లేలక్ష్యంగా దాడులుచేసినట్లు ప్రకటించుకుంటున్నది. తీవ్రం అవుతున్న ఈ యుద్ధభేరిని విరమింపచేసేందుకు అటు రష్యా, ఇటు అమెరికా రెండూ కూడా తహతహలాడుతున్నాయి. తాను మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ప్రకటించడాన్ని అమెరికా అధ్యక్షుడు వ్యంగ్యంగా విమర్శించారు. ముందు మీరు ఉక్రెయిన్ యుద్ధవిరమణ చేయండి ఆతర్వాత ఇరాన్ ఇజ్రాయెల్‌కు రావచ్చు అని వ్యంగ్యాస్త్రాలు సంధించడంతో చూస్తే శాంతి చర్చలు జరిగే సూచనలు ఎక్కడా కనిపించడంలేదు.

ఇరాన్ అధ్యక్షుడు అయొతుల్లా ఖమేనీ ఇక జీవించి ఉండేందుకు అర్హుడు కాదని, ఖమైనీ అంతమే ఇజ్రాయెల్ అక్ష్యంటూ నేరుగా ఇజ్రాయెల్ ఉప విదేశాంగమంత్రి ప్రకటించడాన్ని చూస్తుంటే ఇజ్రాయెల్ అమెరికా పరోక్ష సాయంతో ఈ దాడులు మరింత తీవ్రంచేస్తుందనేది తెలుస్తోంది. ఇప్పటి వరకూ వందలాదిగా సంభవిస్తున్న మరణాలు ఇక వేలు లక్షల్లోకి మారనున్నాయని ఈదేశాల పాలకులు వైఖరులు స్పష్టంచేస్తున్నాయి. ఇజ్రాయెల్ సైన్యంకూడా ఇరాన్ ఒక క్షిపణిని ప్రయోగించి అనేక వార్‌హెడ్‌లు జోడించిందని, బాలిస్టిక్ క్షిపణులకంటే తీవ్రత ఎక్కువ ఉంటుందని కూడా ప్రకటించింది. ఇజ్రాయెల్ ఐడిఎఫ్ >>2

## యోగా వర్సిటీకి కృషి

**రేపు విశాఖలో ఘనంగా యోగా దినోత్సవం**

**రెండు గిన్నిస్ బుక్ రికార్డులకోసం యత్నం: సిఎం చంద్రబాబు**



గురువారం యోగాపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా మన జీవితంలో భాగం కావాలని సిఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలో డీమ్డ్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఆస్పత్రి అవసరం లేదన్నారు. మంతెన సత్యనారాయణరాజు ఏర్పాటు చేసిన యోగాస్పత్రిని అనుసంధానం చేస్తూ విశ్వవిద్యాలయం ఏర్పాటుచేసే, సూక్ష్మకాల కోర్సులు అమలులోకి తేవాలని ఉందన్నారు. తనకు యోగా డీమ్డ్ యూనివర్సిటీపై ఆలోచన బలీయంగా ఉంది. 9వ తరగతిలో సిలబస్‌గా యోగాపై ప్రతిపాదన ఉంది అని సిఎం చంద్రబాబు అన్నారు. యోగాంధ్రపై ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో ప్రధాని పాల్గొనే యోగా దినోత్సవానికి సంబంధించి ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసారు. "యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలి. రాష్ట్రమంతా ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ నిర్వహణ ఉండాలి. 9వ తరగతి నుంచి విద్యార్థులు యోగా చేయాలి. భవిష్యత్తులో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ శిక్షణ, కోర్సులు కోర్సులు నిర్వహించనున్నాము" అన్నారు. గత నెల 21 నుంచి ఈ నెల 21 వరకు కార్యక్రమాలు చేస్తున్నాము. యోగాలో 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ జరగాలనేది లక్ష్యం. లక్ష్యానికి మించి 2.39 కోట్ల మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఎల్లుండి రాష్ట్రంలో 1.30 లక్షల ప్రాంతాల్లో యోగా నిర్వహణ ఉంటుంది. దేశమంతా దాదాపు 7 లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు చేస్తారు. ప్రపంచమంతా 8 లక్షల ప్రాంతాల్లో యోగా డేలో పాల్గొంటారు అని సిఎం చంద్రబాబు వివరించారు. విశాఖలో 3.5 లక్షల మంది మొబిలైజ్ చేసేలా ఏర్పాట్లు చేశాము. రామకృష్ణాపురం >>2

## రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

**ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

**సచివాలయం,జూన్ 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రౌడీలంతా నా వెనుక నడవండి...మీకు నేను నాయకత్వం వహిస్తానని జగన్ అన్నట్లుందితప్ప జగన్ పరామర్శ కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయపెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీలు బ్లేడ్‌బ్యాచ్,బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు. తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్ట్‌గా ఫ్లెక్సీలు పెట్టుకుంటున్నారు. రప్పా రప్పా నరుకుతామనిఫ్లెక్సీలు పెట్టి చెబుతున్నారు. ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పుపట్టకపోగా జగన్ సమర్థించడం దారుణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు. రాష్ట్రంలో రౌడీలందర్నీ సమీకరించి >>2

వార్త

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.

-రామకృష్ణ పరమహంస

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు లేకుండా పెరిగిన, పెరుగుతున్న ధరలకు ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ పాలకులు చేస్తున్న హెచ్చరికలు, ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ధరలు పెరగడాన్ని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమంగా నిల్వలు చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదరించడం ఒక రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటీరులను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ రానురాను పరిస్థితులు మారిపోతున్నాయి. దళారుల ఆధిపత్యమే కొనసాగే దురదృష్టపు రోజులు దాపురించాయి. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలు తప్ప ఆచరణ లేకుండాపోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. రాజకీయ ఒత్తిడిలతోనో లేక చట్టాల్లో ఉన్న లోపాలతోనో ఇవేమీకాకపోతే లంచాలు ఇచ్చి అయినా కేసుల నుంచి బయటపడవచ్చుననే ధీమా కొందరు దళారులలో రానురాను పెరిగిపోతున్నది. జరుగుతున్న పరిస్థితులు కూడా ఈ అనుమానాలకుబలం చేకూరుస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు, అక్రమ వ్యాపారులతో మమేకం కావడం, కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదేమీ కొత్తకాకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత వరకు ఉందని చెప్పక తప్పదు. పెట్టుబడి, సంపాదన, తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కావడి ఎన్ని వంకలు తిరిగినా చివరికి ఇంటికి చేరాలన్నట్టే ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా, ఉద్యమించినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. కృత్రిమ కొరత సృష్టించడం, ఇష్టానుసారంగా పెంచడం పరిపాటి అయిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కొత్తగా వచ్చిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి సామాన్యుడు అందుకోలేనంతగా ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగడం అటుంచి తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులందరూ తమ సరుకులను అమ్ముకున్న తర్వాత ధరలను పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరతను ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోగలుగుతున్నారు. బియ్యం, నూనెలతోపాటు, ఉప్పు, పప్పు, ఒకటేమిటి ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులన్నీ పెరిగిపోయాయి. వాస్తవానికి తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కూడా గత మూడేళ్లుగా వరి పంట విస్తారంగా పండుతున్నది. దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. అయినాబియ్యం ధర ఆకాశాన్ని అంటుతుంది. రైతులు అమ్ముకునేటప్పుడు అన్ని కలిపినా క్వింటాలుకు మూడు నుంచి నాలుగువేల రూపాయల లోపనే ఉంటున్నాయి. కానీ మార్కెట్లోకి వచ్చేసరికి క్వింటాలుకు ఆరువేల రూపాయలకు దాటిపోతున్నది. ఇవేకాదు అన్ని వస్తువుల పరిస్థితి అలానే ఉంది. ఈ రోజు ఉన్న ధర రేపు ఉండడంలేదు. కూరగాయాల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. సాగువిస్తీర్ణం తగ్గుతున్న మాట వాస్తవం కావొచ్చు. కానీ పెరుగుతున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లో కూరగాయాల ధరలను అదుపు చేసేందుకు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఫలితాలు కన్పించడం లేదు. మొత్తం మీదఇటు కూరగాయాలు, అటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందువల్ల ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చు కానీ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. గతంలో కూడా ఈ నిత్యావసర వస్తువుల ధరలను అందుబాటులో ఉంచేందుకు అప్పటి పాలకులు గట్టి ప్రయత్నమే చేశారు. భారతదేశానికి సంబంధించి 1851లో తీవ్ర క్షామం ఏర్పడి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమత లేకపోవడంతో అనేకమంది ఆకలితో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్‌ప్రభుత్వం కమిటీని వేసింది. ఆహార కొరతలకు మూలకారణమైన కరవులు ఎందుకు వస్తున్నాయి? వాటిని ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలను సరసమైన ధరల్లో ప్రజలకు ఎలా ఉంచాలో తదితర అంశాలపై ఆ కమిటీ అధ్యయనం చేసి కొన్ని సూచనలు చేసింది. 1943లో ఏర్పడిన తీవ్ర క్షామంతో భారత్‌లో ఎన్నో లక్షల మంది అసువులు బాయగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మంది చనిపోయారు. అప్పటి నుండి పేదలను ఆదుకునేందుకు సరసమైన ధరలకు సరుకులు అందించే కార్యక్రమం కొనసాగుతూనేఉన్నది. ఆ వ్యవస్థలు కూడా నిర్వీర్యమయ్యానేవిమర్శలకు పెరుగుతున్న ధరలు అద్దంపడుతున్నాయి. ఏదిఏమైనా పెరిగిన, పెరుగుతున్న ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాల్సిన అవసరం ఉంది.



సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

గోల్డ్‌స్మిత్



హింసకు హేతువు అహంకారం, అహంకారమే స్వపరభేదాలను సృష్టిస్తుంది. ఈ విభేదాలు హింసకు దారితీస్తాయి.

శ్రీ రమణ మహర్షి

# ప్రజావాక్కు



### ఆన్‌లైన్ మోసాలను అరికట్టలేమా?

ఆధునిక డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లాటరీ సైబర్ మోసాలు ప్రస్తుత సమాజానికి పెను సవాలుగా మారాయి. ఇంటర్నెట్ విస్తృతి పెరిగిన కొద్దీ ఈ మోసగాళ్లు కొత్త రూపాలుసంతరించుకుంటూ, ప్రజలసొమ్మును దోచుకుంటున్నారు. మనుషుల మానసిక అత్యాశను అడ్డంపెట్టుకొని అమాయకులను నిండా ముంచుతున్న సైబర్ నేరగాళ్ల వారి మోసపూరిత పన్నాగాలతో ప్రజల జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. ఈ మధ్యనే తెలంగాణా రాష్ట్రంలో 54ఏళ్ల ప్రభుత్వ ఉద్యోగిని కేరళ లాటరీ పేరుతో ఏకంగా 7.55లక్షల రూపాయలు పోగొట్టుకోవడం అనే సంఘటన ఆన్‌లైన్ లాటరీ మోసాల తీవ్రతను స్పష్టం చేస్తుంది. ముందుగా సైబర్‌నేరాల గురించి అంతఅవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండటం ప్రతీ ఒక్కరి భాధ్యత.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మోటివేషన్ తరగతులను నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో అదే గురుకులంలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్ లెక్చరర్స్‌ను నియమించి విద్యార్థులకు విజ్ఞానానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలు, నోటిఫికేషన్ టైంటేబుల్, విద్యా అర్హతలు పోటీ పరీక్షలకు సిద్ధం చేయడం, అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలో పనిచేయుచున్న ఇద్దరు సీనియర్‌లెక్చరర్‌లను విద్యార్థుల విద్య అభివృద్ధికి గాను, ఆర్థిక, సామాజిక, రాజకీయఅంశాలపై అవగాహన కలిగి ఉండడానికి గాను తరగతులను ఏర్పాటు చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చేకాలంలోకూడా ఆరే సూచనలు కనిపించడం లేదు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యం చేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆదేశంలో ఉన్న ఖనిజ, చమురు నిల్వలపైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### అక్రమ మైనింగ్‌ను నిషేధించాలి

తూర్పుకనుమలు ఉత్తరాంధ్ర ప్రజలకు జీవనాధారంగా నిలుస్తున్న ప్రకృతి వరమని చెప్పవచ్చు. ఈ కనుమలు వేలాది సంవత్సరాలుగావాతావరణ సమతుల్యతను కాపాడుతూ, వర్షపు నీటిని నిల్వచేస్తూ, స్థానిక జనజీవనానికి ఆధారంగా నిలిచాయి. అయితే ప్రస్తుతం తూర్పు కనుమలు తీవ్రమైన ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అక్రమమైనింగ్, రహదారి విస్తరణ పేరుతో జరిగే అట్టడుగు మార్పులు ప్రకృతివైపరీత్యాలకు దారితీస్తున్నాయి. అడవులను నరకడం వల్ల ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. వర్షాల ప్రమాణం తగ్గింది. తూర్పు కనుమలలో పుట్టే అనేక వాగులు, వంకలు కాలువలు ఇప్పుడు ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. ఇవి ఉత్తరాంధ్రకు ముఖ్య నీటి మూలాలుగా పనిచేస్తూ సాగునీటి అవసరాలను నింపుతున్నాయి. వీటి ముసుగులో జరిగే అడవి నరుకులు, నిబంధనలకూ విరుద్ధంగా జరుగుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్‌లో తీవ్ర ప్రభావాలు చూపే అవకాశం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పేదల గురించి ఆలోచించండి

వయసులో ఉన్నవారు ఆరోగ్యంగా ఉన్నవారు పనిచేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కానీ వృద్ధులు, రోగాలతో బాధపడుతున్న వారు ఏ పనిచేయలేని నిస్సహాయస్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది. కార్పొరేట్ శక్తులకు సాయం చేయడం ఎమ్‌పిల జీతాలు పెంచటమేకాదు పాలకులు పేదల గురించి ఆలోచించాలి. దేశంలోని అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-కె.రామారావు, హైదరాబాద్

### ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రీవియస్ 8సంవత్సరాల స్టేషన్ పాయింట్లు కేటాయించాలి. రేషనలైజేషన్ గురైన వారందరికి పాత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా 5పాయింట్లు ఇవ్వాలి. వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కి గురి అయినటువంటి ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఈ బదలీల్లో ప్రస్తుత స్టేషన్ పాయింట్లు తోపాటు అదనంగా ఏడు పాయింట్లు ఇస్తున్నది. గతంలో ఒకసారి రేషనలైజేషన్ గురయ్యారు. 2025లో ఇంకోసారి గురవుతున్నారు. తప్పనిసరిపరిస్థితిలో రేషనలైజేషన్‌గురై, బదలీఅవుతున్న ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతున్నది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు సమస్యలకు పరిష్కారం లభిస్తుందా?

**గత ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటం లేదు. అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేల ఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూములసేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి.**

బొల్లిముంతసాంబశివరావు

ఆంధ్రప్రదేశ్లో ఖరీఫ్ సీజన్ మొదలైంది. సేద్యానికి కావాల్సిన సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, పంట రుణాలు, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యాలు, ప్రకృతి సృష్టించే పంట నష్టాలు వంటి సమస్యలు ప్రతిసంవత్సరం రైతాంగం ఎదుర్కొంటూ ఉన్నారు. ఈ సమస్యల పరిష్కారం వెడల ఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవటమేకాకుండా, రైతాంగ వ్యతిరేక విధానాలు అమల ుజరుపుతూవచ్చాయి. ప్రభుత్వాలు మారినా విధానాలు మారలేదు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి జూన్ నాటికి ఏడాది అవుతుంది. ఈ కాలమంతా కూటమి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరిపింది. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తానని, సంపదలు సృష్టించి పేదరికం తొలగిస్తానని చెప్పిన చంద్రబాబు, సంపద సృష్టి పక్కన పెట్టి పేదరిక నిర్మూలనకు పీ4 పథకాన్ని ముందుకు తెచ్చారు. రైతాంగానికి ప్రధానంగా కావాల్సింది సాగు నీరు. ప్రస్తుత ఏ ఆయకట్టు చివరి భూమివరకు నీరందించే పరిస్థితి లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. 100నుంచి 200 కోట్ల ఖర్చుతో పూర్తయ్యే పథకాలున్నాయి. వెలుగొండ, హంద్రీ నీవా, వంశధార, నాగావళి, గుంటూరు ఛానల్ పొడిగింపు ఇంకా చిన్న, మధ్యతరహా నీటి పథకాలను పూర్తి చేయలేదు. హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టుల ప్రధాన కాల్వల్లో నీరు ప్రవహిస్తున్నా, పిల్ల కాలువల నిర్మాణం లేక రైతుల పొలాలకు నీరు చేరటం లేదు. అతి తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయకుండా 81వేలకోట్లతో గోదావరి బనకచర్ల పథకాన్ని కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రతిపాదించింది. 2014 నుంచి2019 వరకు పరిపాలించిన చంద్రబాబు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో పూర్తి ప్రాజెక్టులు చేపట్టలేదు. కారణం పంట కాల్వలు తవ్వరాదు అన్నదే ప్రపంచ షరతు. ఆ భూముల్లో ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు పండిస్తూ, నీటిని విదేశీకంపెనీలకు మళ్లించాలన్నదే ప్రపంచబ్యాంకు ఉద్దేశం. దీనికి అనుగుణంగానే ఆనాటి టిడిపి ప్రభుత్వం 2015ఫిబ్రవరిలో జీవో22 తెచ్చింది. ఈజీవో ద్వారా ప్రపంచబ్యాంకు షరతులను చంద్రబాబు ప్రభుత్వం అమలు జరుపుతున్నతీరును అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో వెయ్యి దాకా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలుఉన్నాయి. వీటినిప్రభుత్వాలు పట్టించుకోకపోవటం వల్లచాలా పథకాలు మూతపడి ఉన్నాయి. 2021వరదల్లో అన్నమయ్య ప్రాజెక్టు ఆన తెగిపోయింది. దాన్ని ఇప్పటికీ తిరిగి నిర్మించలేదు. ఈ ప్రాజెక్ట్ 1981 ప్రారంభమై 2001 పూర్తి అయ్యింది. దీని కరకట్టను మట్టితో నిర్మించారు. కరకట్టను మట్టితో ఏర్పాటు చేయటం ఆనాటి ప్రభుత్వ తప్పిదం. 30 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టుకు పడిన భారీ గుంతను ఇప్పటికీ పూడ్చలేదు. అప్పటి నుంచి సర్వేలు చేయటం, నివేదికలు ఇవ్వటం తప్ప పూడ్చివేత పనులు చేపట్టలేదు. 2005లో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించిన జలయజ్ఞంలో వేళ్లమీద లెక్కపెట్ట గల పథకాలు మాత్రమే పూర్తి అయ్యాయి. అందుకు కేటాయించిన నిధుల్లో కాంట్రాక్టర్ల, రాజకీయనాయకుల వద్దకే చేరాయి. పోలవరం ప్రాజెక్టు ప్రారంభించి 20 సంవత్సరాలు గడిచినా ఇంకా పూర్తికాలేదు. ప్రాజెక్టు కింద వేలాది ఎకరాలు కోల్పోయిన ఆదివాసులకు, గిరిజనేతరులకు ఈనాటికి నష్టపరిహారం అందలేదు. రైతులుగా బతికిన వారు కూలీలుగా వలసలు పోతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి టిడిపి, వైసీపీ నాయకత్వం లొంగిపోయింది. నేడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించటానికి అంగీకరించింది. ఫలితంగా అదనపు



సాగునీరు సాధ్యం కాదు. ప్రాజెక్టు వెడల అదనపు ప్రయోజనం ఉండదు. ప్రజల ముఖ్యంగా గిరిజనుల జీవితాలు మాత్రం నాశనమయ్యాయి. సేద్యానికి అవసరమైన విత్తనాల, ఎరువుల, పురుగుమందుల, డీజిల్‌ధరలు పెరగటంతో రైతాంగానికి సేద్యపుఖర్చు నిరంతరం పెరుగుతూ ఉండటంతో, పెట్టుబడి సమకూర్చుకోవటం రైతులకు సమస్యగామారింది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు పంటపెట్టుబడి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంస్థాగత రుణాలు 40 శాతం రైతులకు మించి అందటంలేదు. పావలావడ్డీకే పంట రుణాల పథకం చాలాకొద్దిమంది రైతులకే పరిమితం ఉంది. పంట రుణాలు అందించే చర్యలు తెలుసుకోకుండా గత వైసీపీ ప్రభుత్వ పంట ఖర్చుల కోసం ముందస్తు పెట్టుబడిపేరుతో కేంద్రప్రభుత్వం ఇచ్చే దాన్ని కలుపుకుని ప్రతి సంవత్సరం 13,500రూపాయలను మూడువిడతలగా రైతులకు ఇవ్వటం జరిగింది. 2024 ఎన్నికల్లో ప్రచారంలో కూటమి పార్టీలు ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని ప్రకటించాయి. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా రైతు భరోసా పథకం కింద రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి రైతుకు ఇవ్వలేదు. అంటే 2024-25 సంవత్సరం రైతు భరోసా పథకం డబ్బులు ఇకరైతులకు అందవు. ఈవిధంగా పథకాన్ని మాటలకే పరిమితం చేస్తున్నది. పంటల బీమా పథకానికి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన వాటాను కూటమి ప్రభుత్వం చెల్లించకపోవటం వలన రైతాంగం పంట నష్టపరిహారం పొందలేని పరిస్థితి ఏర్పడింది. కౌలు రైతులు దశాబ్దాలకాలంగా తీవ్రమైనసమస్యలు ఎదుర్కొంటున్నారు. కౌలు భారాలను భరిస్తూ అధికపెట్టుబడితో పంటలు పండించినా న్యాయమైన మద్దతు ధరలు లభించక నష్టపోతున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడీకి గురౌతున్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పంటనష్ట పరిహారాలు, పంటల భీమా పరిహారం, సంస్థాగత రుణాలు అందటం లేదు. తాము అధికారంలోకి వస్తే పంటముందస్తు పెట్టుబడి కౌలు రైతులకు కూడా అందిస్తామని కూటమి పార్టీలు ప్రకటించాయి. నేడు చంద్రబాబుప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కౌలురైతులకు వర్తించదని ప్రకటించి, కౌలు రైతులను వంచించింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో కౌలు రైతులసంఖ్య గణనీయంగాఉంది. తాము అధికారంలోకి వస్తే పంటలకు గిట్టుబాటుధర కల్పించి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేస్తామని, అందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని కూటమిపార్టీలు చెప్పాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల స్థిరీకరణ నిధికి 300 కోట్లు మాత్రమే కూటమి ప్రభుత్వం కేటాయించింది. కోట్లే తక్కువ అనుకుంటే, అంతకన్నా చాలాతక్కువ కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఈనిధితో ధరలస్థిరీకరణ ఏలా సాధ్యం. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు చేసిన 48 గంటల్లో వారిబ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయటం జరుగుతుందని చెప్పినా ఆచరణలో అమలు జరగలేదు. చాలామంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికి డబ్బులు రాలేదు. రైతులనుంచి ధాన్యం కొనుగోళ్లు కూడా మొదట కొంతమేర జరిగి నేడు అసలు కొనుగోళ్లే ఆగిపోయాయి. ప్రభుత్వ సంస్థలు, మిల్లు యజమానులు కుమ్మక్కుతో అనేక వంకలు పెట్టి మద్దతు ధర తగ్గించటంలేదా అదనంగా ధాన్యం తీసుకుంటున్నారు. అలాంటి వారిపై ఎలాంటి చర్యలుతీసుకోలేదు. జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి ఉచిత విద్యుత్‌కు మంగళంపాడి రైతుల నుంచి కరెంట్ చార్జీలు వసూలు చేసే కుట్ర చేస్తున్నదని, తాము అధికారంలోకి వస్తేమీటర్లు తొలగిస్తామని చెప్పిన కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత మీటర్ల తొలగింపు గురించి మాట్లాడటంలేదు. అందుకు కారణం మీటర్ల బిగింపు నిర్ణయం మోడీప్రభుత్వానిది కావటం. ఏపీలోని ఉత్తరాంధ్రలో ప్రతిమండలంలో పారిశ్రామిక హబ్లపేరుతో చంద్రబాబు ప్రభుత్వం వందలాది ఎకరాలు సేకరిస్తున్నది. ఇంకా రకరకాల పేర్లతో భూసేకరణ జరుగుతున్నది. అమరావతి రాజధాని కోసంగతంలో సేకరించిన 34వేలఎకరాలుకాక కొత్తగా మరో 44వేలఎకరాల రైతుల భూముల సేకరణకు సిద్ధమైయింది. రాష్ట్రప్రభుత్వాలేవీ రైతాంగ సమస్యలు పరిష్కరించే విధానాలు అమలు జరపలేదు. కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందా? ఈవాస్తవాన్ని రైతాంగం గ్రహించి తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం ఉద్యమించాలి. ●

# శరణార్థులకూ మానవ హక్కులు కల్పించాలి


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణుకోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులులేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరేవారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందినవారు, ఏ దేశానికిచెందని వారు, అనేకఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారం దరూ శరణార్థుల జాబితాలో వస్తారు. శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతియేటా 20 జూన్ రోజున ప్రపంచ శరణార్థి దినం (వరల్డ్ రెఫ్యూజీ డే)"ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారిలో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 ప్రపంచ శరణార్థి దినం ఇతివృత్తంగా "శరణార్థులకు సంఘీభావం ఉందాం" అనేఅంశాన్ని నిర్ణయించారు. 2025 శరణార్థి వారం ఇతివృత్తంగా సూపర్ పవర్‌గా పౌర సమాజం" అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించవద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారిజీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారిపట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి. భారత్‌లోకి శ్రీలంక, మయన్మార్, అఫ్ఘానిస్థాన్, టిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేలమంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రోహింగ్యాలు, టిబెటన్లు, చక్మాహాజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్ని సార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడం జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రోహింగ్యాలు కూడా శరణార్థులుగా నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87శాతం శరణార్థులుఅల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినం వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించడం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటుపడదాం. ●

# విద్యా విధానంలో సమూల మార్పులు అవసరం

ఎస్. సీతారామయ్య

విద్య సామాజిక, సాంస్కృతిక పరిణామానికి ప్రధాన వాహిక. ప్రతి తల్లీతండ్రి తమ బిడ్డలు విద్యావంతులు కావాలనీ, తమకంటే ఇంకా మెరుగ్గా బతకాలని ఆశిస్తారు. విద్య జీవన వ్యవస్థలను పరిపుష్టం చేస్తుంది. విద్య భారత దేశ, రాష్ట్రాల ఆర్థిక జీవనాన్ని మెరుగుపరుస్తుంది. ప్రపంచ దేశాల్లో విద్యావంతులు అందరూ ఆయా దేశాల అభివృద్ధికి, జీవన వ్యవస్థల పునరుజ్జీవనానికి కృషిచేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే క్రమంలోను, వచ్చాక విద్యాభ్యాసానికి సంబంధించి ఒక సంస్కరణగా, ఒక విప్లవంగా విద్యా విప్లవం నడిచింది. దేశవ్యాప్తంగా విద్యా వ్యాపారం పెరిగింది. విద్యా విధానం జ్ఞానసంబంధమైనది. విద్యలో వ్యాపార ధోరణి వుండకూడదు, కొఠారి కమీషన్ విద్యా సంస్కరణల్లో ఓ ప్రధాన భూమిక పోషించిన విషయం అందరికీ విదితమే, విద్యయే దేశాన్ని శక్తిమంతంగా తీర్చిదిద్దడానికి సాంఘిక, జాతీయ సమైక్యతను పరిగణనలోనికి తీసుకొని అందరికీ నాణ్యమైన విద్యకోసం సరైన బోధనా వాతావరణాన్ని అందించడం అనేది ప్రధాన లక్ష్యంగా పక్కాణించారు. నాణ్యమైన విద్యఅందించడం ద్వారా జీవితాలను తద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడమేకాక సమాజంలో నెలకొని ఉన్న అసమానత సామజిక వైషమ్యాలను తొలగించడానికి ఉపకరిస్తుందని వివరించారు. దీనికితోడు విద్య జీవిత సాఫల్యతకుఆదాయం, ఆరోగ్యం ఎన్నో అత్యున్నత అవకాశాలు అందుకోవడానికి చదువు ఒక ప్రధాన భూమిక. యునెస్కో ప్రకారం విద్య మానవహక్కు అని, జీవితకాలం ప్రతిఒక్కరు విద్యా హక్కును వినియోగించుకొనే అవకాశం ఉంటుందని నిర్వచించింది. నూతన విద్యా విధానం 2020 కూడా ఇదే ఒరవడిలో భావితరాలను మంచిప్రయోజకులుగా తీర్చి శాస్త్రీయ విద్య అవశ్యం దిద్దడానికి కొన్ని కీలక సిద్ధాంతాలను పొందుపరిచింది. ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా ఆలోచించడం, నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని సృజనాత్మకతకు యోచించడం వంటి ప్రాధాన్యతా అంశాలను నూతన విద్యావిధానంలో పొందుపరచడం జరిగింది. తద్వారా ప్రయోజనకర పౌరులను తీర్చిదిద్దడానికి సమానమైన, సమ్మిళిత భరిత వాతావరణాన్ని ఏర్పరచి రాజ్యాంగ విలువల పరిరక్షణకూడా ప్రధాన లక్ష్యంగా భావించారు. ఈ లక్ష్యాలు నెరవేరాలంటే దేశంలో నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం తప్పనిసరి. దీనికి కొన్ని ముఖ్యమైన సంస్కరణలు అనివార్యం. పాఠశాల కరికులం, ఉపాధ్యాయ వృత్తి విద్యా నైపుణ్యాల సరళి, తరగతుల నిర్వహణలో శాస్త్రీయ దృక్పథం, ఏదైనా విషయం గురించి తార్కికంగా, హేతుబద్ధంగా, సృజనాత్మకతతో యోచించడం వంటి ప్రాధాన్యత అంశాలపై దృష్టి సారించాలి. యువతకు ఉద్యోగ ఉపాధి రంగాలలో భరోసా, కృత్రిమ మేధస్సు దిశగా దేశం పరుగులు పెడుతున్న తరుణంలో మన విద్యా నైపుణ్యాలను త్వరితగతిన మెరుగుపర



చడానికి మౌలిక వసతులు, యువతకు నూతన నైపుణ్యాల వైపు అవగాహన, కళాశాల విద్యను కొత్త కోర్సులతో మెరుగుపరచడం, ఉన్నత విద్యా స్థాయి మొదలుకొని ఉపాధి ఉద్యోగ మార్కెట్ల డిమాండ్ సంబంధిత సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి. కెరీర్ కౌన్సిలింగ్ సౌకర్యాలతో ప్రభుత్వాలు, విద్యాలయాలు గుర్తెరగాలి. లేకపోతే చదువుకు ఉద్యోగ ఉపాధి రంగాలకు అవసరమైన పనితనానికి ఎంతమాత్రం పొంతన ఉండక మనవాభివృద్ధికే పెద్ద విఘాతం ఏర్పడుతుంది. ఇండియా టుడే వారి నివేదిక ప్రకారం 93శాతం 14-21వయసు కల్గిన మంది విద్యార్థులు అందుబాటులో వున్న సుమారు 250 కెరీర్ ఉద్యోగ అవకాశాల ఆప్షన్లలో వారికి కేవలం 7రకాల ఉద్యోగ రంగ సమాచారం మాత్రమే కలిగి ఉన్నట్లు, సుమారు 50 శాతం మందివిద్యార్థులు తప్పు కెరీర్ ఎంపికను చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఈ ఎంపిక పట్ల వారికి అవగాహన లేకపోవడం వారి వైపుణ్యాలకు ఉద్యోగ అర్హతకు ఎంతమాత్రం సొంతన లేకపోవడం, దీనివల్ల ఎక్కువ శాతం మంది సరైన ఉద్యోగాలను పొందలేక, పొందినా సంతృప్తి చెందక, ఉద్యోగబాధ్యతను నిర్వహించలేక నిరాశలో వున్నారని తెలుస్తోంది. అంతేకాక, అవగాహనారాహిత్యం వల్ల ఇంజినీరింగ్, కంప్యూటర్ వివిధ టెక్నికల్ కోర్సులలో బాలికల చేరిక శాతం చాలా తక్కువని తెలుస్తోంది. నిజానికి 30-40శాతం మంది బాలికలు మాత్రమే టెక్నికల్ కోర్సులలో చేరుతున్నారని ఆల్ ఇండియా స్టడీ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2021 నివేదిక వెల్లడించింది. ఈ పరిస్థితిలో చదువు, నైపుణ్యాలు ప్రాథమిక స్థాయి నుంచి బహుళ ప్రయోజనాల ప్రాతిపదికన ఉండాలి. పటిష్టమైన కరికులం, డిమాండ్ కలిగిన వృత్తిపరమైనవిద్యా కోర్సుల రూపకల్పన, విద్యార్థులకు ఉత్సుకత సంతరింపచేసే నైపుణ్యాలతో కూడిన అనుభవాత్మక విద్య నుంచి సంభాషణా చాతుర్యం, సహకారం ప్రతిపాదికతో జట్టు కార్యక్రమాలు వంటి అంశాలను జోడించి వినూత్న విద్యావ్యవస్థను ప్రోత్సహించాలి. నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులఅధ్యాపకుల ఎంపికలో మౌలిక వసతుల కల్పనలో, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లేకపోతే పోటీ ప్రపంచంలోయువత నెగ్గుకు రావడం కష్టతరమే. సాంప్రదాయ రీతి బోధనకు స్వస్తిపలికి కృత్యాధార, డిజిటల్ బోధన, పీర్ లెర్నింగ్, లైబ్రరీ వినియోగం, స్టెమ్ ఆధారిత అనుభవాత్మక విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి. ఈ ఫలితాలు సాధించటానికి ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాల పెంపుదలలో ప్రభుత్వాలు తగినన్ని నిధులను వెచ్చించి వారికి వినూత్న బోధన విధానాలపై ప్రత్యేక శిక్షణలు, సేవ్ ది చిల్డ్రన్ (బాల్ రక్షా భారత్) వివిధ రాష్ట్రాల్లో ప్రయోగ ఫలితాల ఆధారంగా ఏర్పరచిన ఉత్సహవంతులైన సబ్జెక్టు ఆధారిత ఉపాధ్యాయుల ఫోరమ్‌లను ఏర్పరచి వారికి తగిన శిక్షణ, అదనపు కోర్సులను నేర్చుకొనే వెసులుబాటు కల్పించాలి. క్షేత్ర స్థాయి అవగాహన ద్వారా తద్వారా ఉపాధ్యాయులకు వృత్తి పరమైన నైపుణ్యాలను అందించి, ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం తప్పనిసరి అని ప్రభుత్వాలు గుర్తించాలి. అదనంగా క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులకు అకడమిక్ సహకారాన్ని అందించడానికి స్థానిక జిల్లా ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను బలోపేతం చేయడమే సమస్యలకు సరైన పరిష్కారం. అందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు రచించి యువత భవితకు భరోసా కల్పించాలి. ●



## గుంతకల్లులో రైల్వే విద్యుత్ లోకో షెడ్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం గుంతకల్లు డివిజన్‌లో పర్యటించారు. ముందుగా నిర్ణీత కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి ప్రత్యేక రైలులో గుంతకల్లుకు విచ్చేసిన ఆయన స్థానిక రైల్వే విద్యుత్ లోకో షెడ్డులో రూ.65లక్షల వ్యయంతో నిర్మించిన అనుబంధ (ఆన్సిలరీ) భవనాన్ని, సిఎంటి ల్యాబ్స్‌ను, 51కెవి సోలార్‌ప్లాంట్‌లను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిస్థితిపై సమీక్షించి నిర్దేశిత లక్ష్యసాధనకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మంగాచార్యులు, అనిల్ కుమార్,యల్లయ్య, వీరయ్య,సుదర్శన్ రెడ్డి,ఆర్ నాగేశ్వరరావు, జిబిఎస్ శ్రీనివాస్,హెచ్ ఎల్ఎన్ ప్రసాద్,సందీప్, అధికారులు, నందగోపాల్, సబార్డినేట్లు పాల్గొన్నారు.

## త్వరలో రైల్వే పారామెడికల్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రాబోయే రోజుల్లో భారతీయ రైల్వేలోని వివిధ జోన్‌లు, ఉత్పత్తి కర్మాగారాల్లో ఖాళీగా ఉన్న 403పారా మెడికల్ పోస్టుల భర్తీకి సెంట్రలైజ్డ్ ఎంప్లాయిస్ నోటిఫికేషన్(సిఇఎన్) విడుదల చేయనున్నట్లు రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. గత ఏడాది ఆఖరు నాటికి దేశవ్యాప్తంగా రైల్వే ఆసుపత్రులలో మొత్తం 403ఖాళీలున్నట్లు రైల్వే బోర్డు గుర్తించింది. ఈ మేరకు రైల్వే బోర్డు మ్యాన్ పవర్ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శత్రుఘ్న బెహరా ఆయా రైల్వే జోన్‌ల ఉత్పత్తి కర్మాగారాల జనరల్ మేనేజర్లకు తెలియజేశారు. వీటిలో దయాలసిస్ట్ టెక్నీషి యన్-4, ఇసిజి టెక్నీషియన్-4,ల్యాబ్ అసిస్టెంట్ గ్రూప్-12,నర్సింగ్ సూపరిం టెండెంట్-246, ఫార్మాసిస్టు-100,రేడియోగ్రాఫర్/ఎక్సరే టెక్నీషియన్-4, హెల్త్, మలేరియా ఇన్స్పెక్టర్-33 రైల్వే జోన్లు,ఉత్పత్తి కర్మాగారాల్లో కలిపి ఏడు పారా మెడికల్ కేటగిరిలలో 403ఖాళీలను భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు తమ ఆమోదం తెలిపారన్నారు.

## గోకులాలకు మరో రూ.200 కోట్లు

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఉపాధి హామీ పథకంలో గత ఏడాది పెద్ద ఎత్తున చేపట్టిన గోకులాలకు సంబంధించి రూ.200 కోట్ల పెండింగ్ బిల్లులు మరో వారం నుంచి పది రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. పశువులకు నీడ,వాటి సంరక్షణ కోసం రైతుల ఆధ్వర్యంలో గోకులాల నిర్మాణాలు చేపట్టారు.రోడ్లు,ఇతరాలకు మరో రూ.980 కోట్లు మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన రోడ్లు,కాలువలు, ఇతరత్రా పనులకు సంబంధించిన మరో రూ.980 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించనున్నారు. పది రోజుల్లో పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమవుతాయని అధికారులు చెబుతున్నారు.



## దేశసమగ్రత సమైక్యత కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - రాహుల్‌గాంధీ జన్మదినవేడుకల్లో కాంగ్రెస్ నేతలు

**తిరుపతి,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ సమగ్రత, సమైక్యతతోబాటు సంక్షేమం అభివృద్ధి ఫలాలు కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని తిరుపతి జిల్లా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు తెలిపారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరుశిఖరంలా నిలబడిన యువనేత రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ సంక్షేమఫలాలు,పథకాలు అందాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. రాహుల్‌గాంధీ 54వ జన్మదినం సందర్భంగా తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం పాత మునిసిపల్ కార్యాలయం కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి జరుపు కున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు దేశ అభ్యున్నతికి,ప్రగతికి దోహదపడే శక్తిసామర్థ్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి మేధావులు, యువత, విద్యార్థులు, కాంగ్రెస్‌పార్టీ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు భారత్ జోడోయాత్ర,భారత్ జోడో న్యాయయాత్రలను నిర్వహించిన దేశప్రజలను ఒకతాటిపైకి తీసుకువచ్చారన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడం జగన్ లక్ష్యం

### మంత్రి పయ్యావుల కేశవ్

**సచివాలయం,జూన్ 19 ,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రౌడీలంతా నా వెనుక నడవండి... మీకు నేను నాయకత్వం వహిస్తానని జగన్ అన్నట్లుంది తప్ప జగన్ పరామర్శ కాదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.గురువారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి అడ్డుకోవడం ఆయన లక్ష్యంగా ఆయన తీరు ఉందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.జగన్‌కు అధికారం పోయినా ప్రజలను అధికారులను భయ పెట్టడాన్ని ఆపలేదు. రాష్ట్రంలోని రౌడీలు బ్లేడ్‌బ్యాచ్,బెట్టింగ్ బ్యాచ్‌లను జగన్ సమీకరణ చేస్తున్నారు.తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్ డైరెక్ట్‌గా ప్లెక్సీలు పెట్టుకుంటున్నారు.రప్పా రప్పా నరుకుతామని ప్లెక్సీలు పెట్టి చెబుతున్నారు.
ఇది సినిమాకాదు.. ప్రజాస్వామ్యం...ఇలా చేయడాన్ని తప్పు పట్టకపోగా...జగన్ సమర్థించడం దారణం. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా...ఓటమి నుంచి కూడా జగన్ పాఠాలు నేర్చుకోలేదు.రాష్ట్రంలో రౌడీలందర్ని సమీకరించి రాష్ట్రాన్ని నడపాలని అనుకుంటున్నాడు.ఇక్కడ సీఎంగా ఉంది... నక్సలైట్లను,సంఘ విద్రోహశక్తులను ధైర్యంగా ఎదుర్కొన్న చంద్రబాబు అనేది గుర్తుంచుకోవాలి.జగన్ చేసే అరాచకాలను సహించేది లేదు.ఈ తరహా మాటలను సమర్థించి సమాజానికి జగన్ ఎం చెప్పాలనుకుంటున్నారు.ఎవర్ని నరుకుతారు. .ప్రజలనా ప్రజాస్వామ్యాన్నా,గంజాయి బ్యాచ్‌లోఉన్నవారిని పరామర్శకు వెళ్తారా.తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా పట్టించుకోకుండా వెళ్ళిపోయారు.
ప్రమాదం చేసి రోడ్డు పక్కన వదిలేసి పోతే ప్రభుత్వం కాపాడింది.
బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఏడాది తర్వాత పరామర్శకు వెళ్ళారు.జగన్ తన బాబాయి విగ్రహాన్ని ఏర్పాటు చేయవచ్చుకదా.
సొంత బాబాయ్ కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదు.
తప్పులు చేసి అరెస్టైన మీ పార్టీ నేతలందరినీ అమాయకులంటూ జగన్ వెనకేసుకొస్తున్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు, యేడాది పాలనలో ఎన్నో సాధించాం: డిసిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం గత ఐదేళ్ల కాలంలో నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక విడుదల చేశారు.కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విజయం చేసిందన్నారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలను పవన్ తెలిపారు. సమగ్ర అభివృద్ధి నివేదిక 2024- 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా; పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా ప్రజలకు తనకు అందిస్తున్న సహకారం మరవలేన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ హత్యకు గురయ్యారనేందుకు ఆధారాలున్నాయా?

### - మాజీ ఎంపి హర్షకుమార్‌ను ప్రశ్నించిన హైకోర్టు - రూ.5 లక్షలు జమ చేయాలని ఆదేశం

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు గరయ్యారనేందుకు మీ దగ్గర ఆధారాలున్నాయా? అని మాజీ ఎంపి హర్షకుమార్‌ను హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. మద్యం దుకాణం వద్ద ప్రవీణ్ ఉన్నట్లు ఫొటోలు,ఆ తర్వాత వాహనం నడిపినట్లు ఆధారాలున్నాయని, ఆ రెండు చర్యలూ ప్రమాదకర కలయిక(డేంజరస్ కాంబినేషన్) అని వ్యాఖ్యానించింది. పిల్ వేయడానికి మీరేమీ ప్రవీణ్ కుటుంబ సభ్యులు కాదు కదా?అని ప్రశ్నించింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై రెండు పిల్స్ దాఖలయ్యాయని,మరో పిల్ వేయాల్సిన అవసరం ఏముందని వ్యాఖ్యానించింది. హైకోర్టు రిజిస్ట్రీ వద్ద రెండు వారాల్లో రూ.5 లక్షలు జమ చేయాలని హర్షకుమార్‌ను ఆదేశించింది. సొమ్ము జమచేశాక పిల్‌పై విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. గతంలో దాఖలైన వ్యాజ్యాలతో దీన్ని జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి .జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. ఫాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ పిల్ దాఖలు చేశారు. న్యాయవాది బి.బాల వాదనలు వినిపిస్తూ,వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించేలా ఆదేశించాలన్నారు.


## మదన్‌రెడ్డిని చిత్రహింసలకు గురిచేశారన్న ఆరోపణల్లో వాస్తవం లేదు

### సిట్ తరపున హైకోర్టుకు నివేదించిన ఎజి

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ కానిస్టేబుల్ మదన్‌రెడ్డిని విచారణలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలలో వాస్తవం లేదని సిట్ తరపున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపించారు. ఆయనను విచారించిన సమయంలో వీడియో రికార్డులున్నాయని వెల్లడించారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామన్నారు. విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించేందుకు అభ్యంతరం లేదన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్...మదన్‌రెడ్డిని విచారించే సమయంలో న్యాయవాదిని అనుమతించాలని సిట్‌ను ఆదేశించారు. విచారణ జులై 17కు వాయిదా వేశారు. మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా విచారణకు హాజరైన తనను సిట్ అధికారులు మానసికంగా శారీరకంగా హింసించారనే ఆరోపణలతో వైకాపా నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి గన్‌మెన్‌గా పనిచేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎన్.మదన్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిట్ విచారణ సమయంలో తనతో పాటు న్యాయవాదిని అనుమతించాలని కోరారు.

## యుపిఎస్ పథకంలో చేరిన రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** రైల్వేలో పనిచేస్తున్న సిబ్బంది ఏకీకృత పెన్షన్ పథకం (యూపిఎస్)లో చేరితే వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందవచ్చని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్, ఏపిఓ రాజశేఖర్ నాయక్‌లు తెలిపారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సెమినార్‌లో వారు మాట్లాడుతూ రైల్వేలో పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగికి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు ఉన్న సగటు మౌలిక వేతనంతో లెక్కకట్టి ఇందులో సగభాగం యాభైశాతం కేంద్రప్రభుత్వ సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు వారు తెలిపారు. యూపిఎస్ పథకంలో చేరిన వారికి 2025ఏప్రిల్ 1 నుంచి కొత్తగా అమలులోకి వచ్చిన యూపిఎస్ ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా రూ.10వేలు పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతిచెందిన ఉద్యోగి భార్యకు 60శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు.



ఏకీకృత పెన్షన్ స్కీంపై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొన్న రైల్వే సిబ్బంది

## సర్పంచ్ చంద్రశేఖర్‌ను అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలి: సిపిఎం

**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి,**కర్నూలు జిల్లా ఆదోనిలో ఈనెల 16న స్థానికంగా అధికారికంగా జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్సి సర్పంచ్ చంద్రశేఖర్ ను వేదికపైకి పిలవకుండా అవమానించిన ఘటనపై చర్య తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర విస్తృత సమావేశం డిమాండ్ చేసింది. ఈరోజు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేసింది. సర్పంచ్ ను వేదికపైకి పిలవాలని మొదట ప్రతిపాదించిన ఎంఎల్ఏ పార్థసారథి ఆ తరువాత అతను ఎస్సీ అని తెలియగానే ఆగిపోవడం దుర్మార్గమని పేర్కొంది. కులవివక్షను ఒక ప్రజా ప్రతినిధి ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగ వ్యతిరేకమే కాదు అనాగరికం కూడా అని తెలిపింది.





సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

# మహిళా సమస్యలపై ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

**తిరుపతి కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త :** మహిళా రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్‌లైన్, మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా అయోగ్ అప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్‌తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ పి. హర్షవర్ధన్ రాజు పాల్గొన్నారు. జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ మహిళలు వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందన్నారు. మహిళ రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందన్నారు. బాధితులు ఏ సమయం లోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చునని తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈ రోజు మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్‌కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకుని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్‌గా తీసుకుని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. అర్జీదారులకు సమస్య తీరేవరకు కమిషన్‌కు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది, రోఖాయ బేగం మెంబరు, అడ్వకేట్‌లు కంచి శ్యామల, కోమలాదేవి, శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంతబాయి, అర్జీదారులు, పాల్గొన్నారు.

## జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారు :మంత్రి నారా లోకేష్



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ పాలనలో తప్పు చేసిన వారంతా శిక్ష అనుభవిస్తారని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తప్పు చేసిన వారిని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న కేసుల విచారణ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు అధికారం తమకు ఇచ్చింది జగన్, ప్రతిపక్ష నేతలపైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడటానికి కాదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందరికీ శిక్షపడేలా చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో ఎవరిపైనా కక్షసాధింపులు ఉండవని స్పష్టం చేశారు. ఇవాళ(గురువారం) ఢిల్లీలో మీడియాతో నారా లోకేష్ ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు.రాష్ట్రంలో సుపరిపాలన కోసం ప్రజలు తమకు అధికారం ఇచ్చారని.. వ్యక్తిగత కక్షసాధింపుల కోసం కాదని మంత్రి నారా లోకేష్ అన్నారు. తప్పు చేసిన వారి పేర్లన్నీ రెడ్‌బుక్‌లో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కుటుంబసభ్యులతో కలవడం మరిచిపోలేనిదని చెప్పారు. క్రమశిక్షణతో ఉండాలని, ప్రకృతిని ప్రేమించాలని దేవాన్ష్‌కి ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. రెండు రోజులపాటు పలువురు కేంద్రమంత్రులను ఢిల్లీలో కలిశానని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి చేయాలన్న తపన వాళ్లందరిలో కనిపించిందని మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాజకీయాల్లో ఎలా ఎదగాలి, కార్యకర్తలతో ఎలా మెలగాలన్న విషయాలు మోదీ చాలా చక్కగా వివరించారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రధాని మోదీ సలహాలు, సూచనలను ఎప్పుడూ పాటిస్తానని చెప్పారు. ప్రధానితో దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ప్రధానితో జరిగిన సమావేశం తనకు మంచి ప్రేరణ కలిగించిందని తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో కొన్ని పొరపాట్లు జరుగుతూ ఉంటాయన్నారు.

## జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది: వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకానికి, విధ్వంసానికి మరో రూపం అంటూ ఉంటే అది పులివెందుల శాసనసభ్యుడు జగన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. అధికారం కోల్పోయారని జగన్ రెడ్డి బాగా బాధపడుతున్నారని, అతని మానసిక పరిస్థితి సరిగా లేదన్న అనుమానం వ్యక్తం అవుతోందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.ఇటీవల గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో జగన్ రెడ్డి సమావేశమవుతుండటం ఇందుకు నిదర్శమన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ చేష్టల వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా తనకేం సంబంధం లేదన్నట్లు పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పర్యటన ఓదార్పులా కాకుండా పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. నాగమల్లేశ్వరరావు మృతికి నూటికి నూరు శాతం జగనే కారణమని మంత్రి అచ్చెన్నాయుడు ఆరోపించారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. "చంపేస్తాం, నరికేస్తాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని ఆరోపించారు.

## గ్రూప్-1 ఇంటర్వ్యూల అనంతరం మార్కుల వెల్లడి.. సింగిల్ బోర్డు ద్వారా ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**గ్రూపు-1 అభ్యర్థుల ఇంటర్వ్యూలు సింగిల్ బోర్డు దారా జరుగనున్నాయి. ప్రతి అభ్యర్థినీ 25 నిముషాలు తక్కువ కాకుండా 30 నిముషాలకు మించకుండా ఇంటర్వ్యూ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి రోజు 10 లేదా 11 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ ఇంటర్వ్యూల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులను బహిర్గతం చేయాలని ఏపీపీఎస్సీ సూత్రప్రాయంగా ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. ఇది కార్యరూపం దాల్చితే ప్రధాన పరీక్ష,మౌఖిక పరీక్షల్లో వచ్చిన మార్కులను అభ్యర్థులు తెలుసుకోవచ్చు. వైకాపా ప్రభుత్వం మార్కులు వెల్లడించడాన్ని నిలిపివేసింది. యూపీఎస్సీలో మాదిరిగా మార్కులను ప్రకటించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో మార్కుల వెల్లడికి ఏపీపీఎస్సీ సిద్ధమవుతోంది. మరోవైపు కొందరు అభ్యర్థులు ఇబ్బందులు పడుతూ ఇంటర్వ్యూలకు సూటు,బూటు ధరించి వస్తున్నారు. ఇది అవసరం లేదని ఏపీపీఎస్సీ అభ్యర్థులకు సూచించింది.

## వైఎస్సార్సీహయాంలో రూ.100 కోట్ల ఉపాధి బిల్లుల చెల్లింపు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కక్ష పూరితంగా ఉపాధి హామీ పథకంలో నిలిపివేసినరూ.100 కోట్ల పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది. పనులు చేసిన వెండర్ల బ్యాంకు ఖాతాలకు వారం రోజుల్లో నిధులు జమకానున్నాయి. మూడు రోజుల క్రితమే అందుకు సంబంధించిన ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. 2014-19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనుల్లో కొన్నింటికి బిల్లుల చెల్లింపులను వైకాపా ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో పనులు చేయించిన వారిలో కొందరు అప్పులపాలై ఆర్థికంగా దివాళా తీసారు. ఆత్మహత్యకు పాల్పడిన వారు కూడ లేకపోలేదు.

### యుపిఎస్ పెన్షన్‌దారులకు గ్రాట్యుటీ - పెన్షన్‌దారుల సంక్షేమ శాఖ స్పష్టీకరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 19,ప్రభాతవార్త** ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో చేరేందుకు ఆప్షన్ ఇచ్చిన కేంద్రప్రభుత్వ సిబ్బందికి గ్రాట్యుటీ ప్రయోజనం పొందేందుకు అర్హులని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రప్రభుత్వ పెన్షన్, పెన్షనర్ల సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ధరుభాజ్ జ్యోతి సెన్ గుప్తా ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రప్రభుత్వ సిబ్బంది పదవి విరమణ, సర్వీసులో ఉండగా మృతిచెందిన వారికి/నామినీకి డెత్ కమ్ గ్రాట్యుటీ (డిసిఆర్‌జి) చెల్లించాలని పేర్కొంటూ ఏకీకృత పెన్షన్ పథకం(యూపిఎస్)లో రిటైర్మెంట్ గ్రాట్యుటీ,డెత్ కమ్ రిటైర్మెంట్ గ్రాట్యుటీ ప్రయోజనాలను అమలు చేస్తుందన్నారు.

## బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల నియామకాలు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సభ్యుల నియామకాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ తేదీ జూన్ 26 వరకూ పొడిగించడమైనదని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎమ్.వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీన జారీ చేసిన నోటిఫికేషన్ లో విద్యార్హతలను పోస్ట్ గ్రాడ్యుయేషన్ గా సూచించామని దానిని గ్రాడ్యుయేషన్ కు సడలిస్తున్నామని రంగాలలో మొదలైన వాటిలో 10 సంవత్సరాలు అనుభవం ఉన్న గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ పొందిన ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపించాలని ఆయన తెలిపారు.

## 22న మదురైలో మురుగన్ భక్తుల మహాసమ్మేళనం

### అతిథులుగా యోగి ఆదిత్యనాథ్, పవన్ కల్యాణ్, డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ.జూన్19,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ మున్నని సంస్థ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకం గా మధురైలో ఈ నెల 22 వ తారీఖున మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు 'మురుగన్ భక్తుల మహా సమ్మేళనాన్ని' అమ్మ తిడల్, పాండి కొవిల్ సమీపంలో ఏర్పాటు చేశామని, సుమారు 3 లక్షలమందికి పైగా భక్తులు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ నుండి హాజరు కానున్నారని హిందూ మున్నని అధ్యక్షులు కాడేశ్వర సుబ్రహ్మణ్యయన్ , సంస్థ ప్రతినిధి ఎలంగోవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్య నాథ్, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సేవ్ టెంపుల్స్ భారత్ జాతీయ అధ్యక్షుడు , ముమ్మారులు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గాయకులు డా.గజల్ శ్రీనివాస్‌లు ఆత్మీయ అతిథులుగా పాల్గొన నున్నారని తెలిపారు. సనాతన ధర్మ హిందూ బంధువులు పెద్ద యెత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపు నిచ్చారు.. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు ప్రత్యేక సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలు వుంటాయని నిర్వాహకులు తెలిపారు.

### సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు మరొక ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంపై హైకోర్టులో వ్యాజ్యం

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా పోస్టులపై పోలీసులు ఒక దాని తర్వాత మరొక ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంపై హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా రాష్ట్రంలో అమలు చేయడం లేదంటూ కర్నూలు జిల్లా, మహానందికి చెందిన పండరబోయిన తిరుమల కృష్ణ అలియాస్ జగన్ కృష్ణ పిటిషన్ వేశారు. వికలాంగుడైన తనపై రాష్ట్రంలో పలుచోట్ల డజను కేసులు పెట్టి వేధిస్తున్నారని పిటిషన్లో వివరించారు. కర్నూలు వన్‌టౌన్ పోలీసులు నమోదు చేసిన తొలి కేసును దర్యాప్తునకు పరిగణించి, మిగిలిన కేసులన్నింటినీ వాంగ్మూలాలుగా పరిగణించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

## పిచ్చాటూరులో మహిళ గొంతుకోసి హత్య చేసిన దుండగులు!

**నారాయణవనంప్రిచ్చాటూరు, జూన్ 19 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండలం అడవికొడిబేడు అరుందతివాడలో బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న మహిళలను గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేసిన తర్వాత ఆమె మెడలోని బంగారు చైను, కమ్మల్లు, కాలి గొలుసులను చోరి చేసికెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పిచ్చాటూరు మండలం అడవి కొడిబేడు అరుందతివాడకు చెందిన కల్పన(40) బుధవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఆమె గొంతుకోసి హత్య చేశారు. కల్పన భర్త శ్రీనివాసులు 10 ఏళ్ల క్రితం మృతి చెందాడు. కల్పనకు ఇంటర్ పూర్తి చేసిన కొడుకు వున్నాడు. కుటుంబ పోషణం కోసం కల్పన క్యాటరింగ్ వెళ్లడం జరుగుతుంది. గత రెండు నెలలుగా చెన్నైలో పని కోసం వెళ్లింది. బుధవారం ఇంటికి వచ్చింది. ఎండాకాలం కావడంతో కల్పన ఆరుబయట పడుకొంది. ఉదయం కల్పన విగతజీవిగా పడి హత్యకు గురైన సమాచారం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)
Lenin Center, Governorpet, Vijayawada - 520 002. (A.P.)
NIT No. 11/MAU61-USI0HB(OTH)/139/2025-HB Dt.19.06.2025
E PROCUREMENT TENDER NOTICE
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to VRV and Split based Mitsubishi Make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh Nelapadu, Amaravati"– Estimate Cost Rs.1,80,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2 Dt.19.06.2025
E PROCUREMENT SHORT TENDER NOTICE
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost Rs.79,50,000/-. The bid can be downloaded on AP e-procurement portal from 20.06.2025 to 28.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 28.06.2025 up to 15.00 Hrs, Technical bid opening 28.06.2025 @ 16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

# దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకులు: ఇఓ


కలెక్టర్ లక్ష్మీషా దంపతులకు దుర్గమ్మవారి జ్ఞాపికనందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో ఆక్రమణలే భక్తులకు అడ్డంకిగా మారాయని వాటిని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగించాలని ఇఓ వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. దుర్గాఘాట్‌నుండి కేశఖండన శాలకు రావడానికి నిర్మించిన అండర్‌పాస్ దారిలో ఆక్రమించుకున్న హాకర్లను గంటలో తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలు తొలగించిన అధికారులు సిబ్బంది ని ఇఓ అభినందించారు. దుర్గమ్మవారి సన్నిధిలో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బంది పనితీరుపై ఆలయ ప్రతిష్ట ఆధారపడి వుందని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. గురువారం ఆయన సిబ్బందితో ముచ్చటించారు. వారికేమైనా ఇబ్బందికలిగితే వెంటనే తనను సంప్రదించాలన్నారు. మీ కష్టాలు నాకు తెలుసు, జీతాలు మరేమైనా ఇబ్బందులుంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు గూగుల్ లొకేషన్, టైంతో కూడిన సిబ్బంది వర్కింగ ఫోటో పంపాలని సూపర్‌వైజర్స్‌ను ఆదేశించారు. దుర్గమ్మవారి ఆలయానికి సంబంధించిన స్థలం ఆక్రమణలకు గురైందని ఇఓ వికె శీనా నాయక్ ఎమ్మార్వో పోలీస్ అధికారులకు లేఖ రాయగా ఆమేరకు ఆక్రమణలకు గురైన సుధాకర్ హోటల్ స్థలాన్ని ఎమ్మార్వో, పోలీస్ అధికారులు గురువారం పరిశీలించారు. అర్జున వీధి నుండి రథం సెంటర్‌కు వెళ్ళే దారిలో శ్రీ అమ్మవారి సేవా కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించిన ఈఓ ఆస్థలం ఆక్రమణకు గురికావడంతో వెంటనే పోలీస్, మున్సిపల్ కమీషనర్లకు లేఖ రాశారు. సుధాకర్ హోటల్‌ను రు.1,82,13,902లకు శ్రీ అమ్మవారి సొమ్ము వెచ్చించి కొనుగోలు చేయగా, ఆస్థలాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్నట్లు ఇఓ అధికారులకు రికార్డులను చూపారు. రెండు రోజుల్లో ఆక్రమణకు గురైన స్థలాన్ని సరిహద్దులు నిర్ణయించి ఆ మేరకు ఆక్రమణలు తొలగిస్తామని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇఓకు వివరించారు. కార్యక్రమంలో ఏఇఓ రంగారావు పాల్గొన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ వికె రామచంద్ర మోహన్‌ను గురువారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ వికె శీనా నాయక్ కలిశారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, భక్తుల సంతృప్తస్థాయి, ఆషాఢమాస ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు తదితర వివరాలు కమీషనర్‌కు వివరించారు.

**- దుర్గమ్మవారి సేవలో కలెక్టర్ లక్ష్మీషా :**

దుర్గమ్మవారిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఇఓ వికె శీనా నాయక్ వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు.

# సేవ్ ఆర్డిటి పేరుతో 22న అనంతపురంలో సీనియర్ క్రికెటర్ల ర్యాలీ


రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్‌కు ఎఫ్‌సిఆర్‌ఏ సమస్యపై సీనియర్ క్రికెటర్ సమావేశమైన దృశ్యం

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి)ను పరిరక్షించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్డిటికీ విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతిలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ క్రికెటర్లు రంగంలో దిగారు. ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించి జిల్లా అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆర్డిటి వ్యవస్థాపకులు, సామాజిక సేవకుడు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సీనియర్ క్రికెటర్లు సమావేశమై ఆర్డిటి గురించి, ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతి రాకపోవడంపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురంతోపాటు పలు జిల్లాల్లో వందల కోట్ల రూపాయలు ఖర్చుతో సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు పునరుద్ధరించకపోవడంపై సీనియర్ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య నుంచి ఆర్డిటిని కాపాడాలని సీనియర్ క్రికెటర్లు ఈనెల 22వ తేదీన అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. జూన్ 22 తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ ర్యాలీ అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు.

వివిధ రంగాలలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేసిన, ముఖ్యంగా క్రికెట్ రంగంలో గణనీయమైన కృషి చేసిన ఆర్డిటికీ మా సమిష్టి మద్దతును ప్రదర్శించడం ఈ ర్యాలీ ఉద్దేశ్యం అని సీనియర్ క్రికెటర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెటర్లందరూ పాటు క్రీడా అభిమానులందరూ పాల్గొనాలని సీనియర్ క్రికెటర్లు విజ్ఞప్తి చేశారు. 22వ తేదీన ఉదయం ఎనిమిదిన్నర గంటలకు స్థానిక టవర్ క్లాక్ వద్ద జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు తొలిత సమావేశమై ఆ తర్వాత ర్యాలీ నిర్వహిస్తారు. ర్యాలీ పూర్తి అయిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్రల్ విగ్రహం వద్ద ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సీనియర్ క్రికెటర్లు నిర్ణయించారు.

# యోగాతో జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలి

## కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు

**విజయవాడ జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి రోజూ యోగా సాధన చేసి జీవితకాలం ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టర డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. జూన్ 21వ తేదీని 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మే 21వ తేదీ నుంచి జూన్ 21 వ తేదీ వరకు యోగాంధ్ర - 2025 కార్యక్రమములు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం మోపిదేవి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ ఇతర అధికారులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు, ప్రజలతోపాటు సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రత్యేక వేదిక నుండి యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి నమస్కార ముద్ర ప్రార్థన గీతంతో ప్రారంభించి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు సౌకర్యంగా ఆసనాలు వేసేందుకు వీలుగా మైదానంలో పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, తాగునీరు అందించారు. ముఖ్యమైన ఔషదాలతో ఆవరణలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనను చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో జీవితకాలం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని, క్రమం త్పకుండా సాధన చేయాలని విద్యార్థులకు ఉద్బోధించారు. నిత్యం యోగ చేయడం వల్ల దేహం రబ్బరు మాదిరి వొంగే గుణం కలిగి ఉంటుందని తద్వారా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్నారు. ఇతర శారీరక వ్యాయామాలు చేసినప్పుడు కేవలం శరీరం మాత్రమే ప్రయోజనం పొందుతుందని కానీ యోగ సాధనతో శరీరం మనసు రెండూ ఏకమై బహుళ ప్రయోజనాలు పొందుతామన్నారు. ఆరోగ్యం కోసం చేసే ఖర్చుల బాధ కూడా తప్పుతుందని, తద్వారా డబ్బును ఆదా చేసిన వారవుతారన్నారు. గత సంవత్సరం జూన్ 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నామన్నారు. యోగా వల్ల తన శరీరంలో ఎన్నో మార్పులు వచ్చాయని శరీర బరువు అదుపులో ఉండటంతో పాటు నాణ్యమైన నిద్ర, చురుకుదనం, వృత్తిపరంగా నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, ఒత్తిడిని జయించడం వంటివి యోగాతోనే సాధ్యమైందని కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం యోగాను ప్రపంచానికి ప్రసాదించిన గొప్పవరం అని పేర్కొన్నారు. దాదాపు 5 లక్షల మందితో విశాఖపట్నంలో యావత్ ప్రపంచం ఆంధ్ర రాష్ట్రం వైపు చూసేలా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో యోగ ప్రాముఖ్యతను ప్రజలందరికీ చాటి చెప్పేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇటీవల అవనిగడ్డ నియోజకవర్గంలో జల యోగాసనాలు, అదేవిధంగా నేడు అవనిగడ్డలో ప్రముఖ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాగాయలంక గ్రామంలో జల యోగాసనాలు నిర్వహించటం దేశంలోని మొట్టమొదటిదిగా భావిస్తున్నామన్నారు.

## 'సిట్' అధికారులకు 'చెవిరెడ్డి' బహిరంగ లేఖ విడ్డూరం

### - చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** మాజీ మంత్రి, వైకాపా నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సిట్ అధికారులకు బహిరంగ లేఖ రాసిన తీరు విడ్డూరంగా ఉందని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పేర్కొన్నారు. అసలు లేఖ రాయాల్సింది జగన్ మోహన్ రెడ్డికి అని, 'మీ మీద నమ్మకంతో చేసిన తప్పుకుతాను అధికారులు జైలుపాలయ్యాం' అంటూ జగన్ కు లేఖ రాయాల్సిందని అన్నారు. జగన్, చెవిరెడ్డిల ధనదాహం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాసిరకం మద్యంతో 30 వేల మంది మహిళల తాలిబొట్లు తెంచారని దుయ్యబట్టారు. ఇవన్నీ తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇన్నాళ్లు ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామా..? అని సిగ్గుపడుతున్నారన్నారు. ప్రజా సేవ పేరుతో అధికార దుర్వినియోగం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన పాలనకు ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల ద్వారా స్వస్తి పలికారని తెలిపారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికే చెవిరెడ్డి వాయిస్ మెసేజ్‌లు పంపడం, బహిరంగ లేఖలు రాయడం మొదలుపెట్టారన్నారు. ఈ లేఖలూ, ఆడియోలూ డ్రామాలో భాగమే అన్నారు. కేసులో ఉన్న నిందితులు అప్రూవ్‌లుగా మారకూడదని చెవిరెడ్డి ప్రయత్నం చేస్తున్నారని, సర్వీసులో ఉండి రిటైర్ అయిన తరువాత వచ్చేంత డబ్బులు అందిస్తానని సాక్షులను చెవిరెడ్డి ప్రలోభపెడుతున్నారన్నారు. 2014, 2019లో దొంగ ఓట్లతో చెవిరెడ్డి గెలిచారని, 2024లో మద్యం, డబ్బుతో ఓటు కొనే ప్రయత్నం చేశారని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన అక్రమ ఆదేశాలను నిస్సిగ్గుగా అమలు చేసిన చరిత్ర చెవిరెడ్డిది అని వ్యాఖ్యానించారు. ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణాలో 'బ్రాండ్ అంబాసిడర్ చెవిరెడ్డి'అని ఆరోపించారు.

# ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు యోగాభ్యసనం చేయాలి: మంత్రి సవిత

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), జూన్ 19 ప్రభాతవార్త:** ఆరోగ్యం కోసం ఆడపిల్లలు సైతం యోగాను అభ్యసించాలని రాష్ట్రబిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా నెల్లిమర్ల ఎంఎల్ఎ లోకం నాగమాధవితో కలిసి గురువారం ఆమె స్థానిక ఎంజెపి ఏపీ బీసీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించారు. ఉపాధ్యాయులతోనూ, విద్యార్థినులతోనూ విడి విడిగా సమావేశమై మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలు తయారుచేసిన పలు ప్రయోగాలను ఆమె పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా తమ కళాశాలలో ఇంటర్ తరగతుల నిర్వహణ కోసం ప్రత్యేక తరగతి గదులు నిర్మించాలని, అలాగే కళాశాలకు వచ్చే రోడ్డును బాగు చేయాలని ప్రిన్సిపాల్ కె. బిబి రావు ఆమెకు వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన పలు పిరమిడ్ ఆకృతులను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. పిరమిడ్లు వేసిన చిన్నారులను వారి దగ్గరకు వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం తమ కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యా రంగం నిర్వీర్యమైపోయిందని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారికందరికి తల్లికి వందనం అమలుచేశామని వివరించారు. ఒక్కో విద్యార్థికి 2500 రూపాయిల విలువైన కిట్లను అందజేశామని అన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులైతే రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 106 గురుకుల పాఠశాలలు గతంలో తమ తెలుగు దేశం ప్రభుత్వాలు ఏర్పాటుచేసినవేనని అన్నారు. గురుకుల వ్యవస్థకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టిటి రామారావు అని ఆమె " గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి లో ఇంటర్మీడియేట్ పరీక్షల్లో బిసి గురుకులాలు మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందని ఆమె అన్నారు.

## జగన్.. యోగాంధ్రలో పాల్గొని ఫస్ట్రేషన్ తగ్గించుకో

### -మంత్రి అనగాని సత్యప్రసాద్



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగాలేక గంజాయి బ్యాచ్, ఉన్మాదులను, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లను కలుస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పాలొంటే జగన్ రెడ్డి ఫ్రస్టేషన్ కాస్త తగ్గతుందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అల్లర్లు సృష్టించడం మాని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి కాస్తయినా తగ్గుతుందన్నారు. ఫ్రస్టేషన్ లో జగన్ రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నారని,. చంపేస్తాం, నరికేస్తాం ...అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ సైకో బ్యాచ్ చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని అన్నారు. నెలకు ఒకరోజు జనాల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారని, ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు వెళ్లి పరామర్శిస్తున్నారని దుయ్యబట్టారు.

## శవ రాజకీయాలు చేయడమే జగన్ పని :

### ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ సిఎం జగన్ శవ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని టిడిపి ఎంఎల్ఏ కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తుండగా జరిగిన ర్యాలీలో ఇద్దరి ప్రాణాలను బలిగొన్నారని విమర్శించారు. జగన్ అరాచక ర్యాలీతో సింగయ్య,జయవర్ధన్‌రెడ్డి ప్రాణాలు కోల్పోయారన్నారు. సత్తెనపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కన్నా మట్లాడారు.ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉంది. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మేం నిరసన ర్యాలీకి యత్నిస్తే గృహనిర్బంధాలు చేశారు. ఆ రాక్షస పాలనలో చంద్రబాబు పవన్ పర్యటనలు అడ్డుకున్నారు. జగన్ పల్నాడు పర్యటనకు మూడు వాహనాలు వందమందితో వెళ్ళాలని పోలీసులు అనుమతులు ఇచ్చారు. చెప్పినదానికంటే ఎక్కువమందితో వెళ్ళి అరాచకం సృష్టించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏ నాయకుడినైనా బయటకు రానిచ్చారా?నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా పోలీసులను కూడ నెట్టేశారు...ఎపప్పుడో చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్ళిన జగన్...బుధవారం జరిగిన అరాచక ర్యాలీలో చనిపోయిన వారిని ఎందుకు పరామర్శించలేదు?ఆ ఇద్దరి మృతికి ఆయనే భాధ్యత వహించాలి.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హారినాథరెడ్డి రాజీనామా

**అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాచమల్లు హారినాథ్ రెడ్డి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, విజయవాడ వారికి లేఖ రాశారు. తన రాజీనామా లేఖలో ఈ విధంగా పేర్కొన్నారు. రాచమల్లు హారినాథరెడ్డి అను నేను మొట్టమొదటగా 2019 డిసెంబర్ 31వ తేదీన అప్పటి ప్రభుత్వం ఒక జీవో జారీ చేస్తూ అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా తనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకుండా నిజాయితీగా విధులు నిర్వహించాను. అనంతపురం జిల్లాలో కన్విక్షన్ రేటు మా కోర్టులోనే ఎక్కువగా ఉందనే విషయం మీకు తెలుసు. కేవలం ప్రభుత్వం మారిందనే కారణంతో, మమ్ములను తొలగించాలనే ఉద్దేశంతో మాకు కారణాలు తెలపకుండా తొలగించమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను అనంతపురం జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవికి రాజీనామా చేస్తున్నాను. ఈ రాజీనామాను సహృదయంతో స్వీకరించవలసిందిగా కోరుచున్నాను అని హారినాథ రెడ్డి లేఖ రాశారు.

## పోలవరంలో డీ వాటరింగ్ ప్రారంభం..

పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఈఈ డి.శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ ఈ సందర్భంగా డీ వాటరింగ్ జరిగే ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల మధ్య నిర్మాణ ప్రాంతంలో నీటి లెవల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ నీటి లెవల్ ఉంది. అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని చేపడతారు. ఈ సి ఆర్ ఎఫ్ లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని ఆ వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం నీటి నిల్వలను తగ్గించేందుకు శక్తీవంతమైన మోటార్లను వాడుతున్నారు. 80 హార్స్ పవర్ సామర్థ్యం ఉన్న మొత్తం 180 మోటార్లను నీటి తోడకానికి వినియోగించనున్నారు. ఇప్పటికే 86 మోటార్లను సిద్ధం చేశారు. తొలిరోజు 15 మోటర్లతో నీటి 1తోడకం ప్రారంభించారు. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

### 'యోగాంధ్ర' నేపథ్యంలో టిడిపి కార్యాలయంలో 4 రోజులపాటు 'గ్రీవెన్స్' రద్దు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 19:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21న విశాఖలో 'యోగాంధ్ర' జరుగతున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి నాలుగు రోజుల పాటు మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో జరగాల్సిన 'ప్రజా వేదిక' కార్యక్రమం రద్దయిందని టిడిపి కేంద్ర కార్యాలయం కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు వెల్లడించారు. . ఈనెల 20వ తేదీ నుంచి 23వ తేదీ వరకు (శుక్రవారం నుండి సోమవారం) ఎటువంటి గ్రీవెన్స్ ఉండదని,. కావున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించాలని అశోక్‌బాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో గణపతిసచ్చిదానందస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం దత్తపీఠం మైసూర్ పీఠాధిపతి గణపతిసచ్చిదానందస్వామి దర్శించుకున్నారు. ఉదయం ఆయన శిష్యులతో కలసి ఆలయం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు, ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అదనపు ఇఓ వెంకయ్యచౌదరి, ఆలయ అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తితో మెలిగినపుడు మంచి.

## భక్తుల భద్రతే ధ్యేయంగా భద్రతాదళాల విధులు

### - కాటేజీల ప్రాంతాల్లో మాక్‌డ్రిల్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చే భక్తుల భద్రత ధ్యేయంగా భద్రత దళాలు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నాయి. అలిపిరి నుండి ఆనందనిలయం వరకు పోలీసు, ఆక్టోపస్, టిటిడి సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి దళాలు, టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ బలగాలు నిరంతరం డేగకళ్ళతో అప్రమత్తంగా నిఘా పర్యవేక్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమలకు ఏదేని ప్రమాదం, తీవ్రవాదులు చొరబడిన పరిస్థితుల్లో భక్తుల రక్షణ, వారిని కాపాడే తీరును భద్రతా బలగాలు మాక్‌డ్రిల్ నిర్వహించాయి. తిరుమలలోని పద్మావతి అతిధిగృహాల ప్రాంతంలో అన్ని భద్రత బలగాలు ఎలా స్పందిస్తాయి, ఎలా రక్షిస్తాయనేది కళ్ళకు కట్టినట్లు చేపట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా బుధవారం రాత్రి 9.20గంటలకు ఓ ఇన్‌ఫార్మర్‌ద్వారా తిరుమల 2టౌన్ పోలీసులకు దుండగులు పద్మావతి అతిధిగృహంలో చొరబడ్డారు అనే సమాచారంతో తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్‌ఓ కెవిమురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, ఇంటెలిజెన్స్, బాంబుడిస్పోజల్‌టీమ్, అగ్నిమాపకవిభాగం, రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖల సిబ్బందితో కలసి పద్మావతిఅతిధిగృహం పరిసరాల్లో అతిదిగృహాలను నిశితంగా తనిఖీచేశారు.

## ఎఫ్ఎంఎస్ యాప్‌తో పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలి

### - లడ్డూకౌంటర్లలో సిబ్బంది ఉండాలి - టిటిడి ఇఓ శ్యామలరావు



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల,తిరుపతిలోని టిటిడి వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలని, ఇందుకు రెసెప్షన్, ఐటి విభాగాలు సమన్వయంతో ఎఫ్ఎమ్ఎస్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఓ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో లడ్డూకౌంటర్లలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలస్యం చేయకుండా అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. తిరుపతి,తిరుమల ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ పై, విజిలెన్స్,పోలీస్, రవాణావిభాగాలు సమన్వయంతో పనిచేసి నిఘాను మరింత పెంచాలని ఆదేశాలిచ్చారు. కల్యాణకట్టలో విజిలెన్స్ విభాగం ,కల్యాణకట్ట విభాగాలు మరింత సమన్వయంతో భక్తులకు సేవలందించాలని ఇఓ సూచించారు. గురువారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి అదనసు ఇఓ చిరుమామిళ్ళవెంకయ్యచౌదరి (వర్చువల్‌గా), సివిఎస్‌ఓ మురళీకృష్ణ, జెఇఓ వీరబ్రహ్మం, రవాణవిభాగం జిఎం శేషారెడ్డితో కలసి సమీక్షించారు.

## సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నా

### - తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి



**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడాలని, ప్రజలకిచ్చిన వాగ్ధానాల మేరకు సంక్షేమపథకాలు అమలుచేసే శక్తిని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రసాదించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణమంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లుల కోసం తెలంగాణాప్రజలు దశాబ్ధకాలంగా వేచిచూస్తున్నారని, గత ప్రభుత్వం ఎన్నో మాయమాటలతో ఇల్లునిర్మించి ఇస్తామని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చి అమలుచేస్తోందన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల సంతోషాన్ని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణామంత్రిగా తనకు అవకాశం కల్పించడంతో తన బాద్యత మరింత పెరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తే తెలంగాణ ప్రజల 12ఏళ్ళ నిరీక్షణ పలిస్తుందన్నారు. ఇంకా రైతుభరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్‌ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివేక్ తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరూవాత తొలిసారిగా మంత్రిహోదాలో గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.

## భక్తులకు సులభంగా రవాణాసేవలు

### - తిరుమలలో ఎక్కడనుండైనా తిరుపతికి చేరుకునేలా ఆర్టీసి అదనపు బస్సులు

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వచ్చిన భక్తులు తాము బసచేసిన కాటేజీలు, అతిధిగృహాల వద్దనుండిగానీ, ఆలయంసమీపంలోనుండి నేరుగా తిరుపతికి చేరుకునేలా టిటిడి అధికారులు ఆర్టీసితో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ఆర్టీసి విద్యుత్ బస్సులను భక్తుల సౌకర్యార్థం కొండపై అవసరమైన గమ్యస్థానాలకు చేరేలా ఉచిత సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ఉచిత ఆర్టీసి బస్సులను గురువారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఏపిఎస్‌ఆర్టీసి ఇడి పైడి చంద్రశేఖర్, టిటిడి రవాణా జిఎం శేషారెడ్డి, డిప్యూటీ ఇఓ లోకనాథం, తిరుపతి జిల్లా ప్రజారవాణా అధికారి వెంకట్రావు, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, డిప్యూటీ సిఎంఇ బాలాజీ, అలిపిరి డిపో మేనేజర్ శ్రీహరితో కలసి అశ్వినీ ఆస్పత్రి కూడలివద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఇఓ మాట్లాడుతూ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులకు కొండపై ఒకచోటునుండి మరోచోటుకు భక్తులు సాఫీగా ప్రయాణించేందుకు ఉచిత బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ప్రైవేటు వాహనాలు, ట్యాక్సీడ్రైవర్లు భక్తులను అధికఛార్జీలకు దోపిడీచేస్తుండటాన్ని అరికట్టండతోబాటు కాలుష్యాన్ని నియంత్రించేందుకు బస్సులను ఉచితంగా నడిపేందుకు ఆర్టీసిని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్టీసి అధికారులు త్వరితగతిన బస్సులను ఉచితంగా తిప్పేందుకు ముందుకు రావడంతో కృతజ్ఞతలు తెలిపారు.

## తమిళనాడు చోరీ కేసులో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరెస్ట్

**తిరుమల,జూన్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇటీవల తిరుపతి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసులు అక్రమకేసుల్లో ఇరుక్కుపోతున్నారు. మొన్నటికిమొన్న తిరుపతి ఏఆర్ కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్ గంజాయి అక్రమరవాణా చేస్తూ తెలంగాణ పోలీసులకు పట్టుబడి విధుల నుండి తొలగింపు వేటుకు గురయ్యారు. తాజాగా తమిళనాడులో ఓ ఇంట్లో దోపిడీయత్నంకేసులో తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పేరు అక్కడి నిందితులు వెల్లడించడంతో తమిళనాడు పోలీసులు అరెస్టుచేయడం సంచలనంగా మారింది. తిరుమలలో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఎంతో నిజాయతీ, క్రమశిక్షణకు పేరుగా ఉన్న పోలీసుశాఖలోని ఎస్‌పిఎఫ్ విభాగం తిరుమలలో ఆలయంభద్రత, క్యూలైన్ల భద్రత విధుల్లో నిమగ్నమవుతారు. ఈ సమయంలో తమిళనాడుకు చెందిన కొందరు నేరస్తులు శక్తివేల్, ఇలవరసన్, శాంతికుమారితో కలసి ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల అరుణ్‌కుమార్ తమిళనాడు వానియంబాడి సమీపంలోని తోళ్ళపరిశ్రమ యజమాని ఇంతియాజ్ ఇంట్లో దోపిడీయత్నం జరిగింది. వ్యాపారి ఇంట్లో ముసుగులు ధరించి దోపిడీకి పాల్పడిన కేసులో కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు గుర్తించారు. పట్టుబడిన తమిళనాడు నిందితులు కానిస్టేబుల్ పేరు కూడా వెల్లడించడంతో బుధవారం రాత్రి తమిళనాడు వేలూరు పోలీసులు తిరుమలకు చేరుకుని అరుణ్‌కుమార్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు. గురువారం ఉదయం ఆ విభాగంలో ఇదీ సంచలనంగా మారింది. వ్యాపారవేత్త ఇంట్లోకి పనిమనిషి శక్తివేల్ సహాయంతో ప్రవేశించిన ఇంతియాజ్, యజమాని భార్య సబితా కుల్బుమ్‌ను బంధించి దోపిడీ యత్నానికి పాల్పడ్డారు. తప్పించుకున్న బాధితుని భార్య చుట్టుపక్కలవారికి, స్థానికులకు గట్టిగాకేకలతో చెప్పడంతో నిందితులు అక్కడ నుండి పరారయ్యారు. ఇంతియాజ్ ఫిర్యాదు మేరకు ఇంట్లోని సిసిపుటేజ్ ఆధారాలతో పనిమనిషి శక్తివేల్‌ను అనుమానించి విచారణ చేపట్టారు. విచారణలో స్థానికుడు ఇలవరసన్, తిరుపతికి చెందిన శాంతికుమారి, కానిస్టేబుల్ అరుణ్‌కుమార్ పాత్ర ఉందని నిర్ధారించారు. దీంతో ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్‌ను అరెస్టుచేసి తీసుకెళ్ళారు.అతనిపై శాఖాపరమైన చర్యలకు ఆదేశించినట్లు ఇన్‌ఛార్జి తెలిపారు.

# జస్టిస్ వర్మ ఇంట్లో కరెన్సీ కట్టలు నిజమే



## నివేదిక సమర్పించిన ముగ్గురు జడ్జిల కమిటీ

## సిజెఐ ఆరోపణలు నిజమేనన్న నివేదిక

## విధులనుంచి వర్మ తొలగింపునకు దొరికిన ఆధారాలు చాలని వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 19:** జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధారించింది. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్‌లోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్‌వర్మ లేదా అతని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడి నుంచి తొలగించడమే బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబ సభ్యుల స్టోరూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు, లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకుని సిజెఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక పేర్కొంది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది. జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజుల పాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఓ సాక్షి మాట్లాడుతూ 'నేను ఆ గదిలోకి వెళ్లాను. అక్కడ కుడివైపు నేలపై రూ.500 నోట్ల కట్టలు భారీగా పడున్నాయి. షాకైపోయాను. నా జీవితంలో నేలపై అంత మొత్తం సొమ్ము పడి ఉండటానిన చూడలేదు' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేట్ కార్యదర్శి రాజేందర్‌సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్‌సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

ఈయేడాది మార్చి14న ఢిల్లీలోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధృవీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీం కోర్టుకు అందించింది.




# దెబ్బతిన్న బ్లాక్ బాక్స్

## డేటా విశ్లేషణ కోసం విదేశాలకు తరలింపు

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం కేసు

**న్యూఢిల్లీ, జూన్19:** గుజరాత్‌లో ఇటీవల జరిగిన ఘోర విమాన ప్రమాదం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన ఎయిరిండియా విమానం కొద్దిసేపటికే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ విమానానికి సంబంధించిన అత్యంత కీలకమైన బ్లాక్‌బాక్స్ ప్రమాదంలో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులోని డేటాను విశ్లేషించేందుకు దాన్ని విదేశాలకు పంపించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ సమాచారాన్ని అధికార వర్గాలు తెలిపినట్లు పలు మీడియాల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రమాదం అనంతరం స్థానిక బిజె వైద్య కళాశాల భవనంపై నుంచి అధికారులు దీన్ని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రమాద సమయంలో అది దెబ్బతిన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతో దాని నుంచి మెరుగైన సమాచారం రాబట్టేందుకు అమెరికాలోని వాషింగ్టన్ డిసిలోని జాతీయ రవాణా భద్రతా బోర్డుకు పంపే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. యూఎస్‌కు పంపే సమయంలో ప్రొటోకాల్స్ పాటించడంతో పాటు భారత్‌కు చెందిన అధికారుల బృందం కూడా బ్లాక్‌బాక్స్‌తో పాటు వెళుతుందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఈ నెల 12న లండన్ వెళ్లేం దుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకిఎగిరిన వెంటనే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణ ికులతో సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయారు. విమాన ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు బ్లాక్‌బాక్స్ లోని సమాచారం కీలకం. దీని నుంచి సమాచారం రాబట్టేందుకు నిపుణులు నిమగ్నమయ్యారు.



# ఆస్పత్రినుంచి సోనియా డిశ్చార్జ

**న్యూఢిల్లీ, జూన్ 19:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఈ నెల 15న ఢిల్లీలోని సర్‌గంగారామ్ అస్పత్రిలో చేరిన విషయం విదితమే. నాలుగు రోజులుగా చికిత్స పొందిన సోనియాగాంధీ ఆరోగ్యం మెరుగుపడటంతో గురువారం డిశ్చార్జి అయ్యారు. ప్రస్తుతం సోనియాగాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని, డిశ్చార్జి చేసినట్లు ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. కాగా, ఉదర సంబంధిత సమస్యలతో సోనియాగాంధీ ఆదివారం రాత్రి ఢిల్లీలోని ఆస్పత్రిలో చేరారు. ఈ నెల 9న ఇదే ఆస్పత్రిలో సోనియా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న సోనియా గాంధీకి వైద్యులు చికిత్స అందించారు.

# బిన్‌లాడెన్‌ను అప్పడే మరచిపోయారా?

## మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందుపై శశిథరూర్

**న్యూఢిల్లీ, జూన్ 19:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్రం విమర్శలు గుప్పించారు. ఒసామా బిన్‌లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాక్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు. 'వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై దాడిలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ అమెరికా ప్రజలు మాత్రం అంత తొందరగా మరిచిపోలేరు. ఇటువంటి వ్యక్తి దొరికేవరకు.. ఓ ఆర్మీ క్యాంపుదగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరు' అని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

**భిన్నాభిప్రాయాలు నిజమే : థరూర్**

కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోడీని కలిసిన సందర్భంలో పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు.



# ప్రమాద బాధితకుటుంబాలకు క్షమాపణలు చెపుతున్నా!

## టాటాచరిత్రలోనే ఇలాంటి ప్రమాదం జరగలేదు..

## ఎయిరిండియా ఛైర్మన్, టాటా అధినేత చంద్రశేఖరన్

**న్యూఢిల్లీ,జూన్ 19:** అహ్మదాబాద్‌లో గత గురువారం ఎయిరిండియా విమానం కుప్పకూలిన దురదృష్టకర సంఘటనపై టాటా సన్స్, ఎయిరిండియా ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోర ప్రమాదంలో 279 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయనదిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, బాధిత కుటుంబాలకు హృదయపూర్వక క్షమాపణలు తెలిపారు. లండన్‌కు బయల్దేరిన డ్రీమ్‌లైనర్ ఏఐ171 విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాల్లోనే ఒక భవనంపై కూలిపోయిన విషయం తెలిసిందే. టాటా సంస్థ నడిపే విమానయాన సంస్థలో ఈ ప్రమాదం జరిగినందుకు తీవ్రంగా చింతిస్తున్నాను. ఈ సమయంలో బాధిత కుటుంబాలకు అండగాఉంటాం. వారికి అవసరమైన సాయాన్ని అందించేందుకు కంపెనీ కట్టుబడి ఉంది. ఈ ఘటనకుగానూ బాధిత కుటుంబాలకు హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రాథమిక స్థాయి విచారణ ఫలితాలు వెలువడటానికి సుమారు ఒక నెల సమయం పట్టవచ్చని ఆయన అంచనా వేశారు. విమానం అత్యంత భద్రతా ప్రమాణాలతోనే కార్యకలాపాలు సాగిస్తోందని, ఇటీవలే నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సాంకేతిక లోపాలు బయటపడలేదని ఆయన వివరించారు. ప్రమాదానికి గురైన ఏఐ171 విమానానికి మంచి సేఫ్టీ రికార్డు ఉందని చంద్రశేఖరన్ తెలిపారు. విమానం కుడివైపున ఉన్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే, అంటే 2025 మార్చి నెలలో ఓవర్‌హాలింగ్ సమయంలో అమర్చాం. ఎడమవైపు ఇంజిన్‌కు చివరిసారిగా 2023 జూన్‌లో నిర్వహణ పనులు చేపట్టారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం దానికి 2025 డిసెంబర్‌లో నిర్వహణ చేపట్టాల్సి ఉందని ఆయన వివరించారు. అంతేకాకుండా విమానాన్ని నడిపిన పైలట్లు కూడా అత్యంత అనుభవజ్ఞులని ఆయన స్పష్టం చేశారు.



# స్టూడెంట్ వీసా జారీ ప్రక్రియ షురూ

## అయితే సోషల్ మీడియా వెట్టింగ్ తప్పదు!

**వాషింగ్టన్,జూన్ 19:** అమెరికాలో ఉన్నతవిద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇందుకోసం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలుకలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను పబ్లిక్‌గా మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది మే నెలాఖరునుంచి ప్రపంచవ్యాప్తంగాఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీ ప్రక్రియలో భాగంగా సోషల్ మీడియా ఖాతాల పరిశీలనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నందునే ఈ విరామం తీసుకున్నామని అప్పట్లో విదేశాంగ శాఖ పేర్కొంది. తాజాగా ఈ సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది. సోషల్ మీడియా వెట్టింగ్ అంటే వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులకు అనుమతి ఇవ్వవచ్చా లేదా అనే విషయాన్ని అంచనా వేయడానికి వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను, ముఖ్యంగా సోషల్ మీడియా పోస్టులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయడం. ఉదాహరణకు ఒక విద్యార్థి తన సోషల్ మీడియా ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లు గుర్తిస్తే, ఆ వ్యక్తిని మరింతలోతుగా పరిశీలిస్తారు. వారి వల్ల అమెరికా దేశ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని నిర్ధారించుకున్న తర్వాతే ఆ విద్యార్థికి దేశంలోని విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతిస్తూ స్టూడెంట్ వీసా మంజూరు చేస్తారు. ఈ ప్రక్రియ ద్వారా దేశ భద్రతకు ప్రాధాన్యతనిస్తూనే, అర్హులైన విద్యార్థులకు అవకాశం కల్పించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది.

# కెంపెగౌడ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదరింపు

**బెంగళూరు,జూన్ 19:** బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తి నుంచి వచ్చిన ఓ ఈమెయిల్ సందేశంతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ అంతటా విస్తృత తనిఖీలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, బుధవారం రాత్రి విమానాశ్రయ భద్రతా విభాగానికి ఒక ఈమెయిల్ అందింది. అందులో, తాను ఒక ఉగ్రవాదినని పేర్కొన్న దుండగుడు, ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో రెండు శక్తివంతమైన బాంబులు అమర్చినట్లు తెలిపాడు. అంతేకాకుండా, విమానాశ్రయంలోని టాయిలెట్ పైపులో మరో పేలుడు పరికరాన్ని కూడా పెట్టినట్లు హెచ్చరించాడు. ఈ సమాచారం అందుకున్న వెంటనే భద్రతా అధికారులు అత్యంత వేగంగా స్పందించారు. తక్షణమే బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లనురంగంలోకి దించి, విమానాశ్రయం నలుమూలలా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంటల తరబడి సాగిన ఈ ముమ్మర గాలింపు చర్యల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులుగానీ లభించలేదు. దీంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం, ఇది కేవలం ఆకతాయిల పనిగా, నకిలీ బెదిరింపుగా అధికారులు నిర్ధారించారు.

# ఆంగ్లంలో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి



## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, జూన్ 19:** విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఎఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్‌షా మాట్లాడారు.

'ఈదేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడేరోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీ యులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందు కోసం ప్రయత్నం చేయాలి' అని అమిత్‌షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలే మన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఎఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర సర్వీసు ఉద్యోగులకు ఇచ్చే శిక్షణలో మార్పు ఎంతో అవసరమని అన్నారు.

# కర్ణాటక ఇళ్ల పథకాల్లో మైనారిటీ రిజర్వేషన్లు పెంపు



**బెంగళూరు, జూన్ 19:** వివిధ రాష్ట్ర ప్రభుత్వ ఇళ్ల పథకాలకు సంబంధించి మైనారిటీలకు అమలవుతున్న రిజర్వేషన్లను 10 శాతం నుంచి 15 శాతానికి పెంచనున్న ప్రతిపాదనలకు కర్ణాటక మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశం తర్వాత మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ తెలిపారు. పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మైనారిటీల్లో ఇళ్లు లేని వాళ్లలో అసమానతలను దృష్టిలో ఉంచుకుని రిజర్వేజన్ల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందన్నారు. ముఖ్యంగా కర్ణాటకలోని మైనారిటీలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉందని హెచ్.కె.పాటిల్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం మైనారిటీ రిజర్వేషన్లకు సంబంధించి ఇంతకు ముందే మార్గదర్శకాలను జారీ చేందని, అందులో మైనారిటీల కోసం 15 శాతం రిజర్వేషన్లు కల్పించారని, కర్ణాటక ప్రభుత్వం వాటిని అనుసరిస్తున్నదని న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ గుర్తుచేశారు. తమరాష్ట్రంలో మైనారిటీలు ఇళ్ల పథకాల్లో రిజర్వేషన్ కోటా పెంచాలని ఎప్పటి నుంచో కోరుతున్నారని ఆయన అన్నారు,

# దరఖాస్తుచేసిన 15రోజుల్లోనే ఓటరు కార్డు

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ జూన్ 19:** ఓటర్ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దరఖాస్తు చేసుకున్న వారికి కేవలం 15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులను అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొత్త కార్డు లేదా మార్పులు చేర్పులు చేసిన కార్డు పొందడానికి నెల రోజులకు పైగా సమయం పడుతుండగా, ఈ నూతన విధానంతో ఆ జాప్యం తగ్గనుంది.

ఈ కొత్త విధానం ప్రకారం, కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న వారికి, అలాగే తమ ఓటర్ కార్డులోని వివరాలలో మార్పులు కోరిన వారికి ఇది వర్తిస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కార్డు తయారీ నుంచి ఓటరు చేతికి అందే వరకు ప్రతి దశను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఇఆర్ఓ) స్థాయి నుంచి పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేసేంత వరకు రియల్‌టైమ్ ట్రాకింగ్ చేయనున్నట్లు పోల్ అథారిటీ తెలిపింది.

# ఉత్తమ స్కూళ్ల పోటీలో భారత్

## హార్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, యుపి నుంచి పోటీపడుతున్న పాఠశాలలు



**లండన్, జూన్19:** ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులకు సంబంధించి వివిధ కేటగిరీల్లో తుది పది స్థానాల్లో నిలిచిన విద్యాసంస్థల్లో నాలుగు భారతీయ పాఠశాలలకు చోటు లభించింది. ఈ మేరకు ఉత్తమ ఉపాధ్యాయులను ఆకర్షించడానికి, నిలబెట్టుకోవడానికి సహాయపడేందుకు ఉద్దేశించిన 'విధి నిర్వహణకు ఉత్తమ పాఠశాల' సభ్యత్వం కోసం హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి నాలుగు పాఠశాలలు పోటీదారులుగా నిలిచాయి. ఈ యేడాది అక్టోబరులో ఇందుకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా విజేతలను ప్రకటిస్తారు. బ్రిటన్ కేంద్రంగా పనిచేసే 'టి4 ఎడ్యుకేషన్' అనే సంస్థ కొవిడ్ మహమ్మారి నేపథ్యంలో తరగతి గదుల్లో, వెలుపల జీవితాలను మార్చుతున్న పాఠశాలలకు ఓ వేదిక సృష్టించడమే లక్ష్యంగా 'ప్రపంచ ఉత్తమ పాఠశాల బహుమతులు' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సమాజ భాగస్వామ్యం, పర్యావరణ కార్యాచరణ, నవకల్పన, ప్రతికూలతను అధిగమించడం, ఆరోగ్యకర జీవితాలకు మద్దతుగా నిలవడం వంటి 5 విభాగాల్లో ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయనున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ స్కూల్ ఆరోగ్యకర జీవితాలకు మద్దతు విభాగంలో, మహారాష్ట్రలోని పుణె సమీపంలో ఖేడ్ తాలూకా జలిందర్ నగర్‌లోని జెడ్పీ స్కూల్, సమాజ భాగస్వామ్యం విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, కర్ణాటక రాజధాని బెంగళూరులోని జెపి నగర్ ఎక్యా స్కూల్, నవకల్పన విభాగంలో, వారణాసిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పర్యావరణ కార్యాచరణ విభాగంలో తుది పది పోటీదారుల జాబితాలో నిలిచాయి.

వీటితోపాటు కమ్యూనిటీ ఛాయిస్ విభాగంలో ఓ బహుమతి ఉంటుంది. పురస్కారాలకు సంబంధించి 5 విభాగాల్లో తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలలకు కలిపి ఓటింగ్ నిర్వహించి 'సమాజ ఎంపిక' విభాగంలో ఓ పాఠశాలకు పురస్కారం అందిస్తారు. ఇందుకు సంబంధించి ఈ వారంలోనే ఓటింగ్ ప్రక్రియ మొదలవనుంది. మరోవైపు, ఈ పోటీలోని విజేతలు, తుదిజాబితాలో చోటు సంపాదించిన 50 పాఠశాలల ప్రతినిధులను ఈ ఏడాది నవంబరు 15, 16 తేదీల్లో దుబాయ్‌లోని అబుదాబిలో జరిగే ప్రపంచ పాఠశాలల సదస్సుకు ఆహ్వానిస్తారు.

# బలవంతపు బాల్య వివాహం రద్దు కోరుతున్న బాలికకు రక్షణ కల్పించాలి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జూన్ 19:** బలవంతపు బాల్య వివాహాన్ని రద్దు చేయాలని కోరుతున్న బాలికకు రక్షణ కల్పించాలని బీహార్ డిజిపి, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ ప్రాణాలకు ముప్పు ఉందని బాలిక, ఆమె స్నేహితురాలు భయపడుతున్నందున అధికారులు వారికి అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందించాలని జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం తెలిపింది. గత ఏడాది డిసెంబర్ 9న తనకు బలవంతపు వివాహం చేశారని, అప్పటికి తన వయసు పదహారున్నర సంవత్సరాలేనని సుప్రీం కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో బాలిక పేర్కొంది. అప్పటికి పదోతరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్నానని తెలిపారు. చదువు కొనసాగించటానికి అత్తింటివారుతొలుత అంగీకరించినప్పటికీ ఆ తర్వాత సహకరించలేదని, బిడ్డను కనాలని బలవంతం పెట్టారని ఆరోపించారు. పెళ్లికి భారీగా డబ్బు ఖర్చు అయిందని చెబుతూ కాపురం చేయాల్సిందేనంటూ భర్త, అత్తమామలు భయపెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తనను పుట్టింటికి పంపించడానికి నిరాకరించారని తెలిపారు. సివిల్ కాంట్రాక్టర్ అయిన భర్తకు 32 ఏళ్ల వయసు ఉంటుందని, తమ పుట్టింటి వారు ఆయనకు డబ్బు బకాయి పడటంతో ఈ వివాహం చేశారన్నారు. తనకు చదువుకుని ఉపాధ్యాయ లేదా న్యాయవాద వృత్తిని చేపట్టాలని ఉందని వివరించారు. బాల్య వివాహాన్ని రద్దు చేయడంతో పాటు అందుకు కారణమైన భర్త, అత్తింటివారిని శిక్షించాలని కోరారు. ఆమె పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం కేసు విచారణకు అంగీకరించింది. బీహార్ ప్రభుత్వం, ఆమె భర్త, అత్తమామల సమాధానాన్ని జులై 15వ తేదీలోగా తెలియజేయాలని ఆదేశించింది.

# 'పెద్ది' ఫస్ట్ షాట్ గ్లింప్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో పెద్ది భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే చిత్రం యూనిట్, విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ బ్లాక్‌ను పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో భారత సినిమా చరిత్రలో ఎన్నడూ లేనంత అద్భుతమైన యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుగుతోంది. ఇది ఇండియన్ యాక్షన్ సినిమాల ప్రమాణాలను పెంచేలా ఉన్న హైఆక్టేన్, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ట్రైన్ ఎపిసోడ్. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అద్భుతంగా సెట్స్‌ని డిజైన్ చేశారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం రూపొందించిన సెట్స్ కన్నులకు పండుగగా ఉండబోతున్నాయి. ఈ ఎపిసోడ్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనుంది. పుష్ప 2 వంటి చిత్రాల్లో తనవర్కింగ్ స్టయిల్‌తో ఆకట్టుకున్న నబాకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ సీక్వెన్స్‌కు కొరియోగ్రఫీ వహిస్తున్నారు. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్‌కి ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం పలు హై ప్రొఫైల్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన, ఈ చిత్రంలోనే అత్యంత భారీగా రూపుదిద్దుకున్న యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారు.

# డిఫరెంట్ మూవీ 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్ ఛేంజర్‌గా నిలవబోతోంది. కుబేర తెలుగు, తమిళం,హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది. ఈ సందర్భంగా కింగ్ నాగార్జున విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. **కుబేర లాంటి మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేయడానికి కారణం?** మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకు ముందు కూడా నేను చాలా సినిమాలు చేశాను. నాన్న(ఏఎన్ఆర్) ఎన్టీఆర్, కృష్ణ, శోభన్ బాబు.. ఇలా అంతమంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని ఎప్పటి నుంచో ఉండేది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన సినిమాలు నాకు బాగా ఇష్టం. ఆయన కథల్లో సోషల్ రెలివెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్‌గానే ఉంటాయి. అద్భుతమైన పాటలు ఉంటాయి. **కుబేరలో ఉన్న యూనిక్ పాయింట్ ఏమిటి?** కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్‌కి ఈ పాయింట్ మైండ్‌లో ఎప్పటినుంచో ఉంది.



నాగార్జున

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్. సిబిఐ ఆఫీసర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాను. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. నా క్యారెక్టర్‌లో చాలాషేడ్స్ వుంటాయి. శేఖర్ నా క్యారెక్టర్‌ని చాలా అద్భుతంగా రాశారు. షటిల్ పెర్ఫార్మెన్స్‌కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. **శేఖర్ మీ ఇమేజ్‌కి తగ్గట్టు స్క్రిప్ట్ లో ఏమైనా మార్పులు చేశారా?** లేదండి. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మారిస్తే చెడిపోతుంది. **మీ ఫ్యామిలీలో దాదాపుగా అందరూ శేఖర్ కమ్ములతో చేశారు కదా.. ఆయన స్టైల్ గురించి ముందుగా ఎవరినైనా అడిగారా?** చైతన్యని అడిగాను. ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని చెప్పాడు. **ఇప్పుడు వరకు మీరు చేసిన క్యారెక్టర్ అన్నిటిలో కుబేరలో క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉంటుందా?** ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్... అవన్నీ కూడా కొత్తగా ఉంటాయి. శేఖర్ కమ్ముల స్టైల్‌లో ఉంటాయి. సినిమాని దాదాపుగా రియల్ లొకేషన్స్‌లోనే షూట్‌చేశాం. తిరుపతి, ముంబై, గోవా, బ్యాంకాక్ ఇలా అన్ని బిగ్ రియల్ లొకేషన్స్‌లో.

# హైదరాబాద్‌లో 'తెలుసు కదా' చివరి షెడ్యూల్



స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా తెలుసు కదాతో అలరించబోతున్నారు. ఈ మూవీతో ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా డెబ్యూ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.

ఈ మూవీ చివరి షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చివరి షెడ్యూల్ జరుగుతోంది. సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టిలపై కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దీనితో సినిమా మొత్తం ప్రొడక్షన్ పూర్తవుతుంది. సైమల్టేనియస్‌గా సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ నెలలో ఈ సినిమా మొదటి పాటను విడుదల చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించాలని టీం ప్లాన్ చేస్తోంది. ఈచిత్రానికి ఎస్.థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. తెలుసు కదా మనసు హత్తుకునే కథ. ఇది లవ్, పర్సనల్ గ్రోత్, రిలేషన్షిప్స్ మధ్య సాగుతుంది. అద్భుతమైన ఎమోషన్, హ్యూమర్‌తో ప్రేక్షకులని అలరించబోతోంది.

# 'ఉప్పుకప్పురంబు' ట్రైలర్

భారతదేశపు అత్యంత ప్రియ మైన వినోదాల గమ్యస్థానం, ప్రైమ్ వీడియో రెండవ తెలుగు ఒరిజినల్ చిత్రము, నిరంకుశాధికార ప్రభుత్వము ద్వారా మరణించిన వారి సంఖ్య పెరిగిపోయిన కారణముతో శ్మశానములో చోటు తక్కువ అయిన ఒక దక్షిణ భారత పల్లె టూరులో చిత్రీకరించబడిన వ్యంగ్య హాస్యభరిత చిత్రము, ఉప్పు కప్పురంబు యొక్క ట్రెయిలర్‌ను విడుదల చేసింది. ఎల్లనార్ ఫిల్మ్స్ ప్రై లి. బ్యానర్‌పై రాధిక లావూ నిర్మించిన మరియు అని. ఐ.వి. శశి, దర్శకత్వం వహిం చిన మరియు వసంత్ మరింగంటి రచించిన ఈ రాబోయే చిత్రములో సుహాస్, జాతీయ అవార్డు గెలుచు కున్న నటి కీర్తి సురేష్ ప్రధానపాత్రలు పోషించగా, బాబు మోహన్, శత్రు, మరియు తాళ్ళూరి రామేశ్వరి ఇతర కీలక పాత్రలలో నటించారు. ఉప్పుకప్పురంబు చిత్రము భారతదేశము మరియు ప్రపంచవ్యాప్తంగా 240దేశాలు, భూభాగాలలో జులై 4న ప్రైమ్ వీడియోపై ప్రీమియర్‌గా ప్రత్యేక ప్రసారానికి సిద్ధంగాఉంది. తెలుగు భాషలో మరియు హిందీ, తమిళం, మళయాళం మరియు కన్నడ భాషలలో డబ్బింగ్ మరియు ఇంగ్లీష్‌తో కలిపి 12 భాషలలో సబ్ టైటిల్స్‌తో ప్రసారంఅవుతుంది. 1990 ప్రారంభములో సెట్ చేయబడిన ఈ చిత్ర కథ, చిట్టి జయపురం అనే పల్లెటూరిలో ప్రారంభం అవుతుంది. ఈ పల్లెటూరు ఒక చిత్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉంటుంది. ఈ ఊరిలో మరణించినవారిని పూడ్చి పెట్టటానికి చోటు లేదు. కొత్తగా నియమిం చబడిన, ఆదర్శవంతురా లైన గ్రామాధికారి, అపూర్వ (కీర్తి సురేష్) పదవి చేపట్టినప్పుడు ఒక మహిళ అధికారములో ఉండడం జీర్ణించుకోలేని స్థానికులు ఆమెను



అపహాస్యం చేస్తూ ఉంటారు. సమస్యలను పరిష్కరించాలని నిర్ణయిం చుకున్న ఆమె, ఆ ఊరి కాటికాపరి అయిన చిన్న (సుహాస్) సహాయం కోరుతుంది. కాని వీరి ఉద్దేశాలు ఊరిలో గందరగోళాన్ని రేకెత్తిస్తాయి. శ్మశానములో స్లాట్ బుక్ చేసుకోవడానికి లక్కీ డ్రా నుండి పెరుగుతు న్న గ్రామీణ నాటకము వరకు, ఈట్రెయిలర్ చమత్కారం, హాస్యం, భావోద్వేగాల రోలర్ కోస్టర్‌ను అందిస్తుంది. ఈ ట్రెయిలర్ సామాజిక వ్యంగ్యముతో ఊహించని గందరగోళాన్ని సృష్టించే ఒక ప్రపంచములోకి తొంగి చూస్తుంది. ఈ ఉప్పుకప్పురంబు కథ యొక్క వ్యంగ్య మరియు హృద్యమైన సమ్మేళనము నన్ను ఆకట్టుకుంది అని కీర్తి సురేష్ తెలిపారు. తన పాత్ర గురించి మాట్లాడుతూ, ఆమె ఇలా చెప్పుకొచ్చారు, అపూర్వ అనేది ఒక భిన్నమైన పాత్ర.





# 'రాజా సాబ్'తో టాలీవుడ్‌లోకి మాళవిక ఎంట్రీ

బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్‌తో టాలీవుడ్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. రాజా సాబ్ టీజర్‌కు మాళవిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. రాజా సాబ్ టీజర్‌కు వస్తున్న రెస్పాన్స్‌తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు ఆమె తెలిపింది. ప్రభాస్‌ను ఫస్ట్ టైమ్ సెట్స్‌లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్‌గా తాను ఫీలైనట్లు మాళవిక తెలిపింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని ఆమె పేర్కొంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాజా సాబ్ సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.



# '8 వసంతాలు' ఎమోషన్స్ డీప్‌గా కనెక్ట్ అవుతాయి..

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన 8 వసంతాలు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **మను సినిమా తర్వాత ఆరేళ్ల గ్యాప్ వచ్చింది కదా... ఇంత టైం పట్టడానికి కారణం?** కొన్ని కథలపై వర్క్ చేశాను. అయితే 8 వసంతాలు మెయిన్ ప్రాయారిటీ. స్త్రీ కోణంలోకి వెళ్లి ఆ సున్నితత్వాన్ని పట్టుకోవడానికి, కథ రాయడం కంటే స్త్రీ దృక్కోణాన్ని డెవలప్ చేసుకోవడానికి ఎక్కువ టైం పట్టింది. ఒక బలమైన



డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి

స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్‌తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది. **ఇంత బరువైన పాత్ర కోసం అనంతిక సునీల్‌కుమార్‌ను ఎంపిక చేయడానికి కారణం?** నేను రాసుకున్న పాత్రకు అనంతిక పర్ఫెక్ట్ యాప్ట్. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్స్ వచ్చు. తను ఈ పాత్రను ఎలా చేస్తుందో అనే డౌట్ ఎప్పుడూ లేదు. తను చక్కగా తెలుగు మాట్లాడుతుంది. శుద్ధి అయోధ్య పాత్రకు పూర్తి న్యాయం చేసింది. **టీజర్, ట్రైలర్‌లో వాడిన భాష, కవిత్వం ఇప్పటి జెన్‌జీ ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుందా?** మేము గ్రాంధికం వాడలేదు. ప్రేమంటే మనం చేరాల్సిన గమ్యం కాదు, చేయాల్సిన ప్రయాణం అని ఓ డైలాగ్ ఉంది. ఇందులో గమ్యం, ప్రయాణం పేర్లతో సినిమాలు వచ్చాయి. మేము కొత్తగా తీసుకొచ్చినవి ఏమీ లేవు. సినిమాలో రెండు పాత్రలు కూడా రచయితలే. ఆ పాత్రలు సహజసిద్ధంగా అలానే మాట్లాడుతాయి. భాషను బ్రతికించే శక్తి సినిమాకే ఉంది. సినిమాకి ఒక పవర్ ఉంది. ఎవరో ఒకరు ఆ భాష చూసి ఇష్టాన్ని పెంచుకోవచ్చు. నేను ఒక ప్రయత్నం చేశాను. ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఎంతోమంది అభినందిస్తూ మెసేజులు చేస్తున్నారు. **8 వసంతాలు ట్రైలర్ చూసిన తర్వాత రెండు ప్రేమకథలు కనిపించాయి... ఇవి కాకుండా ఇంకా ఎలాంటి ఎలిమెంట్స్ చెప్పబోతున్నారు?** ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన డిగ్నిటీ కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తను మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా ఎక్స్‌ప్లోర్ చేయాలని అనుకున్నాను. దానికి తోడు గురుశిష్య పరంపరను చూపించాలనుకున్నాను.

# 'పాపా' చిత్రానికి ప్రేక్షకుల నీరాజనం

ఈనెల 13న ప్రేక్షకుల ముందుకు వచ్చిన పాపా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు డైనమిక్ లేడీ ప్రొడ్యూసర్ శ్రీమతి నీరజ కోట. తమిళంలో సంచలన విజయం సాధించిన దాదా చిత్రాన్ని జె.కె.ఎంటర్టైన్మెంట్ పతాకంపై తెలుగులో పాపా పేరుతో అనువదించారు నీరజ. ఈ చిత్రానికి ప్రేక్షకులు నీరాజనం పడుతుండడం పట్ల ఆమె హర్షాతిరేకం వ్యక్తం చేశారు. కవిన్ అపర్ణాదాస్ జంటగా భాగ్యరాజా, విటివి గణేష్ కీలక పాత్రల్లో రూపొంది తమిళంలో వసూళ్ల వర్షం కురిపించిన ఈ చిత్రానికి గణేష్.కె.బాబు దర్శకత్వం వహించారు. హైదరాబాద్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తున్న సంధ్య థియేటర్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నీరజ కోట మాట్లాడారు. ఇంత మంచి చిత్రంతో సినిమా నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టడం చాలా గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. సినిమా చూస్తున్నవారంతా స్ట్రెయిట్ సినిమా చూస్తున్నట్లుగా ఉందని చెబుతుంటే, ఈ సినిమా కోసం తాము పడిన కష్టమంతా మర్చిపోయేట్టు చేస్తోందని తెలిపారు. జెన్.మార్టిన్ సంగీతం, ఎలిల్ అరసు ఛాయాగ్రహణం.. ముఖ్యంగా గణేష్ బాబు దర్శకత్వం పాపా విజయంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని నీరజ అన్నారు. కవిన్ అపర్ణాదాస్‌ల మధ్య కెమిస్ట్రీ, కాన్ఫ్లిక్ట్ అందరినీ కట్టిపడేస్తోందని ఆమె వివరించారు. ఈ సినిమా విజయం ఇస్తున్న ఉత్సాహంతో త్వరలో ఒక స్ట్రెయిట్ సినిమా ప్లాన్ చేస్తున్నామని నీరజ ప్రకటించారు. ఈ సక్సెస్ మీట్‌లో.. ఎన్నారై శశికాంత్, ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో 236 థియేటర్లలో విడుదల చేసిన ఎమ్.జి.ఎమ్ మూవీస్ ఎమ్.అచ్చిబాబు, ప్రముఖ ఆర్జే లక్ష్మీ పెండ్యాల, బిజినెస్ కోఆర్డినేటర్ నారాయణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ పాల్గొని, పాపా వంటి హార్ట్ టచ్చింగ్ ఫిల్మ్ తెలుగు ప్రేక్షకులకు అందించిన నీరజ కోటను అభినందించారు.



# 'సోలో బాయ్' ట్రైలర్ లాంచ్

సెవెన్ హిల్స్ బ్యానర్‌పై వేణుదారి బేబీ నేహశ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా నటిస్తుండగా పసుపులేటి రమ్య, శ్వేత అవస్తి తనతో జంటగా నటించారు. పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రం ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజిని వర్మ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి త్రిలోక్ సిద్దు సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జుడా సంధ్య చిత్రానికి సంగీతం అందించారు. జులై 4వ తేదీన వెండి ధరపై ప్రేక్షకులను పలకరించనున్న సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్ విడుదల చేయడం జరిగింది. అయితే ఇటీవలే భారతదేశ రక్షణాదనం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో అమరుడైన తెలుగు జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మురళి నాయక్ తల్లిదండ్రులు మాట్లాడుతూ, మేము ఎంతో పేద కుటుంబం నుండి వచ్చాము. మాకు ఉన్న ఒక్క కొడుకు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. మా కొడుకు ఈరోజు మాకు దూరమైనప్పటికీ గౌతమ్ లాంటి మరొక కొడుకు మాకు దొరికాడు అనుకుంటాము. గౌతమ్ మాట్లాడుతుంటే మా అబ్బాయి మాట్లాడుతున్నట్లే ఉంది. అందుకే నేడు వేరే పని ఉన్నా కూడా కేవలం ఈ చిత్రం కోసం వచ్చాము. గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తూ రాబోతున్న ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, చిత్ర ట్రైలర్ ఎంతో బాగుంది. చాలా మంచి విజువల్స్ కనిపించాయి. సాధారణంగా ఎవరైనా కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమంలోకి వచ్చినప్పుడు ప్యాషన్ తో వచ్చాము అంటారు కానీ ఒకటి రెండు సినిమాలు తీసిన తర్వాత వెళ్ళిపోతారు. కానీ సతీష్ అలా వెళ్ళిపోయేవాడు కాదు. ప్రస్తుత రోజులలో ఏదైతే మంచి విజయం సాధిస్తుందో అదే పెద్ద సినిమా. అంతేకానీ ఇక్కడ చిన్న సినిమా అంటూ ఏమీ లేదు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ ఫ్రేమ్ సుధాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన చిత్ర బృందానికి నా కృతజ్ఞతలు. నా మొదటి సినిమా లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ కూడా ఇక్కడే ట్రైలర్ లాంచ్ చేసాము. చిత్రం మంచి విజయం సాధించింది. అలాగే సోలో బాయ్ చిత్రం కూడా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఓ సాధారణ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన సతీష్ సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో నిర్మాతగా మారారు. చిత్రానికి ఎంతో గొప్పవారు పాటల అందించారు. చిత్రానికి గౌతమ్ కూడా కొంత డబ్బు ఖర్చుపెట్టడం జరిగింది.



అలాగే మురళి నాయక్ కుటుంబాన్ని ఆహ్వానించినందుకు చిత్ర బంధాన్ని అభినందిస్తున్నాను అన్నారు. దర్శకుడు యాట సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా నమస్కారం. ముందుగా దేశ రక్షణ కోసం తన ప్రాణాలను నడిపించిన మురళి నాయక్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఎంతో చిన్న వయసులోనే తనకు వేరే ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వారిని కాదనుకుని మిలటరీకి వెళ్లి దేశం కోసం తన ప్రాణాలను అర్పించారు మురళి నాయక్. అటువంటి వ్యక్తిని ఈ దేశానికి అందించినందుకుగాను ముందుగా ధన్యవాదాలు అన్నారు.

# బుజ్జాయిలకు పోషకాల జావ

**పుట్టిన పాపాయికి ఆరు నెలల వరకూ తల్లిపాలే అన్నీ. ఇక ఆ తర్వాత నుంచీ వాళ్లకు పోషకాహారం ఏం ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? ఎన్నో ప్రశ్నలు.. రకరకాల రెడీమేడ్ ఉత్పత్తులూ పెట్టేస్తుంటారు కొందరు తల్లులు. కానీ అవి బుజ్జాయిల ఆరోగ్యానికి మేలు చేయవు. బదులుగా పోషకాల సమ్మేళనం..సూపర్‌ఫుడ్ అయిన రాగిజావను చంటి పిల్లలకు ఇవ్వమంటున్నారు నిపుణులు.**



పురాతన కాలంలో విరివిగా వాడే ఈ జావ మళ్లీ ఇప్పుడు పిల్లలకు సూపర్‌ఫుడ్‌గా ఎందుకు మారిందో తెలుసుకుందాం పదండి.

- ✦ పసిపిల్లల్లో జీర్ణవ్యవస్థ రోజురోజుకూ వృద్ధి చెందుతుంటుంది. అందుకే తేలిగ్గా జీర్ణమయ్యే ఈ రాగిజావను పిల్లలకు తాగించడం వల్ల పొట్టకు ఏ ఇబ్బందీ కలగదు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం రాకుండా నిరోధిస్తుంది. పైగా ఆకలీ పెరుగతుంది. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఎదుగుతారు.
- ✦ముఖ్మంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవ సరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- ✦ ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30 రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.
- ✦ కణాల అభివృద్ధికి ప్రొటీన్ చాలా అవసరం. రాగిలో అధికంగా ఉండే ప్రొటీన్ కండపుష్టిని పెంచుతుంది. పైగా మొలకెత్తించి చేసిన రాగిపిండిలో ప్రొటీన్ రెండు రెట్లు అధికంగా ఉంటుంది. ఇది పిల్లల్లో పోషకాహారలేమి రాకుండా అడ్డుకుంటుంది.
- ✦ ఇందులోని ఐరన్ రక్తహీనత రాకుండా నిరోధిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో పిల్లలకు దీన్ని ఇవ్వమని సూచిస్తున్నారు.
- ✦ రాగిజావలో ఉండే పోషకాలు, మంచి కొవ్వులు పిల్లలు ఆరోగ్యకరమైన బరువుతో ఎదగడానికి సహకరిస్తాయి.
- ✦ రాగుల్లోని యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని క్రమం తప్పకుండా ఇస్తే పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం లాంటివి రాకుండా ఉంటాయి.
- ✦ రాగిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నరాలను ప్రభావితం చేసి, మంచినిద్రను అందిస్తుంది. కాబట్టి వాళ్లు రాత్రుళ్లు బాగా నిద్రపోతారు.

ఎప్పుడు ఇవ్వొచ్చంటే... ఆరు నుంచి ఎనిమిది నెలల మధ్యలో పిల్లలకు రాగిజావ అలవాటు చేయొచ్చంటున్నారు నిపుణులు. ఈ సమయానికల్లా పిల్లల్లో చాలావరకూ తల నిలబెట్టడం, సపోర్టుతో కూర్చోవడం లాంటి మోటార్ స్కిల్స్ డెవలప్ అయి ఉంటాయి. కాబట్టి వాళ్లు ఆ రుచినీ, టెక్స్చర్‌నీ గ్రహిస్తారు. మొదట తక్కువ పరిమాణంతో మొదలు పెట్టి, అలవాటయ్యే కొద్దీ పరిమాణం పెంచుకుంటూ వెళ్లిచ్చు. చంటిపిల్లల నుంచి ఎదిగే వయసు పిల్లలందరికీ రాగిజావను ఇవ్వొచ్చు. మొలకెత్తించి తయారుచేసిన రాగిపిండి అయితే చాల మంచిది. మొలకెత్తించడం వల్ల అందులో ఉండే ప్రొటీన్లు అమైనో ఆమ్లాల రూపంలోకి మారి తేలిగ్గా జీర్ణం అవుతుంది. మరి జావ ఎండల్లోనే కాదు, అన్ని కాలాల్లోనూ పోషకాల రారాజైన రాగిజావను పిల్లలకు అందిద్దామా!

# హురున్ మెచ్చిన మహిళామణులు

**ప్రపంచం ఇప్పుడు మహిళా నాయకత్వంవైపు ఆశగా, ఆసక్తిగా చూస్తోంది. సునిశిత పరిశీలన, సానుభూతి, స్పష్టత.. వంటి విలువైన లక్షణాలు మహిళల్ని సహజసిద్ధ మైననాయకురాళ్లుగా నిలబెడుతున్నాయి. సంపద సృష్టి, వ్యాపారం, వినోదం, కళలు, సేవ.. రంగం ఏదైనా ఆమెది చెరగని ముద్ర. అలా తమ ప్రత్యేకతను చాటుకున్నారీ మహిళామణులు. అందుకే తాజా హురున్ ప్రభావవంత భారతీయ నాయకురాళ్లలో స్థానం సంపాదించారు.**

**.బ్యాంకింగ్ రాణి..** ముంబయిలోని సిడెన్‌హామ్ కాలేజీ నుంచి బీకామ్, తర్వాత సీఏ పూర్తి_చేశారు.



ఆర్థిక రంగంలో తవ ఫైనల్ ఫలితాల కోసం వేదిక చూస్తున్న సమయంలో ముంబయిలోని ఓ విదేశీ బ్యాంకు ఇంటర్వ్యూకి వెళ్లి ఎంపికయ్యారు. నాలుగున్నరేళ్లు పని చేశారు. కోటక్ బ్యాంకు వ్యవస్థాపకులు ఉదయ్‌తో పరిచయం అక్కడే. పెద్ద బ్యాంకు మారాలనుకుంటున్నా, ఎక్కడ బాగుంటుందని ఉదయ్‌ని సలహా అడిగారట. బదులుగా తమ బ్యాంకులోనే చేరమన్నారాయన. అలా 1991లో కోటక్‌లో చేరారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ఐపిఓలూ, మెర్జర్లు- అక్విజషన్లు, ప్రైవేట్ ఈక్విటీ, కార్పొరేట్ బ్యాంకింగద్ విభాగాల్లో నిపుణురాలు 2013లో 'సీఏ విమెన్ బిజినెస్ లీడర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుని అందుకున్నారు. వ్యాపార ఆలోచనలూ, వినియోగదారుడి కోణంలో ఆలోచించడం, తక్షణమేనిర్ణయాలు తీసుకోవడం, అంకితభావంతో పనిచేయడం శాంతి ప్రత్యేకతలు 'ప్రొఫెషనల్స్' విభాగంలో ఈమెకు చోటిచ్చింది హురున్. తక్కువ మంది ఉద్యోగులు ఉండటం, బ్యాంకు కొత్తది కావడంతో ప్రారంభంలో కోటక్‌లో ఎక్కువగా నేర్చుకోవ డానికి అవకాశం ఉండేది. ప్రతి విభాగంలో టాప్-3లో నిలవడమే లక్ష్యంగా పనిచేసేవాళ్లం. నేను గానీ, సంస్థగానీ జెండర్ అంశాన్ని ప్రస్తావించింది లేదు. పని మీద దృష్టి పెట్టాక దాన్ని ఎలా పూర్తిచేయాలనే ఆలోచించేదాన్ని. అవసరమైనప్పుడు అదనపు సమయం పనిచేసే దాన్ని. ఓసారి అమెరికా నుంచి 22 గంటలు ప్రయాణం చేసొచ్చాక.. ఆఫీసులో పని ఉందంటే, వెంటనే వచ్చేశా' అని చెప్పే శాంతి.. మారథాన్ రన్నర్. బుద్ధిమాంద్య పిల్లల కోసం పనిచేసే 'సోపాన్' సహా పలు స్వచ్ఛంద సంస్థలకు నిధులు ఇవ్వడం, సమీకరణ చేస్తారు. ఈ అక్టోబరు చివరకు రిటైర్ కానున్నారు.

**టిక్‌టాక్ నుంచొచ్చిన స్టార్ .......** చదవే లోకంగా సాగిన మధ్యతరగతి అమ్మాయి మృణాల్ పాంచాల్. పిహెచ్‌డి చేస్తున్నప్పుడు అందిరలాగే టిక్‌టాక్‌తో ప్రేమలో పడింది. ఈమెది గుజరాత్,స్థిరపడింది మాత్రం పుణెలో. తను చేసిన లిప్‌సింక్ వీడియోలకు అభిమానులు పోటెత్తారు. పేరుకు పేరు, లక్షల్లో ఫాలోయర్లు, సెలెబ్రిటీ హోదా వచ్చిందనగా టిక్‌టాక్ కాస్తా బ్యాన్ అయ్యింది. దీంతో 'గుజ్జు యూనికార్న్' పేరుతో యూట్యూబ్‌లోకి ఆపై ఇన్‌స్టాగ్రామ్‌లోకి వచ్చింది. ఫ్యాషన్, మేకప్, ట్రావెల్ వీడియోలెన్నో చేసింది. తన మేకప్, స్టైల్ చిట్కాలకు యువతలో క్రేజ్ ఎక్కువ. దీంతో కొలాబరేషన్స్, ఎండార్స్ మెంట్‌లు వెల్లువెత్తాయి. వాటిల్లో దేశీవే కాదు.. విదేశీ బ్రాండ్‌లూ ఉన్నాయి. హాలీవుడ్ గాయని, నటి సెలెనా గొమెజ్ బ్యూటీ సంస్థ 'రేర్ బ్యూటీ' నుంచి మృణాల్‌కి పిలుపొచ్చింది. ఏకంగా సెలెనాతో కలిసి యాడ్‌లో నటించింది. ఈమె పాపులారిటీకి ఇదో ఉదాహరణ. తగ్గట్టే 'బెస్ట్ బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్'గా అవార్డులూ దక్కాయి.




సోషల్‌మీడియాలో దూసుకెళోనతన్న మృణల్ గత నవంబరులో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. 'మృచా బ్యూటీ' పేరుతో బ్యూటీ ఉత్పత్తుల సంస్థను ప్రారంభించింది. యువత పల్స్ తెలుసు, మార్కెటింగ్ కిటుకులూ నేర్చుకుని రూ.లక్షతో దీన్ని ప్రారంభించింది. నెలల వ్యవధిలోనే రూ.2 కోట్ల అమ్మకాలు చేపట్టింది. వయసు 26, కేవలం ఇన్‌స్టాలోనే 54 లక్షలకు పైగాఫాలోయర్లున్నారు. చిన్న వయసులో ఇంత పాపులారిటీ, భిన్న రంగాల్లో దూసుకెళ్తోందనే హురున్ ఇండియా 'లీడింగ్ విమెన్ ఇన్‌ఫుయెన్సర్ ఫౌండర్స్ జాబితాలో ఈమెను ఎంపికచేసింది. దానిలో టాప్ ర్యాంకు మృణాల్‌దే. ఈసారి హురున్ ఇండియా జాబితాకి ఎక్కిన వారిలో అతి పిన్నవయస్కురాలూ మృణాలే!

**వ్యాపారంలోనూ ముందంజ ....** బాలీవుడ్‌లో పెద్ద హీరోయిన్ల అంటే శ్రద్ధాకపూర్ పేరేమీ ఠక్కు మని వినిపించదు. సినిమా రంగంలోకి రావ డమే బ్లాక్‌బస్టర్ హిట్‌లతో ఏమీ రాలేదు. అయినా




సోషల్‌మీడియాలో పాపులారిటీ మాత్రం తనకే. దేశంలో ఎక్కువమంది ఫాలోవర్లు ఉన్న హీరోయిన్ ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రద్ధానే! గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, దీపిక, ఆలియా... వీళ్లంతా తన వెనకే ఇదంతా తన కష్టంతోనే సాధించింది శ్రద్ధా కపూర్. తండ్రి శక్తికపూర్ నటుడు. కాబట్టి, కోరుకున్న కెరియర్ సినిమాల్లోకి సులువుగానే రాగలిగింది. వరుసగా రెండు ఫ్లాప్‌లు. ఎన్ని ఆడిషన్స్‌కి వెళ్లినా తిరస్కరణలే. ఒకనొక దశలో కుంగు బాటుకీ గురైంది. కానీ దాన్నుంచి బయటపడి అవకాశాలను అందిపుచ్చుకుంది. తనను తాను మార్చుకుని... నటిగా గుర్తింపు తెచ్చుకుంది. తెరపై నటే.. తెరవెనక మాత్రం పక్కింటి అమ్మాయి తరహానే, తన రోజువారీ సంగ తులు, మెచ్చే ఆహారం, కుక్కపిల్లతో ఆటలు, సాధారణంగా ఇవే తను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకు నేది. ఆ సింప్లిసిటీకి మెచ్చే కోట్లమంది ఉన్నారు. తన ఫాలోయర్ల సంఖ్య ఎంతో తెలుసా? 9.4 కోట్లకు పైమాటే! ఒకానొక దశలో ప్రధాని మోదీనీ దాటేసిందామె. శ్రద్ధ... మైగ్లామ్, పవర్ గమ్మీస్, బెల్లా కాసా, పల్మోనాస్, షున్యా... వంటి లైఫ్‌స్టైల్ బ్యూటీ రంగాల్లో పెట్టుబడులు పెట్టింది. వ్యాపా రంలోనూ దూసుకెళుతోంది. కాబట్టి తాజాగా హురున్ ఇండియా 'ఎక్కువ మంది అనుసరిస్తున్న సెలెబ్రిటీ ఇన్వెస్టర్ జాబితాలో తొలిస్థానంలో నిలిచింది. 'పోలికలు పక్కన పెట్టాలి బయటి ఒత్తిళ్లనూ పట్టించు కోవద్దు. మన బలాలు, సౌకర్యం వీటికి ప్రాధాన్య మిస్తూ నచ్చింది చేస్తూ ముందుకు సాగాలి' అనే శ్రద్ధ కెరియర్ ఏదైనా ఫిట్‌నెస్, ప్రియమైన వాళ్లతో సమయాన్ని గడపడాన్ని అశ్రద్ధ చేయొద్దన్న సలహా ఇస్తోంది.

**స్క్రీన్ సమయం తగ్గించాలని...** ఇటీవల కాలంలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు అతుక్కు పోతున్న పిల్లలే ఎక్కువ. డిజిటల్ యుగం కదా... అందుకే ఇలా ఉన్నారంటూ సరిపెట్టుకుంటున్నారు కొందరు తల్లిదండ్రులు. ఫోన్లు, టీవీ, కాలక్షేపంగా చేసుకుని... అల్లరి చేయడం లేదు కదా అని అంటున్నారు ఇంకొంతమంది. కానీ దీనివల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు. న్యూయార్క్ బిజినెస్ స్కూల్లో చదువుతున్న దేవాన్షి కేజీవాల్‌ని ఈ అంశం ప్రభావితం చేసింది. పెళ్లాల స్క్రీన్ సమయాన్ని తగ్గించేందుకు ఏదైనా చేయాలను కున్నా. నా ఆలోచనలకు తగిన కమ్యూనిటీని వెతకడం ప్రారంభించా. 2016లో ధావనీల్ సేత్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరం కలిసి 2017లో 'స్కిల్‌మాటిక్స్'ను ప్రారంభించాం. మేం ఏం తయారుచేసినా... పిల్లల్ని స్క్రీన్ నుంచి దూరం చేసేవిగా, ఆసక్తిగా ఉండాలి. ఉత్పత్తి రంగు నుంచీ కంటెంట్ అంతా వాళ్లని ఆకర్షించాలి. అలా జరగాలంటే వాళ్ల అవసరాలు తెలియాలి. అందుకే




60 మంది పిల్లలతో ఒక సర్వే నిర్వహించా అని చెప్పే దేవాన్షి దీనికోసం ఏడాది సమయం కేటా యించింది. పైగా, తానేం చేసినా పర్యావరణానికి ముప్పు కలగకూడదనుకుంది. అందుకే కార్బన్ -న్యూట్రల్, బీపీఏ లేని మెటీరియల్‌తో ఉత్పత్తులు తయారు చేయాలని నిశ్చయించుకుంది. అలా 2018లో స్కిల్‌మాటిక్స్ తీసుకొచ్చిన 'గెస్' ప్లే కార్డ్స్ పిల్లల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడొందల కోట్ల మందికి చేరువయ్యాయి. ఇప్ప టికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఆదిమొదలు ఈమె వెనుదిరగలేదు. 235 రకాల ప్రొడక్ట్స్‌ని డిజైన్ చేసి అంకురం. పదిహేను దేశాల్లో వీళ్ల ఉత్పత్తులు లభ్యమవుతున్నాయి. ఆ మార్కెటింగ్ బాధ్యతలూ ఈమెవే ఈ నైపుణ్యాలే 28 ఏళ్ల దేవాన్షిని తాజా హురున్ ఇండియా 'యంగ్ విమెన్ లీడర్స్' కేటగిరిలో చోటు దక్కించుకునేలా చేశాయి.

# డైటింగ్ అతి అయ్యిందేమో !

**బరువు పెరిగితే ఎక్కువ తినేస్తున్నామేమో అన్న కంగారు. నిద్ర పట్టకపోతుంటే ముందే మెనోపాజ్ వస్తోందేమో అన్న భయం, గాయాలు మానకపోతేమధుమేహమేమో ఇలా అనుమానించుకుంటూ పోతుంటాం. అయితే ఒత్తిడి కలిగించే హార్మోను పెరిగిందేమో గమనించుకోమంటు న్నారు నిపుణులు.**



- ✦ మెటబాలిజం సరిగా ఉండాలన్నా.. రక్తంలో చక్కెరలు, హార్మోన్ల స్థాయుల్లో సమన్వయం జరగాలన్నా కాస్త ఒత్తిడి మంచిదే. అంటే దానికి కారణమయ్యే కార్టిసాల్ కొద్దిస్థాయుల్లో విడుదలైతే ఆరోగ్యమే. అది హద్దు దాటితేనే అనారోగ్యం పొట్ట పెరిగిపోతోంది. దుస్తుల్లోంచి కనిపిస్తోందంటూ తెగ ఇబ్బంది పడిపోతాం కదా! అది పెరుగుతూ వస్తోన్నా అనుమానించాల్సిందే. ఒత్తిడితో తెలియకుండానే స్వీట్లు, చిరుతిళ్లవైపు ఆకర్షితులం అవుతాం. అదేమో బరువు పెరగడానికి కారణమవుతుంది. ఒత్తిడి పెరిగేకొద్దీ శరీరంలో నిల్వ ఉండే గ్లూకోజు ఎక్కువగా ఉత్తపత్తి అవుతుంది. అదీ పొట్ట దగ్గర కొవ్వుగా చేరుతుం దట.
- ✦రాత్రుళ్లు నిద్ర పట్టకపోవడం పట్టినా పదే పదే మెలకువ రావడమూ కార్టిసాల్ పెరిగడానికి సూచనలే. పదే పదే ముఖం వాయడం, నీరు చేరినట్లుగా అనిపించినా తేలిగ్గా తీసుకోవద్దు. అంతెందుకు శరీరంపై ఏవైనా గాయాలైతే కొన్ని రోజుల్లో మానడం మామూలే. గాయం తీవ్రతను బట్టి నయమయ్యే సమయంలో మార్పు ఉంటుంది. చిన్నచిన్నవీ తగ్గడం లేదంటే దానికి కారణమయ్యే సైటోకైన్స్ సరిగా పనిచేయడం లేదని అర్థం పెరిగిన ఒత్తిడి హార్మోన్ ఉత్పత్తి సైటోకైన్స్ పని తీరుకు అడ్డుపడి, శరీరం లో ఇన్‌ఫ్లమేషన్‌కి కారణమవుతాయి.
- ✦ తిండి పడలేదు, జీర్ణవ్యవస్థలో ఏదో ఇబ్బంది.. గ్యాస్ పదే పదే పలకరిస్తోంటే మనం చెప్పుకొనే కారణాలే ఇవి. కొన్నిసార్లు నెలసరి రాబోతోందని సర్దిపుచ్చుకుంటాం కూడా. కానీ అతి ఒత్తిడి కూడా జీర్ణప్రనక్రియపై ప్రభావం చూపు తుంది.

# వడ లాంటి ఇడ్లీ

**ఇంట్లో చేసుకునేవే కావాలో లేదా వడ లాంటి ఇడ్లీ ఎప్పుడైనా తిన్నా ఇప్పుడు ప్రయత్నించండి.**



కప్పు, పెరుగు, ఉప్మారవ్వ కప్పు చొప్పున, ఉప్పు రచికి సరిపడా, పచ్చిమిరపకాయలు 2, కొత్తిమీర తరుగు చెంచా, పుదీనా తరుగు 2 చెంచాలు, నూనె రెండు చెంచాలు కరివేపాకు రెబ్బలు తారగాలి. గట్టిగా పిండేయాలి అందుటి పుదీనా తరుగు. పెరుగు, ఉప్పు, అల్లం పచ్చిమిచ్చి ముద్ద, కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి గారెలు చేసి కోటెడ్ పేపర్ పరిచిన ఇడ్లీ పాత్రలో సుమారు పావుగంట ఉడికించాలి. కళాయిలో నూనె వేడయ్యాక.. ఆవాలు వేయాలి. అవి చిటపట లాడాక ,చీల్చిన పచ్చిమిరపకాయలను జోడించాలి. అవి వేగాక కరివేపాకు, పసుపు వేయాలి. తర్వాత ఉడికించిన గారెలను జతచేయాలి. వాటిని నాలుగైదు నిమిషాలు వేయించి.. కొద్దిగా మీద చల్లాలి. అంతే వెరైటీ వంటకం తయారై పోతుంది. వీటిలోకి పల్లీ, కొబ్బరి, పచ్చడితో బాగుంటుంది. టొమాటో లేదా చిల్లీ సాస్తోనూ తినొచ్చు.

# స్వీయ నియంత్రణ అవసరం

**కొంత మంది దంపతుల్దిరూ నింపాదిగా చర్చించుకోరు ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతారు. ఒకరినొకరు నిందించుకోవడం** మొదలుపెడతారు. ఇటువంటి వాతావరణం కుటుంబ సంతోషాన్ని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి.. కోవాలి. స్వీయ నియంత్రణ ఉండాలి. అవతలి వారెందు



ఎదుటివారితో మాట కలపడం ఓ కళ. అందులోనూ జీవిత భాగస్వామితో మరింత అపురూపంగా మాట్లాడాలి. అప్పుడే ఆ వైవాహికబంధం సాఫీగా సాగిపోతుంది. అలా జరగలంటే ఎదుటివారికన్నా తామే ఎక్కువ, నాకే అన్నీ తెలుసనే ఆలోచన భార్యాభర్తల్లో ఎవరికీ ఉండకూడదు. లేదంటే భాగస్వామిపై చులకన భావం పెరుగతుంది. అలాకాకుండా అవతలివారిలోనిప్రత్యేకతను గుర్తించి విలువనివ్వండి. ఇద్దరి మధ్యా అసమానతలకు చోటుండదు.

**నియంత్రించుకోవాలి....** దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకున్నప్పుడు..ఎదుటివారు చెప్పింది నచ్చకపోతే కోపాన్ని ప్రదర్శించొద్దు. కూల్‌గా ఆ సంద ర్భాన్ని డీల్ చేయడం నేర్చు కలా మాట్లాడు తున్నారని ఆలోచించాలి. ఇలా ఇరువురూ చేస్తే సమస్య తేలికవుతుంది కోపానికీ తావుండదు.

**మృదువైన మాటలతో..** ఏ విషయాన్నైనా చర్చించాలనుకున్నప్పుడు మృదువైన మాటలతోనే సంభాషణ కొనసాగించాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనిస్తూ, వారు చెప్పేది పూర్తిగా వినాలి. ఆ తర్వాత మీ ఆలోచననీ మృదువుగా చెప్పగలగాలి. ఇది అవతలివారికి ఒత్తిడి కలిగించదు. పైగా ఒకరికొకరు సానుకూలంగా అభిప్రాయాలను పంచుకునే వాతావరణం ఏర్పడుతుంది. ఇక కోపాలకు తావేది?

**అవతలివారి గురించి ఆలోచించి..** భార్యాభర్తల్లో ఏ ఒక్కరు కోపాన్ని ప్రదర్శించినా ఎదుటివారు దాన్ని తగ్గించడానికి ప్రయత్నించాలి. మీరు బాధపడుతూ కూర్చోక. భాగస్వామికి ఎలా అనిపించిందో అన్న కోణంలో ఆలోచించాలి. వారి స్థానంలో ఉండి ఆలోచించాలి. అవతలివారి అర్థమవడమే కాదు. సమస్యా తీరుతుంది.

# వ్యాక్సింగ్ సులువుగా..

**దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. కానీ ఈ ప్రక్రియనూ సులువు చేస్తూ కొన్ని మార్గాలున్నాయని తెలుసా?**



**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించు కుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయారవుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు, గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.

**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుందీ వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది.

**నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పొడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు. కావాల్సినంత పొడిని తీసుకుని నీళ్ల లేదా పాలల్లో కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, ఆరనివ్వాలి. ఆపై తడి వస్త్రం లేదా టిష్యూతో తుడిస్తే చాలు వెంట్రుకలన్నీ ఊడొచ్చేస్తాయి. చర్మానికీ పోషణ.



# కురుక్షేత్రం

ఆధ్యాత్మికం

కురుక్షేత్రం అంటేనే మనకు కౌరవ, పాండవ మహా యుద్ధం గుర్తుకు వస్తుంది. ఆ క్షేత్రం లోనే శ్రీకృష్ణుడు, అర్జునునికి భగవద్గిత బోధించాడు. అదే నేటికీ మనకు మూలం అయింది. భగవద్గిత ద్వారానే అర్జునుడు విజయం సాధించాడని మహాభారతం చెబుతోంది. ఈ కురుక్షేత్రం సంగ్రామం అంటుంచితే నిజ జీవితంలో ప్రతి ఇల్లు కూడా పెద్దలు, పిన్నలతో ఏవో మాటలు అనుకుని యుద్ధ వాతావరణాన్ని కల్పిస్తుంది. అదే తీవ్ర రూపం దాల్చి కుటుంబాలు వేరు పోవడం జరుగుతోంది. నేడు కులాల కురుక్షేత సంగ్రామంలో ప్రేమికులు హతమవడం బాధాకరం. ఒకరిని ఒకరు చంపుకోవటం దానికి యువతీ యువకులు బలి కావటం శోచనీయం. కన్న వారే తమ సంతానాన్ని చంపుకోవటం దారుణం. వెర్రి తలలు వేస్తున్న ఈ విష సంస్కృతి సమిసి పోవాలి. నేడు చదువుకున్న కుటుంబాలు, చదువు లేని కుటుంబాలు ఇటువంటి దారుణాలకు పాల్పడుతున్నాయి. కొందొకచో కొన్ని కుటుంబాల వాళ్ళు పిల్లల సంతోషమే మాకు ఆనందం అని గ్రాండ్‌గా వివాహం చేసిన వాళ్ళు ఉన్నారు. ఈ రోజుల్లో కులాలు ఎవరూ పట్టించుకోవడం లేదు. పట్టించుకునే వాళ్ళు మాత్రమేదారుణాలకు ఒడిగడుతూ మా కులం, మీ కులం అంటూ పంతాలకు పోతున్నారు. నిజానికి మనకు కులాల తో పని లేదు. పిల్లలు సంతోషంగా ఉండి, అర్థం చేసుకుంటే ఈ ఆటంకాలు ఉండవు. అప్పుడు ప్రతి ఇల్లు ఆనందాల కురుక్షేత్రం అవుతుంది.

– **కనుమ ఎల్లారెడ్డి.**

# ఇవి కాలేయానికి మేలుచేస్తాయి..



**లేత కొబ్బరిల తియ్యగా ఉంటే తాటి ముంజలు రుచిలోనే కాదు.. మేలు చేయటంలోనూ మేటి అనిపించుకుంటాయి. వీటిలో ఎన్ని సుగుణాలున్నాయో చూడండి..**

- ✦ తాటి ముంజలు తింటే ఎండల వల్ల కలిగే తాపం తగ్గుతుంది. ఇవి మంచి పోషకాహారం. శరీరానికి అవసరమైన ఎ, బి, సి విటమిన్లు, భాస్వరం, పొటాషియం, ఐరన్, జింక్లు అందుతాయి.
- ✦చాలామంది వీటిని పొట్టు తీసి తింటారు. నిజానికి అందులోనూ మందులున్నాయని చెబుతున్నారు. ఆహార నిపుణులు,
- ✦ చర్మం పొడిబారదు. ముఖానికి మెరుపు వస్తుంది. మచ్చలు, దద్దుర్లు, మొటిమలు ఉంటే తగ్గుతాయి.
- ✦. గర్భిణులకు మరింత మేలు చేస్తుంది.
- ✦ జీర్ణప్రక్రియ బాగుంటుంది. వేళకు ఆకలి వేస్తుంది. మలబద్ధక సమస్య ఉత్పన్నం కాదు.
- ✦ బరువు పెరిగిపోతున్నామని భయపడే వారు ఈ కాలంలో ముంజలు తినటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంది. వీటిలో క్యాలరీలు తక్కువ, పీచు ఎక్కువ కనుక ఊబకాయాన్ని నివారిస్తాయి.
- ✦ ఇవి ఎసిడిటిని తరిమికొడతాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ముంజలు తినటం వల్ల శరీరంలో చేరిన వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్తాయి. ఇవి ట్యూమర్‌లు, క్యాన్సర్‌లను సైతం తగ్గిస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కనుక ఈ కాలంలో తరచుగా తింటే ప్రయోజనం ఉంటుంది.
- ✦ కాలిన గాయాలు, చర్మం మీద పొక్కుల్లాంటివుంటే ముంజలను మెత్తగా గుజ్జులా చేసి లేపనంలా రాస్తే ఉపశమనం కలుగుతుంది. చికెన్‌పాక్స్ వల్ల కలిగే దురదను తగ్గిస్తాయి.

## ఆసియా కప్ స్టేజ్ 2లో
# ఫైనల్స్‌కు భారత్ ఆర్చర్లు
### 5-1తో ఓడిన జపాన్




**న్యూఢిల్లీ:** ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు దూసుకుపోతున్నారు. సింగపూర్‌లో గురువారం జరిగిన ఆసియా కప్ స్టేజ్ 2లో భారత జూనియర్ ఆర్చర్లు మూడు టీమ్ ఫైనల్స్‌కు దూసుకెళ్లడం ద్వారా తమ ఆధిపత్య పరుగును కొనసాగించారు. పురుషుల రికర్వ్ విభాగంలో రెండో సీడ్ గా నిలిచిన భారత జట్టు, ఐదో సీడ్ బంగ్లాదేశ్ ను 5-1 తేడాతో ఓడించి, మూడో సీడ్ జపాన్ తో ఫైనల్ పోరుకు సిద్ధమైంది. విష్ణు చౌదరి, పరాస్ హుడా, జుయెల్ సర్కార్ త్రయం ప్రారంభం నుండే ఆధిపత్యం చెలాయించి, తొలి సెట్‌ను 55-48తో కైవసం చేసుకుంది. రెండవ సెట్ 55-55తో సమంగా ఉన్నప్పటికీ, భారత్ ఆర్చర్లు బలంగా పుంజుకున్నారు,

మూడవ సెట్‌లో కేవలం ఒక పాయింట్ మాత్రమే కోల్పోయి 59-56తో గెలిచి పోటీని ముగించారు. నాలుగు సెట్ల తర్వాత రెండు జట్లు 232 పాయింట్లతో సమంగా నిలిచిన తర్వాత షూట్‌ఆఫ్ ద్వారా నిర్ణయించబడిన ఉత్కంఠభరితమైన సెమీఫైనల్లో కుశాల్ దలాల్, గణేష్ తిరుమురు మరియు మిహిర్ అపార్ త్రయం ఐదవ సీడ్ ఆస్ట్రేలియాను ఓడించడంతో కాంపౌండ్ పురుషుల టీమ్ ఈవెంట్‌లో భారతదేశం కూడా పతకాన్ని ఖాయం చేసుకుంది. ఫైనల్లో భారత్ ఆర్చర్లు కజకిస్తాన్‌తో తలపడనున్నారు. ఇక షణ్ముఖి బుడ్డే, తేజల్ సాల్వే మరియు తనిష్కా తోకల్‌లతో కూడిన టాప్‌సీడ్ భారత కాంపౌండ్ మహిళల జట్టు నాల్గవ సీడ్ కజకిస్తాన్‌ను 230-229 తేడాతో ఓడించి మరో పతకాన్ని నిర్ధారించుకుంది. వారు ఫైనల్‌లో మలేషియాతో తలపడతారు. అయితే, భారత మహిళల రికర్వ్ జట్టు నిరాశపరచింది. ఐదో సీడ్ వైష్ణవి పవార్, కీర్తి, తమన్నాతో కూడిన జట్లు ఐదు సెట్ల పోరాటం తర్వాత షూట్‌ఆఫ్‌లో నాల్గవ సీడ్ జపాన్ చేతిలో 4-5 తేడాతో ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయారు. వారు తొలి సెట్‌ను 47-49 తేడాతో కోల్పోయారు. జపాన్ 5-5తోను, రెండవ సెట్‌లో 3-4 మాత్రమే చేయగలిగిన తర్వాత మరింత దిగజారిపోయారు. భారత్ జట్టు మూడవ సెట్‌ను 55-53తోను, నాల్గవ సెట్‌ను 54-52తో కైవసం చేసుకున్న తర్వాత స్కోర్‌లను 4-4తో సమం చేయడానికి గొప్ప స్థితిని ప్రదర్శించారు. షూట్‌ఆఫ్‌లో జపాన్ కేవలం రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉంది.

## ఫుట్‌బాల్ టోర్నీ: తజకిస్థాన్ చేతిలో
# భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఫుట్‌బాట్ టోర్నమెట్‌లో భారత పురుషుల జట్టు ఓటమిపాలైంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఎఎఫ్‌సి అండర్23 ఆసియా కప్-2026 క్వాలిఫైయర్స్ సన్నాహాల్లో భాగంగా తుర్సుంజోడాలోని టాల్కో అరీనాలో గురువారం జరిగిన అండర్ 23 భారత్ పురుషుల జట్టు తజికిస్తాన్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయింది. మోహన్ బగాన్ సూపర్ జెయింట్ ఫార్వర్డ్ సుహైల్ అహ్మద్ భట్ 33వ నిమిషంలో ప్రతిష్టంభనను ఛేదించి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత అన్సోర్ ఖబిబోవ్ గంట సమయంలో తజికిస్తాన్ తరపున గోల్ చేసి గోల్‌ను సమం చేశాడు. అయితే, నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫార్వర్డ్ పార్థిబ్ గొగోయ్ 85వ నిమిషంలో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. భారత్ మొదటి గోల్ కోసం, మాకార్టన్ కుడివైపు నుండి వేగంగా దూసుకుపోతూ, దూసుకు వస్తున్న సుహైల్ పిన్‌పాయింట్ తక్కువ క్రాస్ పంపాడు, అతను ఒకే టచ్‌తో బంతిని గోల్ కీపర్ దాటి వెళ్ళేలా చేశాడు. తజికిస్తాన్ తొలి గోల్ చేయడానికి కొన్ని నిమిషాల ముందు, ఇండియన్ సూపర్ లీగ్‌లో ఎఫ్‌సి గోవా తరపున ఆడుతున్న ఆయుష్ దేవ్ ఛెత్రికి రెడ్ కార్డ్ చూపించాడు. మ్యాన్ అడ్వాంటేజ్‌తో, 59వ నిమిషంలో ముసో ఖఖోరోవ్ ఇచ్చిన క్రాస్‌లో ఖబిబోవ్ టర్నింగ్ చేయడంతో ఆతిథ్య జట్టు స్కోరును సమం చేసింది. భారత్ రెండవసారి ఆధిక్యంలోకి వెళ్ళగలిగింది, మహమ్మద్ ఐమెన్ హాఫ్‌లైన్ దగ్గర బంతిని అడ్డగించి, పార్థిబ్‌కు ఖచ్చితమైన త్రూ బాల్ ఆడాడు, అతను కీపర్‌ను చుట్టుముట్టి గోల్ చేశాడు. అయితే, ఆతిథ్య జట్టు ఇంజురీ టైమ్‌లో రెండు సెట్‌పీస్‌ల నుండి గోల్స్ చేయడంతో భారత్ ఆశ ఎక్కువసేపు నిలవలేదు. అబుబకర్ సులేమోనోవ్ ఇచ్చిన ఫ్రీకిక్‌ను ముహమ్మదిక్‌బోల్ టర్నింగ్ చేయడం ద్వారా తజికిస్తాన్‌ను సమం చేశాడు, ఆ తర్వాత అజీజ్‌బోవ్ ఒక కార్నర్‌లో ఆతిథ్య జట్టుకు అద్భుతమైన పునరాగమనాన్ని పూర్తి చేశాడు.





# నేటి నుండి ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్
### బ్యాటింగ్, బౌలింగ్‌లో సమస్యలు
### టీమిండియాను వేధిస్తున్న బలహీనతలు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌జట్టు 5మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌లో ఇంగ్లాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధమైంది. ఈ సిరీస్ ఈ నెల 20 నుండి ప్రారంభమవుతుంది. అయితే టీమిండియాకు ఇంగ్లాండ్ పర్యటన ఎప్పుడూ పెద్ద సవాల్‌గా నిలుస్తోంది. మరోపక్క ఈ సిరీస్‌కు ముందు, టీమ్ ఇండియాలో కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. టీమిండియాకు తలనొప్పిగా ఐదుప్రధాన బలహీనతలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞులు టెస్ట్ ల నుంచి రిటైర్ అయిన తర్వాత, టీం ఇండియా బ్యాటింగ్ చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. టీం ఇండియా బ్యాటింగ్ లైనప్‌లో అనుభవం లేదు. సాయిసుదర్శన్, కరుణ్‌నాయర్, శుభ్‌మాన్ గిల్, ఇంగ్లాండ్‌లో ప్రతి ఒక్కరూ బ్యాటింగ్ చేయడంలో ఇబ్బంది పడవచ్చు. ఆస్ట్రేలియాలో బుమ్రాపై భారత్ ఎక్కువగా ఆధారపడుతోంది. మరే ఇతర బౌలర్‌వికెట్లు తీయడం కనిపించలేదు. మహ్మద్‌షమీ కూడా ఈ పర్యటనలో లేడు, కాబట్టి బుమ్రా మరియు మహ్మద్ సిరాజ్‌లను ఆడించిన తర్వాత ఇంగ్లాండ్ పరుగులు సాధించే అవకాశం ఉంటుంది. బుమ్రా ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడకపోవచ్చని భారత చీఫ్‌సెలెక్టర్ అగార్కర్ స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితిలో, భారత యువ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్ మరియు అనుభవజ్ఞుడైన శార్దూల్ ఠాకూర్ వంటి ఆటగాళ్ళు బాగా రాణిస్తారని ఆశిస్తున్నాడు. కుల్దీప్ యాదవ్‌కు కూడా బాధ్యత ఉంటుంది. భారత కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వదేశానికి వెలుపల బ్యాటింగ్ రికార్డు ప్రశ్నార్థకంగా ఉంది. టెస్ట్ క్రికెట్‌లో గిల్ సగటు 35, ఇది అంత బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న దేశానికి సరిపోదు. స్వింగ్ బాల్‌పై అతని బలహీనత కూడా అందరికీ తెలిసిందే. గిల్ కెప్టెన్సీకి పదోన్నతి పొందడంపై చాలా మంది మాజీ క్రికెటర్లు సందేహం వ్యక్తం చేశారు. అలాగే ఇంగ్లాండ్‌లో బ్యాటింగ్ చేసే పాత పద్ధతి చాలా సులభం. ముఖ్యంగా బంతి స్వింగ్ అవుతున్నప్పుడు. వారు స్వింగ్ ముందు తమ సమతుల్యతను కోల్పోతారు. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ స్వయంగా స్వింగ్ ముందు అంత బలంగా కనిపించడు. అయితే, కెఎల్ రాహుల్‌కు ఇంగ్లాండ్‌లో ఆడటంలో చాలా అనుభవం ఉంది. బ్యాటింగ్ సరిగా లేకపోవడంతో పాటు, భారత క్రికెటర్లు ఫీల్డింగ్ కూడా సరిగా లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు, సులభంగా క్యాచ్‌లు వదులుకుంటారు. స్లిప్ కార్డన్ కారణంగా ఇంగ్లాండ్‌లో భారత్ చాలా టెస్ట్ మ్యాచ్‌లను కోల్పోయింది. ఇంగ్లాండ్‌లో స్లిప్ క్యాచింగ్ అంత సులభం కాదు. డ్యూక్స్ బంతి కూడా చాలా స్వింగ్ అవుతుంది, బంతి స్టంప్‌లను దాటిన తర్వాత కీపర్ చాలా సమస్యలను ఎదుర్కొంటాడు. స్లిప్ ఫీల్డర్లకు కూడా ఇదే సమస్య వర్తిస్తుంది. బంతి అంచుకు చేరుకున్న తర్వాత కూడా స్వింగ్ అవుతుంది. కాబట్టి క్యాచింగ్ ప్రాక్టీస్ చాలా ముఖ్యం. ఇంగ్లండ్‌ను ఢీకొట్టే ముందు వీటన్నింటినీ టీమిండియా అధిగమించాల్సి ఉంటుంది.

## ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో
# క్వార్టర్ ఫైనల్స్‌కు వేలవన్
### నిరాశ పరచిన అనాహత్, జోష్నా, ఆకాంక్ష

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ ఛాంపియన్‌షిప్-2025లో మూడో సీడ్ భారత ఆటగాడు వేలవన్ సెంథిల్‌కుమార్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మలేషియాలోని కుచింగ్‌లో జరిగిన ఈ టోర్నీలో 16వ రౌండ్‌లో తన జపాన్ ప్రత్యర్థి టోమోటకా ఎండోను తేలికగా ఓడించి, మూడు ఆటలలో (11-3, 11 -1, 11-4) కేవలం 8 పాయింట్లు మాత్రమే కోల్పోయి మ్యాచ్‌ను కైవసం చేసుకుని చివరి 8లో తన స్థానాన్ని నిర్ధారించుకున్నాడు. ప్రస్తుత రజత పతక విజేత వేలవన్, గత ఎడిషన్ నుండి తన స్వర్ణం సాధించడంతో పాటు, సౌరవ్ ఘోషల్ తర్వాత ఆసియా వ్యక్తిగత టైటిల్‌ను గెలుచుకున్న రెండవ భారతీయుడిగా అవతరించాలని పట్టుదలతో ఉన్నాడు.



అంతకుముందు, వేలవన్ మొదటి రౌండ్‌లో బై పొందిన తర్వాత రెండో రౌండ్‌లో చైనాకు చెందిన లి హైజెన్‌పై వరుస గేమ్ విజయంతో పోటీని ప్రారంభించాడు. సూరజ్ చంద్ తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్ అమీషేన్‌రాజ్ చందరన్ చేతిలో నాలుగు గేమ్‌లలో (11-5, 3-11, 4-111, 3-11) ఓడిపోవడంతో క్వార్టర్ ఫైనల్స్‌లో ఉన్న ఏకైక భారతీయుడు అతనే అయ్యాడు. క్వార్టర్ ఫైనల్లో అతను మలేషియాకు చెందిన జోచిమ్ చువాతో తలపడనున్నాడు, ఈ మ్యాచ్ విజేత అతనికి కనీసం కాంస్య పతకాన్ని నిర్ధారిస్తాడు. కాగా మహిళల సింగిల్స్‌లో జరిగిన 16వ రౌండ్‌కు చేరుకోకపోవడంతో భారతదేశం నిరాశపరిచింది. అనాహత్ సింగ్ మరియు జోష్నా చినప్ప వైదొలిగిన తర్వాత, ఆకాంక్ష సలుంఖే భారత డబ్ల్యూఎస్ బృందానికి నాయకత్వం వహిస్తోంది. కానీ ఆమె రెండవ రౌండ్‌లో మలేషియాకు చెందిన విట్నీ ఇసాబెల్లె విల్సన్ చేతిలో ఓడిపోయి ఘోర పరాజయం పాలైంది. ఫలితంగా వరుసగా మూడో ఎడిషన్‌లో మహిళల సింగిల్స్‌లో భారత్‌కు ఆసియా పతకం చేజారినట్లే అయింది. 2019లో టైటిల్ గెలుచుకున్న జోష్నా చిన్నప్ప భారతదేశం తరపున చివరిగా ఆసియా పతకం గెలుచుకుంది.






# పట్టుబిగిస్తున్న శ్రీలంక
### తొలి ఇన్నింగ్స్‌లో 127 రన్స్‌తో బంగ్లా ఆధిక్యం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో శ్రీలంక పట్టు బిగిస్తోంది. నాలుగో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు నష్టానికి 368 పరుగులు చేసింది. క్రీజులో కమిందు మెండిస్ (37), ధనుంజయ డి సిల్వా (17) ఉన్నారు. లంక బ్యాటర్లలో ఓపెనర్ ఫాథుమ్ నిస్సాంక అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ తృటిలో డబుల్ సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. 256 బంతుల్లో 23 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 187 పరుగులు చేసి ఔటయ్యాడు. నిస్సాంక చండీమాల్ (54)తో కలిసి రెండో వికెట్‌కు 157 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 495 పరుగుల భారీ స్కోర్ సాధించింది. 9 వికెట్లు నష్టానికి 484 పరుగులతో ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లా జట్టు కేవలం 11 పరుగులు మాత్రమే చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. బంగ్లా బ్యాటర్లలో ముష్ఫికరల్ రహీమ్ (350 బంతుల్లో 163 పరుగులు, 9 ఫోర్లు), కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో (279 బంతుల్లో 148 పరుగులు, 15 ఫోర్లు, 1 సిక్స్) భారీ సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరితో పాటు వికెట్ కీపర్, బ్యాటర్ లిటన్ దాస్ (123 బంతుల్లో 90 పరుగులు, 11 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. శ్రీలంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 4 వికెట్లు, మిలన్ రత్నానాయకే 3 వికెట్లు, తరిందు రత్ననాయకే 3 వికట్లు పడగొట్టారు.

## వాణిజ్యం

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 19:** ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మన సూచీలు మరోసారి నష్టాల్లోనే ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు దీనికి తోడయ్యాయి. ప్రతీకార సుంకాల అమలుకు ట్రంప్ విధించిన 90 రోజుల విరామం గడువు సమీపిస్తుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో రోజంతా మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీలు.. స్వల్ప నష్టాల్లో ముగిశాయి. బ్లూచిప్ స్టాక్స్ స్వల్ప స్థాయిలో కదలాడగా.. మిడ్, స్మాల్ క్యాప్ స్టాక్స్ మాత్రం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,403.94 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,444.66) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,191.04 81,583.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 82 పాయింట్ల నష్టంతో 81,361.87 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.72గా ఉంది. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్‌క్రూడ్ బ్యారెల్ 76.90 డాలర్ల వద్ద కొనసాగింది. బంగారం ఔన్సు 3,392 డాలర్ల వద్ద ట్రేడయింది.




# గోల్డ్ ఈటీఎఫ్‌లతో రెట్టింపు రాబడులు

**న్యూఢిల్లీ, జూన్ 19:** ఎల్ఐసీ ఎంఎఫ్ గోల్డ్ ఈటీఎఫ్ మూడు సంవత్సరాల కాలంలో 23.32 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.330 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) రూ. 8,848.3616గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఈటీఎఫ్ నవంబర్ 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 8.42 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. యూటీఐ గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో 23.14 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.1,983 కోట్లు కాగా మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ.82.5825గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2007లో ప్రారంభమైన ప్పటి నుంచి 12.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 3 సంవత్సరాలలో 22.84 శాతం వార్షిక రాబడిని అందించింది. దీని ఆస్తి బేస్ రూ. 277 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ.8,528.7274గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఫండ్ మార్చి 2010లో ప్రారంభించినప్పటి నుండి 11.24 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. క్వాంటం గోల్డ్ సేవింగ్స్ ఫండ్ మూడు సంవత్సరాల కాల వ్యవధిలో గోల్డ్ ఇటిఎఫ్ 22.69 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని ఏయూఎం రూ.192 కోట్లుగా ఉంటే మే 9, 2025 నాటికి దాని ఎన్ఏవీ రూ. 37.5149గా ఉంది. బంగారం దేశీయ ధరతో పోలిస్తే ఈ ఫండ్ మే 2011లో ప్రారంభమైనప్పటి నుంచి 9.86 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ మూడు సంవత్సరాలలో 22.65 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. దీని నిధి పరిమాణం రూ. 3,871 కోట్లు కాగా, మే 9, 2025 నాటికి దాని యూనిట్ ధర రూ. 30.6635గా ఉంది. దేశీయ బంగారం ధరతో పోలిస్తే ఈ ఫండ్ జనవరి 2013లో ప్రారంభమైనప్పటి నుండి 8.55 శాతం వార్షిక రాబడిని ఇచ్చింది.



# వారెన్ బఫెట్ రూ.52వేల కోట్ల విరాళం!

**న్యూఢిల్లీ, జూన్ 19:** ప్రపంచ కుబేరుల్లో ఒకరైన వారెన్ బఫెట్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. దాతృత్వ కార్యక్రమాల కోసం ఈ ఏడాది 6 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.52వేల కోట్లు) విలువైన బెర్క్‌షైర్ హాథ్‌వే వాటాలను విరాళంగా ప్రకటించనున్నారు. దీనిపై త్వరలోనే ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. బెర్క్‌షైర్ హాథ్‌వే సీఈఓ అయిన బఫెట్ 2006 నుంచి ఏటా జూన్‌లో ఇలా దాతృత్వ కార్యక్రమాల కోసం తన వాటాల్లో కొంత విరాళంగా ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మొత్తాన్ని గేట్స్ ఫౌండేషన్‌తో పాటు తన కుటుంబానికి చెందిన నాలుగు ఫౌండేషన్లకు అందజేస్తున్నారు. ఏటా తాను విరాళమిచ్చే వాటాల్లో 5శాతాన్ని బఫెట్ తగ్గిస్తూ వస్తున్నారు. అయితే, బెర్క్‌షైర్ కంపెనీ షేర్ల విలువ పెరుగుతుండటంతో ఈ విరాళాల మొత్తం కూడా పెరుగుతోంది. గతేడాది జూన్‌లో ఆయన విరాళాల ప్రకటన చేసిన తర్వాత నుంచి ఇప్పటివరకు కంపెనీ షేరు విలువ 19శాతం పెరిగింది. 2006 నుంచి ఇప్పటివరకు బెర్క్‌షైర్ కంపెనీల్లో తన వాటా నుంచి సగానికంటే ఎక్కువే బఫెట్ విరాళంగా ఇచ్చేశారు. దీంతో ఆయనకు ఇప్పుడు కంపెనీలో 198119 క్లాస్‌ఎ షేర్లు ఉన్నాయి. వీటి విలువ ప్రస్తుతం దాదాపు 144 బిలియన్ డాలర్లుగా ఉంది. బఫెట్ ఏటా ఇచ్చే విరాళాల్లో అత్యధికం అంటే దాదాపు 75శాతం గేట్స్ ఫౌండేషన్‌కే వెళ్తుంది. మిగతా మొత్తం తన కుటుంబానికి చెందిన స్వచ్ఛంద సంస్థలకు కేటాయించారు.



# సాఫ్ట్ డ్రింక్స్‌పై రిలయన్స్ దృష్టి..

**ముంబై, జూన్ 19:** ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్స్ సంస్థ శీతల పానీయాల వ్యాపారంపై దృష్టిసారించిం ది. ఈ వ్యాపారంపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. రాబోయే 1215 నెలల్లో దాదాపు రూ.8 వేల కోట్లకు వరకు పెట్టుబడులు పెట్టాలని భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తద్వారా శీతల పానీయాల విభాగంలో పెప్సీ, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థల తోపాటు దేశీయంగా ఉన్న చిన్న బ్రాండ్లకు సైతం సవాలు విసరా లని చూస్తోంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ ద్వారా 2022లో శీతల పానీయాల విభాగంలోకి రిలయన్స్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంపా కోలా, సోస్యో సాఫ్ట్‌డ్రింక్స్‌తో పాటు స్పిన్నర్ స్పోర్ట్స్ డ్రింక్, సన్‌క్రష్ జ్యూస్, ఇండిపెండెన్స్ వాటర్ బాటిళ్లను విక్రయి స్తోంది. వీటి ఉత్పత్తిని మరింత పెంచేందుకు 1012 గ్రీన్‌ఫీల్డ్, కోప్యాకింగ్ ప్లాంట్లను ఏర్పాటుచేయాలని కంపెనీ భావిస్తోంది. ఇందుకోసం రూ.68వేల కోట్ల వరకు పెట్టుబడి పెట్టాలనుకొంటోంది. రిలయన్స్ కన్జూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ పెట్టబోయే పెట్టుబడుల్లో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం గమనార్హం. రిలయన్స్‌తో పాటు, భాగస్వామ్య కంపెనీలు కలిసి ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో గువాహటిలో జెరిఖో ఫుడ్స్ అండ్ బేవరేజస్ ఎల్ఎల్‌పీతో కలిసి సాఫ్ట్ డ్రింక్స్, వాటర్ బాటిళ్ల ఉత్పత్తి ప్లాంట్‌ను నెలకొల్పింది. ఈశాన్య ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని ఈ ప్లాంట్‌ను కంపెనీ ఏర్పాటు చేసింది. త్వరలో బిహార్‌లోనూ ఇలాంటి ప్లాంట్ అందుబాటులోకి రాబోతోంది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.